ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, మార్చి 8, 2007

12 వ శా. స._ IX స. వాల్యూం -- III నంబరు --4

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 17

**THURSDAY, THE 8th MARCH, 2007**

**12 L.A. IX S. VOL-- III No. - 4**

**17 - Phalgun, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( తొమ్మిదవ సమావేశము : పదహారవ రోజు )**

**గురువారము, మార్చి 8, 2007**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమము

4. ప్రభుత్వ తీర్మానము

   తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

6. జీరో అవర్

7. **304**వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   స్వయం సహాయక బృందాలకు (డ్వాక్రా బృందము) పావలా వడ్డీపై ఋణాలను మంజూరు చేయుట గురించి

8. **2007-2008** సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)

   గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై – చర్చ (కొనసాగింపు)


--------------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

మిస్టర్ స్పీకర్ ః ఈ రోజు ప్రపంచ మహిళా దినోత్సవం కాబట్టి ఈ శాసన సభ తరపున రాష్ట్రంలో వున్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్)ః ఈ రోజు మహిళలచేతనే మాట్లాడించండి.

మిస్టర్ స్పీకర్ ః ఈ రోజు మహిళలకు జీరో అవర్ వుంది. The Panel Chairman will also be a lady.

There are six adjournment motions today.

Adjournment motion given notice of by Dr.N. Janardhan Reddy Garu and others regarding the alleged forcible acquisition of lands in the State, is disallowed.

Adjournment motion given notice of by Dr.G.Vijaya Rama Rao Garu and others regarding the Girglani Commission report on alienation of lands in scheduled areas, is disallowed.

Adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the atrocities on women and non-implementation of the orders of the Supreme Court, is disallowed.

Adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the atrocities on women and the measures to be taken to protect their rights, is disallowed.

Adjournment motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the alleged forcible acquisition of lands at cheaper rates in Denduluru of West Godavari district, is disallowed.

Adjournment motion given notice of by Sri Komoreddi Ramulu Garu regarding relocation of Tirumala Engineering College at Metpalli, is disallowed.

We now go to Question Hour. ఈ రోజు ప్రపంచ మహిళా దినోత్సవం కాబట్టి, we will try to get a lot of focus on women today through the House also. Now Question No.7011.

*( తెలుగుదేశం, బిజెపి, సిపిఐ, సిపిఐ-ఎం, టిఆర్ఎస్ సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు తీసుకోవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు )*

*( ' భూమి ఇస్తావా, చస్తావా ' అనే క్యాప్షన్ వున్న ఈనాడు దినపత్రికను, ' పెద్దలా, గద్దలా ' అనే ప్లకార్డును తెలుగుదేశం సభ్యులు అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు )*

డా. జి.విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్) : సర్, నాదొక మాట వినండి.

MR.SPEAKER: For all the issues for which adjournment motions have been given, opportunity is there for the Hon'ble Members to discuss through various forms either in the form of 304 or in demands. ఈ రోజు ఎస్.సి./ ఎస్.టి. /బి.సి. వెల్ఫేర్ డిమాండ్లపై మంత్రి గారి సమాధానం వుంది. The Minister will look into it and any clarifications, if need be, you can seek.

**(తెలుగుదేశం, బిజెపి, సిపిఐ, సిపిఐ-ఎం, టిఆర్ఎస్ సభ్యుల చే తీవ్ర అంతరాయం )**

MR.SPEAKER: All these matters will be taken up. You have an opportunity. All these can be taken up through discussion.

**QUESTION NO.7011**.

MR.SPEAKER: Question No.81(7011) has been postponed at the request of the member.

డా. జి.విజయ రామారావు : గిరిజనులకు చెందిన 4 లక్షల ఎకరాల భూమి భూస్వాముల చేతులలో వుంది. ..

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : సర్, మా ఎడ్జర్నమెంట్ మోషన్ గురించి చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : నరసింహయ్య గారూ, మీరు ఇందాక లేరు. మీరు వుమెన్ రిలేటెడ్ ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు, దానిని డిజ్ అలౌ చేసాను. ఈ రోజు ప్రపంచ మహిళా దినోత్సవం కాబట్టి వీలైనంత వరకూ మహిళల సమస్యలపైనా, వాటి పరిష్కారాల పైనా దృష్టిని సారించాలి.

**( తిరిగి ంఅంతరాయం )**

శ్రీ నోముల నర్సింహయ్య : సుప్రీం కోర్టు తీర్పును మీరు క్యాటగారికల్‌గా అమలు చేస్తారా లేదా ?

మిస్టర్ స్పీకర్ : రూల్స్ పర్మిట్ చేయకపోయినా, మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్స్‌లో వున్న అంశాలను గురించి చర్చించడానికి నేను కొన్ని సజెషన్స్ ఇచ్చాను. The House shall focus entirely today on women related matters. మహిళల సంక్షేమం పైన మనం ప్రత్యేకంగా చర్చించాలి. అందుకు మనం అన్ని విధాలా ప్రయత్నిద్దాము. మీరు సహకరించండి. క్వశ్చన్ అవర్ తరువాత మహిళా సంక్షేమం పైన మాట్లాడే ప్రయత్నం చేద్దాము.

**( తెలుగుదేశం సభ్యులు ' భూమి ఇస్తారా, చస్తారా ' అని తమ తమ స్థానాలలో నిలుచుని నినాదాలు చేసారు. )**

డా. ఎన్. జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూలు) : సర్, నేను ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్‌ను మీరు చూసారా ?

MR.SPEAKER: Janardhan Reddy Garu, it has been made very clear. All the adjournment motions have been disallowed.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : సర్, నా ఎడ్జర్నమెంట్ మోషన్‌లో వున్న కంటెంట్స్‌ను చూసారా ?

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డి గారూ మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్ డిజ్ అలౌ అయింది. మీరు చర్చించాలంటే you give me a notice. ఈ రోజు ప్రపంచ మహిళా దినోత్సం. ఈ రోజు మహిళలకు సంబంధించిన అంశాలు ఎజండాలో వున్నాయి. వాటిని డిస్కస్ చేద్దాము. Please sit down now. That is enough.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : సర్, నేను ఎడ్జర్నమెంట్ మోషన్‌లో ఇచ్చిన అంశం ఏమిటి, మీరు చెప్పేది ఏమిటి ? మీరు అసలు వినకపోతే ఎట్లా ? ముఖ్యమంత్రి గారి బంధువులు ..........

మిస్టర్ స్పీకర్ : నేను అపీల్ చేస్తున్నాను. What is this? Why do you speak in a threatening tone? That is not proper.

**( తిరిగి అంతరాయం )**

నేను ఏమి చెప్పాను ? మీ ఎడ్జర్నమెంట్ మోషన్ డిజ్ అలౌ అయింది. మీరు వేరే ఫార్మ్‌లో రండని చెప్పాను. మీరు ప్రొద్దున్నే లేచి అల్లరి చేస్తామంటే ఎట్లా ? Do you think the Chair is so weak?

**( తిరిగి అంతరాయం )**

I am trying to tell you-- మీరు చెప్పిన అంశం ఇంపార్టెంట్ అనుకుంటే నోటీసు ఇవ్వండి. దయచేసి సహకరించండి. మీరు ఇచ్చిన అంశం మీద మాట్లాడాలనుకుంటే మీరు నోటీసు ఇవ్వండి We will try to deliberate more on women.

**( తిరిగి అంతరాయం )**

You give me a notice. I will allow. That is not the way you address the Chair. This is the last appeal to the Hon'ble Members. ఎడ్జర్నమెంట్ మోషన్స్ అన్నీ డిజలౌ చేసాను. మీరు కేవలం అల్లరి చేయడానికే వచ్చారా లేక నేను చెప్పేది వింటారా ? మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్లలోని అంశాలపై చర్చించాలంటే నాకు నోటీసు ఇవ్వండి. I will admit it under a different rule. Then we can fix up time for that. మీరు చర్చించాలంటే నోటీసు ఇవ్వండి. అంతేకాని, ఈ సభ ఈ విధంగా కొనసాగడానికి వీలు లేదు.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అదేం మాట సర్, మేము ఇక్కడకు అల్లరి చేయడానికి వచ్చామా ?

మిస్టర్ స్పీకర్ : నేను ఏమి చెప్పాను, ఎడ్జర్నమెంట్ మోషన్‌ను డిజలౌ చేస్తూ, I made it very clear. You give me a notice under a different rule. I will admit అని చెప్పాను... Beyond this nothing more. I am sorry.

( తెలుగుదేశం, బిజెపి, సిపిఐ, సిపిఐ–ఎం, టిఆర్ఎస్ సభ్యులచే అంతరాయం )

డా. ఎన్. జనార్ధన రెడ్డి : మీరేమంటున్నారో నాకర్థం కావడం లేదు, నేను అల్లరి చేయడానికి వచ్చానా ?

( టి.ఆర్.ఎస్. సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు మీరు లేవనెత్తిన గిరిజనుల అంశానికి సంబంధించిన ఎడ్జర్నమెంట్ మోషన్‌ను డిజలౌ చేసాను. ఈ రోజు ఎస్.సి., ఎస్.టి., బి.సి. వెల్ఫేర్ డిమాండ్లపై మంత్రి గారి సమాధానం వుంది.

ఉ.8.40

మంత్రి గారు సమాధానం చెపుతారు. దీంట్లో ఈ అంశంపై వారు మాట్లాడారు. దాంట్లో మీరు క్లాంఫికేషన్స్ అడగండి. మీరు సంతృప్తి చెందకపోతే మళ్లీ ఒక నోటీస్ ఇవ్వండి. I will permit you under a different rule. Let us not waste further time. Same thing applies to all of you. You come under a different rule. I will allow it.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :– మీరు సమాధానం చెప్పండి.

(అంతరాయం)

(ముఖ్యమంత్రి గారు సమాధానాలు చెప్పాలి. ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలి అని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

ఇది సభ అనుకొంటున్నారా లేదా. మీ ఇష్టం వచ్చినట్లు నడవడానికి వీలు లేదు. Please go back to your seats.

(అంతరాయం)

What did I say now? You better control your tongue Janardhan Reddy Garu. Again you are crossing limits. I am cautioning you. This will not be permitted. All the adjournment motions have been disallowed అని చెప్పాను. మీరు ఖచ్చితంగా అంశాలు చర్చించాలని అనుకొంటే, నాకు నోటీసు ఇవ్వండి. ఆ నోటీస్‌ని I will examine and permit. మీకు సభా మర్యాదలు గుర్తులేవు. సాంప్రదాయాలు గ్తురులేవు. సభా రూల్స్ తెలియవు. What is that you are telling? Please sit down. You cannot dictate to me like this. We are now going to second question. Only Question Hour now. Nothing more than that. నిన్న, మొన్న నేను కాండక్ట్ ఆఫ్ ప్రొసీజర్‌పైన చెప్పాను. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేస్తానని చెప్పాను. రోజు ఈ విధంగా మనం సమయాన్ని కోల్పోతున్నామని చెప్పాను. మీ అందరితో సంప్రతించి చేస్తానని చెప్పాను. Please indicate your time. I will fix up meeting on that particular day. I will have a meeting to settle this issue. ప్రతిరోజు ఈ విధంగా చేస్తే బాగుండదు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, తమరు శక్తి కొలది సభను ఆర్డర్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. మనం ప్రతిరోజు ఏజండాలో ఉన్న అన్ని అంశాలను ప్రక్కన పెట్టి, ఏదో ఒక న్యూస్ పేపర్‌లో వచ్చిన ఐటమ్‌ని తీసకువచ్చి దానినే ఏజండాగా తీసుకోవాలనేది మిత్రుల ఉద్దేశ్యం లాగా ఉంది. నా రిక్వెస్ట్ ఏమిటి అంటే, మనం ఎజండా ఫిక్స్ చేసినా, అక్కరలేదు అనేది వారి అందరి అభిప్రాయమైతే, బి.ఎ.సి. మీట్ కావడం కానీ, ఎజండా ఫిక్స్ చేయడం కానీ, తమరు శాసనసభాధిపతిగా ఈ రోజు కార్యక్రమం ఇది అని పంపించాల్సిన అవసరం లేదు. దినపత్రికలను ప్రధానంగా తీసుకొని ఆ దిన పత్రికలో వచ్చిన వార్తలపైనే చర్చిద్దాం. అదైనా నిర్ణయించండి. ఈ రోజు ప్రపంచ మహిళా దినోత్సవం అని సభాధిపతిగా మీరు అనేక పర్యాయాలు చెప్పినా, కనీసం ఈ మహిళాదినోత్సవం రోజైనా సభను నడుపుకొని, వారి సమస్యల గురించి వారిచే మాట్లాడించడానికి ప్రయత్నం కూడా చేయకుండా చేస్తున్నారు. మహిళా శాసనసభ్యురాళ్లు మన సభలో ఇటువైపు, అటువైపు కూడా ఉన్నారు. ప్రతి రోజూ ఇలాగే జరుగుతుంటే, మేము పెద్ద సంఖ్యలో ఉండి కూడా, తమరు అదుపు చేయడానికి ప్రయత్నం చేస్తున్నా, మౌన ప్రేక్షుల్లా కూర్చోవాల్సి వస్తున్నది. దీన్ని ఎవరూ హర్షించరు. దయచేసి వారు ఆలోచించుకోవాలి. ఎన్నో సార్లు అప్పీల్ చేసినా వారు ఆలోచించుకొనే పరిస్థితి లేదు. తమరిని కోరేది ఏమంటే, హౌజ్‌ని అడ్జర్న్ చేసి తమ ఛేంబర్‌లో మీటింగ్ పెట్టండి. ఏజండా ప్రిపేర్ చేసుకొందామా, సర్క్యులేట్ చేసుకొందామా, వద్దా అనే విషయాలు తేల్చండి. అక్కర లేదంటే మేము కూడా అంగీకరిస్తాము. ఎజండాయే అక్కర లేదు, ఏ దిన పత్రికో తీసుకొని దాంట్లో వచ్చిన వార్తలనే చర్చించాలంటే, ఈ దేశంలో ప్రజాస్వామ్య చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మన తయారుచేయాల్సి వస్తుంది.

MR. SPEAKER: I have made it very clear. I will call all the Floor Leaders. జనార్ధనరెడ్డి గారు నేను ముదటే చెప్పాను. Adjournment motions have been disallowed. There is nothing more on this. మీరు మళ్లీ ఈ అంశాన్ని చర్చించాలంటే మళ్లీ మీరు నాకు నోటీస్ ఇవ్వండి, I will allow it అన్నాను. The question before the House is if we have to proceed with every day's agenda, we have to instill some kind of discipline amongst ourselves. So, to continue that I will call all the Floor Leaders. మొన్న, నిన్న కూడా చెప్పాను. మీ అందరి కన్వీనియంట్ టైమ్ తీసుకొని, మీకు ఏ రోజైతే సౌకర్యం ఉందో దాని ప్రకరంగా I will fix up a meeting with all the Floor Leaders. I am talking of the functioning of the House. I am not getting into the subject. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇస్తున్నారు. నేను డిజ్ అలౌ చేశాను. I said every adjournment motion is important. Each adjournment motion is serious. The question here is డిజ్ అలౌ అయిన తరువాత, దాన్ని చర్చించడానికి వేరే రూల్ క్రింద పర్మిట్ చేస్తాను. You kindly avail that provision and come back to me. I will permit it. ఈ రోజు మీకు ప్రాధాన్యత ఉంటుంది. రేపు మరొకరికి ప్రాధాన్యత ఉంటుంది. నాకు ఈ రోజు ప్రాధాన్యత ఉంటుంది కాబట్టి సభ ఇదే అంశాన్ని చర్చించాలని అంటే సాధ్యం కాదు. My only appeal to you is kindly bear with me. We will take up the Question Hour. రోశయ్య గారు మాట్లాడారు కాబట్టి నేను మాట్లాడతాను, మీరు మాట్లాడారు కాబట్టి మళ్లీ రోశయ్య గారు మాట్లాడాలి అంటే I cannot allow. Under a different rule I will permit. Kindly understand. I do not convert this into a debate. అజండా గురించి చర్చించడం మంచి సాంప్రదాయం కాదు. It is fixed up. Now we will go on to Question Hour. మీకు ఏ రూల్ క్రింద కావాలో నాకు నోటీస్ ఇవ్వండి. I will call the Floor Leaders and fix it up. Nothing more on this please. There is no ambiguity. Kindly understand. I will convene a Floor Leaders' meeting on the procedure. I am appealing to the Hon'ble Members. Kindly listen to me. I have disallowed the adjournment motions and said that you can take up the subject under a different rule.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు స్పీకర్ గారు మాకు మైక్ ఇవ్వండి అంటూ నినాదాలు చేశారు)

MR. SPEAKER: What is this? Kindly understand. My only appeal is that adjournment motion has been disallowed. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజ్ అలౌ చేశాను. దయచేసి గమనించండి. You give me a notice. I will permit it. Now it is only Question Hour. Nothing more than this. నేను చెప్పినా కూడా మిగతా విషయాలు అలౌ చేయమంటే it is not good. I am sorry. Every day we cannot go on like this. I am appealing to you. నేను చర్చించడానికిమార్గాలు చెప్పాను. ఈ విధంగా చేస్తే I am sorry. I am appealing to the Ho'ble Members. Kindly go back to your seats. మీరు మెన్షన్ చేయాలని అనుకొంటే you come in a different form. You have other options. Kindly avail of them, but not now. Please cooperate. రోజు క్వశ్చన్ అవర్ రాకుండా ఉంటే ఎట్లా చెప్పండి. I am sorry,

The House is adjourned for fifteen minutes.

(The House adjourned for fifteen minutes, at 8.49 a.m.)

( సభ తిరిగి ఉదయం **9.17** గంటలకు ప్రారంభమైనది. గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR. SPEAKER : Let me first make a mention. The first question has been postponed at the request of the Member. We are now taking up the second question.

(Interruptions from TDP benches)

SRI P KESHAV (Uravakonda) : Sir, one submission.

MR. SPEAKER : As far as the matter is concerned, let me first reiterate to you very clearly that ... అడ్జర్నుమెంటు మోషన్సు డిసెలవ్ చేశాను. మీరిచ్చిన అన్ని అడ్జర్నుమెంటు మోషన్సునూ డిసెలవ్ చేశాను. వాటికి నోటీసు ఏవైతే ఇచ్చారో దాని జిస్ట్ చదివి, వినిపించి డిసెలవ్ చేశాను.

(Interruption by Sri P. Keshav)

మీరు దయచేసి వినాలి, ఒకవేళ దీనిని చర్చించాలనుకుంటే, 304 కింద గాని, under different rule రావాలి. You avail that opportunity. ~~ఈ~~ విధంగా I read out the gist of the matter and then డిసెలవ్ చేశాను. మీరు వినండి.

( గౌ. సభ్యులు శ్రీ పి. కేశవ్ నుంచి అంతరాయం)

Kindly let me complete. The gist of the matter has been spelt out by me. On the gist also if you want to make a personal allegation, it can not be mentioned because the reason for that is once the matter is disallowed an allegation mentioned without giving an opportunity to the Member to explain his stand, is not permissible under the rules. That is the reason why...

(Repeated Interruptions by TDP Members)

దయచేసి ఒకసారి నన్ను మాట్లాడనివ్వండి. నేను మాట్లాడవద్దు అంటే హౌస్ ఎలా నడుస్తుంది చెప్పండి? I am trying to enlighten the House about the procedures. Kindly bear with me for a minute. అడ్జర్నుమెంటు మోషను ఒక పేరా గ్రాఫ్ ఇస్తే, ఇక్కడ సాంప్రదాయం ఏమిటంటే దాని జిస్ట్ చదివి వినిపిస్తాము. మీరు ఇచ్చిన అడ్జర్నుమెంటు మోషన్సులో ఏదైనా పర్సనల్ ఎలిగేషన్ మెన్షన్ చేస్తే, అడ్జర్నుమెంటు మోషను డిసెలవ్ అవుతుంది కాబట్టి అవి ఇక్కడ మెన్షన్ జరగవు. దానిపై చర్చ under different matter you can take it up.

క్వశ్చనవరు తర్వాత అడ్జర్నుమెంటు మోషను వస్తుంది. ఇది సంప్రదాయం. మీరు ఏదో సాంప్రదాయంలో మొదలు అడ్జర్నుమెంటు మోషను చదివి చెప్పాలి అంటే, చదివి వినిపిస్తున్నాను. నేను మొన్న కూడా మీకు చెప్పాను. క్వశ్చనవర్ తర్వాత అడ్జర్నుమెంటు మోషను టేకప్ చేద్దామని అన్నాను.

**ఉ 9.20**

శ్రీ వై.రామకృష్ణుడు (తుని): గతంలో మీరు ఇచ్చిన రూలింగ్స్ ప్రకారమే నేను చెబుతున్నాను సార్. ప్రస్తుతం ఆ రూలింగ్స్ నా చేతుల్లోనే ఉన్నాయి.......(అంటూ వాటిని చూపించారు)

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడు గారూ, there is no ambiguity in this. I had already made it very clear. ఒకసారి అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ అలౌ అయిన తరువాత... there is no need to read the entire text. But I had read the text also. If there is any personal allegation against any Member, then it is not proper to allow it. But, మీరు ఖచ్చితంగా ఆరోపణలు చేయదలచుకుంటే ప్రాపర్ రూల్ క్రింద మీరు రండి .

శ్రీ వై.రామకృష్ణుడుః సార్, తెలుగు వర్షన్‌లోనూ, ఇంగ్లీష్ వర్షన్‌లోనూ రెండూ మీరే ఇచ్చారు.

MR. SPEAKER : I have made very clear the procedure. I have made it abundantly clear. The House is going through lot of disorder. I have to streamline the House and I am now trying to do that. I have made the procedure very clear. This is for the convenience of Hon'ble Members.

శ్రీ వై.రామకృష్ణుడుః ఐ డూ అగ్రీ విత్ ది ఆనరబుల్ స్పీకర్ సర్ .....

మిస్టర్ స్పీకర్ః అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో ఫలానా మెంబర్ పైన ఆరోపణలు చేసినప్పుడు ఆ మెంబర్‌కు స్పష్టంగా మాట్లాడటానికి అవకాశముండదు. అందుకొరకే దానిని డిస్ అలౌ చేయటం జరిగింది. I made it abundantly clear. There is no further ambiguity on this. రామకృష్ణుడు గారూ, you know that the first hour is the Question Hour and the rules says that the "Speaker otherwise directs." మీరే డైరెక్షన్ చెప్పారు. ఇది క్లియర్‌గా ఉంది. Now, I am again making it clear. Personal allegations in the form of Adjournment Motions will not be allowed for discussion and they can not be taken up. Because, this kind of practices, if allowed, would create disorder in the House. So, it can not be taken up. నేను ముందే చెప్పాను. We have to go as per our rules and procedures. నేను శ్రీ ఇయర్స్ బ్యాకే లెటర్ రాశాను.

శ్రీ వై.రామకృష్ణుడుః మీరు చెప్పిన తరువాత అగ్రీ అవుతాము సార్ .....

శ్రీ పి.కేశవ్ః మీరు తప్పు చేయకూడదు సార్...... మేం చేయవచ్చు కాని మీరు తప్పు చేయకూడదు......

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః నౌ ఉయ్ ఆర్ టేకింగ్ క్వశ్చన్ అవర్........ క్వశ్చన్ నం. 7240 మినిస్టర్ ఫార్ పంచాయతిరాజ్ అండ్ ఎండోమెంట్స్..........

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## తిరుమలలో నిర్మాణాలకు విధి విధానాలు

ప్రశ్న నెం.**82 (7240 )**

సర్వశ్రీ కె.సుబ్బరాయుడు(నర్సాపురం), ఎన్.అమర్‌నాథ్ రెడ్డి (పుంగనూరు), ఎ.ఎస్. మనోహర్ (చిత్తూరు),డి.రమేష్ (మదనపల్లి), కె.కళా వెంకట రావు (ఉణుకూరు), ఇ.దయాకర్ రావు(వర్ధన్నపేట) – గౌరవనీయులైన పంచాయతిరాజ్, దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. తిరుమలలో ఇటీవల జరుగుతున్న కొన్ని కార్యకలాపాల వల్ల తిరుమల ఆలయ పవిత్రతకు భంగం కల్గి భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ. ఎలాంటి విధి విధానాలు లేకుండా నిర్మాణాలను పెంచుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ. మండలి ఎప్పటికప్పుడు తీసుకుంటున్న వివిధ నిర్ణయాలను ప్రభుత్వం సమీక్షిస్తుందా?

ఈ. మండలి తీసుకున్న ఏదేని నిర్ణయాన్ని ప్రభుత్వం రద్దు చేసిందా, అయితే వాటి వివరాలేమిటి?

**పంచాయతిరాజ్, దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ జె.సి.దివాకర రెడ్డి) :**

అ. అవునండీ.

ఆ. లేదండీ.

ఇ. అవునండీ.

ఈ. లేదండీ. ప్రస్తుత తిరుమల తిరుపతి దేవస్థాన మండలి తీసుకున్న ఏ నిర్ణయాన్ని ప్రభుత్వం రద్దు చేయలేదు.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

శ్రీ జె.సిదివాకర రెడ్డిః సార్ ఫార్ ది లాస్ట్ వన్ వీక్ ఐ యామ్ క్యారీయింగ్ దిస్ క్వశ్చన్ సర్. ఐ యామ్ వన్స్ అగైన్ రిపీటింగ్ ది ఆన్సర్.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః We are in Question Hour now. మనం రోజూ క్వశ్చన్ అవర్‌కు ముందే అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇవ్వటం వల్ల రోజూ క్వశ్చన్ అవర్ కోల్పోతున్నాము. అందుకొరకే క్వశ్చన్ అవర్ తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్స్ పెట్టుకుంటే బాగుంటుందని త్రీ ఇయర్స్ బ్యాక్ మీకు లెటర్స్ రాశాను.

## సభా కార్యక్రమము

( తెలుగుదేశం సభ్యులచే మళ్లీ అంతరాయం)

( ఈ దశలో " స్పీకర్ తప్పు చేయకూడదు సార్" అంటూ తెలుగుదేశం గౌరవ సభ్యులు శ్రీ పి.కేశవ్ స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లారు.)

**ఉ 9.30**

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః ఇదేం పద్ధతి సార్........ సభను సక్రమంగా నడవనివ్వరా?........ రోజూ క్వశ్చన్ అవర్ కోల్పోతే ఎలా?

(మరి కొంతమంది తెలుగుదేశం గౌరవ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని "ఇదేమి రాజ్యం.......... దోపిడి రాజ్యం-దొంగల రాజ్యం........." "ఇదేమి రాజ్యం.......... దోపిడి రాజ్యం- దొంగల రాజ్యం" అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః ఐ యాం సారీ..... నిన్న మొన్న గంటలు గంటలు మాట్లాడారు. Question Hour is important. అందుకొరకే క్వశ్చన్ అవర్ టేకప్ చేయాల్సివస్తుంది.

( స్పీకర్ పోడియం దగ్గరున్న తెలుగుదేశం గౌరవ సభ్యులు "భూకబ్జాల ప్రభుత్వం నశించాలి" "భూకబ్జాల ప్రభుత్వం నశించాలి" అంటూ నినాదాలివ్వసాగారు.)

MR. SPEAKER : I am once again requesting to go to your seats. Otherwise, I have to name you.

(Repeated Interruptions)

## ప్రభుత్వ తీర్మానము
## తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, With your permission, I beg to move that :

" Under Sub-Rule-2 of Rule-300 of Rules of Procedure and Conduct of Business, the following Member as named by the Hon'ble Speaker may be suspended from the Service of the House for Today and Tomorrow. "

Sri Keshav .P.

MR. SPEAKER : I named all the Members who were obstructing the business of the House.

SRI K. ROSAIAH : Sorry Sir. సార్ తమరు నేమ్ చేసింది ఒక్కరే అనుకుని ఒక్క పేరే చెప్పాను.....

Sir, with your permission, I beg to move that :

" Under Sub-Rule-2 of Rule-300 of Rules of Procedure and Conduct of Business, the following Members as named by the Hon'ble Speaker may be suspended from the Service of the House for Today and Tomorrow. "

1. Sri Amaranatha Reddy, N
2. Sri Atchannaidu, K.
3. Sri Babu Ramesh, Ch.
4. Sri Balarama Krishna Murthy. Karanam
5. Sri Chandra Babu Naidu. Nara
6. Sri Dayakar Rao, Errabelli
7. Sri Devender Goud, T.
8.Sri Govinda Reddy. M
9.Sri Govindappa B.C.
10.Sri Harishwar Reddy, K.
11.Sri Janardhan Reddy, N.
12.Smt Jayalaxmamma. G
13.Sri Jogulu.K
14.Sri Keshav, P.
15.Smt. Lalitha Kumari, L.
16.Sri Manohar A.S.
17.Sri Mohan Rao. K
18.Sri Rajeshwar Rao, Ch.
19.Sri Ramakrishnudu. Yanamala
20.Sri Satyanarayana Murthy. Ch
21.Smt Sridevi. A
22.Sri Srinivasa Rao, Ganta
23.Smt. Sujatha. P
24.Sri Syam Sunder Sivaji, G.
25.Sri Uma Maheswara Rao, D.
26.Sri Venkata Rao, Ch.

MR. SPEAKER : Motion moved.

Now, the question is :

" Under Sub-Rule-2 of Rule-300 of Rules of Procedure and Conduct Business, the following Members as named by the Chair may be suspended from the Service of the House for Today and Tomorrow. "

1. Sri Amaranatha Reddy, N
2. Sri Atchannaidu, K.
3. Sri Babu Ramesh, Ch.
4. Sri Balarama Krishna Murthy. Karanam
5. Sri Chandra Babu Naidu. Nara
6. Sri Dayakar Rao, Errabelli
7. Sri Devender Goud, T.
8.Sri Govinda Reddy. M
9.Sri Govindappa B.C.
10.Sri Harishwar Reddy, K.
11.Sri Janardhan Reddy, N.
12.Smt Jayalaxmamma. G
13.Sri Jogulu.K
14.Sri Keshav, P.

15.Smt. Lalitha Kumari, L.
16.Sri Manohar A.S.
17.Sri Mohan Rao. K
18.Sri Rajeshwar Rao, Ch.
19.Sri Ramakrishnudu. Yanamala
20.Sri Satyanarayana Murthy. Ch
21.Smt Sridevi. A
22.Sri Srinivasa Rao, Ganta
23.Smt. Sujatha. P
24.Sri Syam Sunder Sivaji, G.
25.Sri Uma Maheswara Rao, D.
26.Sri Venkata Rao, Ch.

( సస్పెండ్ చేయబడినప్పటికీ పోడియం దగ్గరున్న తెలుగుదేశం సభ్యులు "దోపిడి రాజ్యం-దొంగల రాజ్యం నశించాలి" అంటూ నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER : I request the suspended Members to kindly leave the House.

( But the TDP Members were reluctant to leave the Well of the House and continued with their protests. After some more time they left the House assisted by marshals)

SRI N. KIRAN KUMAR REDDY(Vyalpadu) : Sir, every day this can not be a regular practice. Sir, the said Adjournment Motion was given based on a newspaper report. The Speaker before the accepting an Adjournment Motion must be in possession of further facts of that press report. Without that it can not be accepted for the purpose of Adjournment Motion. The Chair has made this point very clear. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చేటప్పుడు.. it has been made very clear that Members should not make allegations or caste aspirations against Members of Statutory Bodies, High Dignatories and Governors of the State or any other Minister in the State Government and the State Legislators." సర్ ఒకమెంబర్ పైన వారు అలిగేషన్ చేసేటప్పుడునోటీస్ ఇచ్చి డిస్కస్ చేస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. Let them come in another form. 304 కాని, ఇతర ఫార్మ్స్‌లో కాని చర్చ జరుగుతున్నప్పుడు వారు ఈ హౌస్‌ను స్టాల్ చేయటం ఎంతవరకు సమంజసం? ఇలాంటి సందర్భాలలో ప్రభుత్వానికి వేరే ఆల్టర్నేట్ లేక ఇలా చేయవలసి వస్తుంది. We totally request them to co-operate. Sir, first hour is the Question Hour and it is Members' business that is being transacted during that hour. It does not belong to any party. So, అందరు మెంబర్స్‌కి అవకాశం వచ్చేవిధంగా అందరూ కో ఆపరేట్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మన రూల్స్‌లో కూడా చాలా స్పష్టంగా ఉంది. ఫస్ట్ అవర్ ఈ జ్ ది క్వశ్చన్ అవర్. It says "that the Speaker otherwise directs." అని దాని ప్రకారంగానే ఉన్నాయి సంప్రదాయాలు. అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే కూడా ఇమ్మీడియట్ పబ్లిక్ ఇంపార్టెన్స్ అనేది ఉంటుంది. దానికి సంబంధించిన అంశాలు చర్చించటానికి వేరే మార్గాలున్నాయి. వేరే మార్గాలు కూడా సూచించటం జరుగుతుంది. దయచేసి గౌరవ సభ్యులు దానిని పాటిస్తే సభలో అనేక అంశాలు చర్చించటానికి అవకాశముంటుంది.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

Now, Question No.7079 Minister for Tourism & Sugar

శ్రీమతి జె. గీతా రెడ్డిః సార్, ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఇప్పుడు జరిగిన సంఘటనల పట్ల చాలా బాధగా ఉంది. ఎన్నో ఆశలతో ప్రజలు ఎదురు చూస్తారు. ప్రతి రోజూ ఈ హౌస్‌లో కార్యక్రమాలు సక్రమంగా నడవటం లేదు. ఈహౌస్‌లో క్వశ్చన్ అవర్‌ను కాని, ఇతర అంశాలను కాని పార్టీలకు అతీతంగా అందరు సభ్యులు కలిసి చర్చించుకోవటానికి అవకాశముంటుంది. మేము కూడా క్వశ్చన్ అవర్ కోసం ఎంతో ప్రిపేర్ అయి వస్తాము. కాని ఆ ప్రశ్నలు హౌస్‌లో చాలాసార్లు డీమ్డ్ టు హేవ్ బీన్ ఆన్సర్డ్ కాని పోస్టుపోన్డ్ కాని అవడమో, లేకపోతే ఎంతో ప్రిపేర్ అయి వచ్చిన క్వశ్చన్స్‌కు సమాధానం చెప్పే అవకాశం మాకు రాకపోతే మాకు కూడా బాధగా ఉంటుంది.

### పర్యాటక భవన్ నిర్మాణం

ప్రశ్న నెం.83( 7079)

**Sri T. Venkata Rao(Guntur- 2)** - Will the Minister for Tourism and Sugar be pleased to state :

a) Whether it is a fact that the State Government has reportedly rejected to refund an additional amount of Rs.6.00 crores for completion of building work of Tourism Bhavan;
b) Whether it is also a fact that Andhra Pradesh Tourism Development Corporation is constructing four floors Star Hotel in Tourism Plaza ; and
c) If so, whether permission have been taken from Fire Services and Municipal Department in this regard ?

**MINISTER FOR TOURISM ( SMT. Dr.J. GEETHA REDDY) :**

a) No Sir.
b) Yes Sir.
c) Fire Service Department Approval is obtained and Municipal Permission is under process.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః సార్, ఇది పర్యాటక భవనానికి సంబంధించిన ప్రశ్న. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం తరపున హోటల్స్‌కట్టి ప్రైవేట్ వారికి ఇవ్వాల్సిన అవసరమున్నదా? ఈ రోజు అనేకమైన హోటల్స్ వస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏ రకమైన మునిసిపల్ పర్మిషన్ తీసుకోకుండా ఈ హోటల్‌ను నిర్మిస్తున్నది. నేను డిఆర్‌సి మీటింగ్‌లో కూడా ఈ విషయం చెప్పాను. కార్పోరేషన్ పర్మిషన్ కూడా అబ్టెయిన్ చేయకుండా, ప్లాన్ అప్రూవల్ కూడా లేకుండా బిల్డింగ్ కట్టడం జరిగిందని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. అదేవిధంగా స్టార్ హోటల్ నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని ఇవ్వాల్సిన అవసరం ఉందా అని నేను అడుగుతున్నాను. ఈ రోజున అనేక ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో కొనసాగుతున్న పరిస్థితి ఉంది. ఈ రోజున ఈ స్టార్ హోటల్ నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో ఫ్లైఓవర్ ఉన్నది. ఈ నిర్మాణం వల్ల ప్రజలకు, ట్రాఫిక్‌కు ఎన్నో ఇబ్బందులు కలిగే పరిస్థితి ఉంది. ఈ స్టార్ హోటల్ కట్టి ఏమి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. గత తెలుగుదేశం ప్రభుత్వం వాళ్లు పొరపాటు చేస్తే అదే పొరపాటు వీళ్లూ చేస్తారా? గత

ప్రభుత్వం ఒక చిన్న గీత గీస్తే వాళ్ల కంటే పెద్ద గీత మేము గీస్తామనే పద్ధతిలో ఈ ప్రభుత్వం వ్యవహరించడం మంచి సాంప్రదాయం కాదు. ప్రభుత్వ భూములను ఈ విధంగా స్టార్ హోటళ్లకు , బ్యూటీ పారలల్స్‌కు, మాల్స్‌కు ఇవ్వాలను కోవడం మంచి సాంప్రదాయం కాదు. ఇలాంటి విషయాలలో ప్రభుత్వం బాగా ఆలోచన చేయవలసిన అవసరముంది. భవిష్యత్ తరాలఅవసరాల కోసం ప్రభుత్వ భూములను పరిరక్షించకుండా ఇలాంటి వాటికి ఇవ్వడం మంచిది కాదు. పైగా దానిని పర్మిషన్ తీసుకోకుండా ఇల్లీగల్‌గా కడుతన్నారు. ఈ విధంగా ఇల్లీగల్‌గాఒక స్టార్ హోటల్ నిర్మాణాన్ని ఎందుకుస్టార్ట్ చేశారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.9.40

శ్రీమతి డా. జె. గీతారెడ్డి : సార్, ఈరోజు హైదరాబాదులో ఎవరు వచ్చినా వసతి కల్పించలేని పరిస్థితి వుంది. హైదరాబాదు ఈనాడు ఒక conventional capital of the country గా మారిపోయింది. హోటల్స్ సరిపోవడం లేదు. Public Private Partnership mode లో హోటల్స్ టేకప్ చేయాలని మా పాలసీలో వుంది. 2006లోనే ఈ పాలసీ ఉంది. Public Private Partnership mode లో వెళుతున్నాం కాబట్టి నీటికి సంబంధించి 84 రూల్స్ వున్నాయి, వాటి క్లాసిఫికేషన్ తరువాత చేసుకోవచ్చు . ఈ మోడ్‌లో చేయడానికి ముందుకు వచ్చిన వారిని షార్ట్ లిస్ట్ చేశాం . By the end of the month we will be in a position to declare as to which private owner will be getting that particular area. కిషన్‌రెడ్డిగారూ, నిజంగా ఇది గర్వించదగ్గది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా Tourism Plaza గా హైదరాబదు నగరాన్ని తయారుచేస్తున్నాం . రోజురోజుకు పర్యాటకులు పెరిగిపోతున్నారు. దాదాపు ఈరోజు 60 లక్షల మంది పర్యాటకులు డొమెస్టిక్ టూరిజంలో హైదరాబాదుకు వస్తున్నారు, పోతున్నారు. వారందరికీ వసతి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి, అటు ప్రైవేటు యాజమాన్యానికి కూడా వుంది. టూరిజానికి సంబంధించి హైదరాబాదు నగరంలో ఇటువంటి పరిస్థితి క్రియేట్ చేసినందుకు మీరు నిజంగా హర్షించాలి. Tourism Offices of various States, ట్రావెల్ ఏజెంట్స్, సందర్శకులకు ఏవైతే అవసరమవుతాయో వాటన్నింటినీ ఒకే రూఫ్ క్రింద తీసుకొస్తున్నామంటే మనమందరమూ హర్షించవలసిన అవసరం ఎంతైనా వుందని ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. Accommodation, banking facilities, eateries, travel agents, transportation ఈ విధంగా టూరిస్టులకు అవసరమైన అన్ని సదుపాయాలు అక్కడ కల్పించడం జరుగుతుంది. నిజంగా ఇదెంతో హర్షించదగింది. దాన్ని మీరు తప్పు పట్టడం పద్ధతి కాదని మనవి చేస్తున్నాను.

**MR.SPEAKER : Question Nos. 84(7536) and 85(7466) have been postponed at the request of the Members.**

**(Addressing the Minister for Legislative Affairs) We have already discussed about the procedure to be adopted with regard to Zero Hour Mentions. Kindly see that the procedure is being followed.**

## చౌకధరల దుకాణాల డీలర్ల నియామకం

ప్రశ్న నెం . 86(7466)

**శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి (చేర్యాల)** - గౌరవనీయులైన వ్యవసాయ, ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) డీలర్లకు చౌకధర దుకాణాలను కేటాయించడానికి అనుసరిస్తున్న కార్య విధానం ఏమిటి?

ఆ) కేటాయింపు అలాగే డీలర్‌షిప్ రద్దుపర్చడానికి నిర్ణయించిన వయో పరిమితి ఎంత?

ఇ) ప్రతి చౌకధర దుకాణ డీలరుకు ఏదేని కాల పరిమితిని నిర్ణయించడం జరిగిందా?

**వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి(శ్రీ ఎస్. రఘువీరారెడ్డి)ః**

అ) ఖాళీగా వున్న చౌకధర దుకాణాలన్నింటినీ నియామక అధికారి అంటే ఆర్‌డిఓ/సబ్‌కలెక్టర్/డిఎస్ఓ ప్రకటించి, ఇంటర్వ్యూలకు ధరఖాస్తుదారులను ఆహ్వానించాలి. డ్వాక్రా సభ్యులకు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ క్రింది రిజర్వేషన్లతో చౌకధర దుకాణ డీలరుగా నియామకానికి అవసరమైన కనీస విద్య అర్హతగా 10 వ తరగతిలో ఉత్తీర్ణలయి ఉండాలి.

ఎస్‌సి –15 శాతం ఎస్‌టి – 6శాతం పిహెచ్ – 3 శాతం బిసి – 25 శాతం, మహిళలు–30శాతం .

ఆ) కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలి. గరిష్ట వయోపరిమితి 40 సంవత్సరాలుగా వుంది. చౌకధర దుకాణపు డీలరుగా రద్దు పర్చడానికి ఎట్టి వయోపరిమితి లేదు.

ఇ) చౌకధర దుకాణపు డీలర్లకు ఎట్టి కాల పరిమితిని నిర్ణయించలేదు.

శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ః అధ్యక్షా, ప్రభుత్వం నిత్యావసర వస్తువులను చౌకధర దుకాణాల ద్వారా డీలర్లను నియామకం చేసి పంపిణీ చేస్తోంది. వీటి ద్వారా పేద వారికి గోదుమలు, చక్కెర, బియ్యం తదితర వస్తువులు సరఫరా చేస్తున్నారు. నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తున్న డీలరు పాత్ర గ్రామీణ ప్రాంతాలలో, పట్టణాలలో చాలా ముఖ్యమైనది. అయితే డీలర్స్ ఎపాయింట్‌మెంటుకు కనీస వయస్సు వుంది గాని, రిటైర్‌మెంటుకు వయస్సు లేదు. దీంతో 30, 40 సంవత్సరాలు ఒక షాపును ఒకే వ్యక్తి లేదా వారి సంబంధీకులను పెట్టి రన్ చేస్తున్నారు. ప్రభుత్వం ఏ శాఖలో నియామకాలు చేపట్టినా కనీస వయసుతో బాటు రిటైర్‌మెంటు వయసు కూడా పెడుతుంది. అయితే ఈ డీలర్ల విషయంలో ప్రభుత్వం రిటైర్‌మెంటు వయస్సు గురించి ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు . వయసు మళ్లిన వారు తాము రన్ చేయలేకపోయినా, ఆ దుకాణాలను వారి వారసుల ద్వారా నడిపిస్తున్నారు. ఎంతోమంది నిరుద్యోగులు ఉపాధి లేకుండా వుంటున్న తరుణంలో వయస్సు పైబడిన వారి ద్వారా, లేదా వారి వారసుల ద్వారానే ఈ చౌకధర దుకాణాలను

నడిపించడం సరైన పద్ధతి కాదు. కావున ఈ చౌకధర దుకాణాల డీలర్లకు కూడా రిటైర్‌మెంటు వయస్సును నిర్ణయించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

మరొక విషయమేమంటే, నిత్యావసర సరుకుల పంపిణీ ద్వారా వచ్చే కమిషన్ సరిపోక చాలా మంది డీలర్లు చౌకధర దుకాణాలను సరిగా నడపడం లేదు, సక్రమంగా సరఫరా చేయడం లేదు దీని ద్వారా వారికి వచ్చే ఆదాయం చాలా తక్కువగా వుంది కాబట్టి ఆ డీలర్లకు సరైన విధంగా ఆదాయంగా వచ్చేలా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. కొంతమంది డీలర్స్ వారివారి ఊర్లలో ఉండకుండా, వేరే ఊర్లలో ఉంటూ బినామీ పేర్లతో ఈ దుకాణాలను నడిపిస్తున్నారు. కావున ప్రభుత్వం ఇటువంటి వారి విషయంలో వెంటనే చర్యలు తీసుకుని, వారిని తొలగించి వారి స్థానంలో కొత్త వారిని నియమించాలని కోరుతున్నాను. చాలా గ్రామాలలో డీలర్స్ పోస్టుల వేకన్సీలున్నాయి. టెంపొరరీగా ఏవో ఏర్పాట్లు చేసి, అవసరమున్న చోట వేరే డీలర్లతో అడిషనల్ ఛార్జ్ ఇచ్చి నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తున్నారు. ఉన్న డీలర్స్‌కు ఆల్‌రెడీ కొంత ఏరియా ఎలాట్ చేసి వుంటారు కాబట్టి ఆ ఏరియాలోనే వారు సరఫరా చేయగలరు, దానికి తోడు ఇప్పుడు అదనంగా డీలర్లు లేని గ్రామాలలో నిత్యావసర వస్తువులను పంపిణీ చేసే బాధ్యతను అప్పజెప్పడం వల్ల వారు చేయలేకపోతున్నారు. కావున ఎక్కడైతే ఈనాడు డీలర్ల ఖాళీలున్నాయో అక్కడ వెంటనే చర్యలు తీసుకుని డీలర్లను నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ప్రస్తుత నిబంధనల ప్రకారం రిటైర్‌మెంటు, రద్దు పర్చడానికి వయసుతో ముడిపెట్టలేదు. గౌరవ సభ్యులతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఎవరైతే వాళ్లే స్వయంగా ఆ షాపును నడపలేకపోతున్నారో అటువంటి వారి గురించి ఆలోచించాలి. గౌరవ సభ్యులు చేసిన సూచనను దృష్టిలో పెట్టుకుని, వయసు మళ్లిన వారు షాపులను నడపలేని పరిస్థితుల్లో వుంటే ఆ విషయం గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. కాని రిటైర్‌మెంటు వయసు పెట్టడమన్నది కరెక్ట్ కాదేమో . వయోభారం వల్ల షాపులను నడపలేని వారుంటే ఆ విషయం గురించి ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేస్తుందని మనవి చేస్తున్నాను.

బినామీ పేర్లతో షాపులను నడుపుతున్న వారు చాలామంది ఉన్నారన్నారు. మాదృష్టికి వస్తే, అటువంటి వారిని గుర్తించి అక్కడ తప్పకుండా రెగ్యులర్ డీలర్‌ను ఎపాయింట్ చేయడం జరుగుతుంది. డీలర్స్‌కు ఇచ్చే కమిషన్ సరిపోవడం లేదు, దాని గురించి చెప్పమన్నారు గౌరవ సభ్యులు . బియ్యానికి అర్బన్ ఏరియాలో కమిషన్ క్రింద క్వింటాలుకు రూ. 17.11 పైసలు, ఇతర ప్రాంతాలలో రూ. 12.92 పైసలు ఇస్తున్నాం . గోధుమలకు టౌనులో రూ. 18 లు, ఇతర ప్రాంతాలలో రూ. 13 లు ఇస్తున్నాం . చక్కెరకు క్వింటాలుకు టౌనులోనైతే రూ. 13.96 పైసలు, ఇతర ప్రాంతాలలోనైతే రూ. 16.33పైసలు ఇస్తున్నాం . కిరోసిన్‌కు అన్ని ప్రాంతాలలో లీటరుకు పన్నెండు పైసలు ఇస్తున్నాం . అయోడైజ్డ్ సాల్ట్ ఒక కిలోకు 50 పైసలు ఇస్తున్నాం, ఎన్‌రిచ్డ్ గోధుమ పిండికి కిలోకు 50 పైసలు ఇస్తున్నాం . కమిషన్ పెంచాలని కోరుతూ అసోసియేషన్ వాళ్లు గౌరవ ముఖ్యమంత్రిగారికి రెప్రజెంట్ చేశారు. అది ప్రభుత్వ పరిశీలనలో వుంది. రాష్ట్రంలో మొత్తం 41486 మంది డీలర్స్ వున్నారు. అడిషనల్ ఛార్జ్ వున్న డీలర్లు కేవలం 1400 మాత్రమే. అవసరమున్న చోట రెగ్యులర్ డీలర్ల నియామకం చేపట్టాలని ఇప్పటికే మేము అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఉ. 9.50

## గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ల ఏర్పాటు

**ప్రశ్న నెం.87(7131)**

సర్వశ్రీ / శ్రీమతి ఎం. చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి), ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), కె.విష్ణువర్ధన్ రెడ్డి (అల్లూరు), ఆదాల ప్రభాకర్‌రెడ్డి (సర్వేపల్లి), మాగుంట పార్వతమ్మ (కావలి), ఎన్.సుబ్రహ్మణ్యం(సూళ్లూరుపేట), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు) – గౌరవనీయులైన వ్యవసాయ, ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. వాహన యజమానుల సౌకర్యం కోసం గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఈ విషయంలో గ్యాస్ కంపెనీలకు జారీ చేసిన ఆదేశాలు ఏమిటి?

**ఆహార పౌరసరఫరాల శాఖా మంత్రి (శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి):**

అ. అవునండీ.

ఆ. రాష్ట్రంలో ఆటో ఎల్‌పిజి డిస్పెన్సింగ్ స్టేషన్లు/సిఎన్‌జి స్టేషన్లను ఏర్పాటు చేయవలసిందిగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలను ప్రభుత్వం ఆదేశించింది.

శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కాలుష్య నివారణలో భాగంగా గ్యాసు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. హైదరాబాదులాంటి మహా నగరంలో ఈ పొగ వల్ల చాలా మంది అనారోగ్యం బారిన పడుతున్నారు. అందరికీ తెలిసినదే. రాష్ట్రంలో మన ముఖ్యమంత్రిగారు ఎస్‌ఇజెడ్‌ల ఏర్పాటుకు సంబంధించి తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా అనేకమంది మధ్యతరగతి రైతుల కొనుగోలు శక్తి వారి భూముల రేట్లు పెరగడం వల్ల రాష్ట్రంలో కొత్తగా పదివేల వాహనాలు కొనుగోలు చేయడం జరిగింది. వాటి కాలుష్యం వల్ల వచ్చే విషపూరితాన్ని నివారించడానికి గ్యాసును ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం గ్యాసు కంపెనీల వారిని ఆదేశించారని అన్నారు. ఎప్పటిలోగా సిఎన్‌జిలు ఏర్పాటు చేస్తారు? ఎప్పటిలోగా ఏ ఏ ఏజన్సీలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తారు?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన సూచన గురించి ఈ రోజుప్రభుత్వం కూడా అదే ఆలోచన చేస్తుంది. ఇప్పటికే ఎల్‌పిజితో నడుస్తున్న వాహనాలు రాష్ట్రంలో 65వేలున్నాయి. ఎల్‌పిజి స్టేషన్లు ఇంతవరకు 20 ఉన్నాయి, మరో రెండు నెలల్లో 24 స్టేషన్లు ప్రారంభించడం జరుగుతుంది. నేను ఆయిల్ కంపెనీలతో రెవ్యూ చేసినప్పుడు చెప్పాను. ఎల్‌పిజి స్టేషన్లను వీలైనంతవరకు పెంచాలి. నేషనల్ హైవేస్, రాష్ట్ర

హైవేస్‌లో వీలున్న ప్రతి చోట , ప్రస్తుతమున్న పెట్రోల్ బంక్సులో ఏర్పాటు చేయాలని ఒక పక్క ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటికే హైదరాబాదులో 105 సిఎన్‌జి వాహనాలు, విజయవాడలో 625 వాహనాలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో నాగోల్‌లో, హైదరాబాదులోని నాంపల్లిలో సిఎన్‌జి స్టేషన్సు నడుస్తున్నాయి. విజయవాడలో మరో ఐదు నడుస్తున్నాయి. మరో నెలలో రాష్ట్రపతి రోడ్డులో , సరూర్‌నగర్‌లో, కృష్ణా జిల్లాలో మూడు, సూర్యపేటలో ఒకటి, రాజమండ్రిలో ఒకటి, కాకినాడలో ఒకటి సిఎన్‌జి స్టేషన్సు ప్రారంభం చేయబోతున్నాము. మొన్ననే ఆ కంపెనీలతో మాట్లాడాము. గౌరవసభ్యులు చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజము. ఒక ఆటో పెట్రోల్‌తో నడవాలంటే కి.మీ.కు రు.1.50, ఎల్‌పిజితో రు.1, సిఎన్‌జితో కేవలం యాభై పైసలు ఖర్చు అవుతుంది. వినియోగదారులకు చాలా ఉపయోగంగా ఉంటుంది. వీటి ద్వారా కాలుష్యం, శబ్ధ కాలుష్యం నివారణ అవుతుంది. మా ట్రాన్స్‌పోర్ట్ మినిస్టరుగారు సిఎన్‌జి అమర్చుకున్న వాహనాలకు ఐదు సంవత్సరాలు టాక్సు ఎగ్జమ్షన్ ఇవ్వడం జరిగింది. 149 వాహనాలు కుకింగ్ గ్యాస్ వాడుతున్నారు. వాటిని మా అధికారులు సీజ్ చేశారు. అటువంటివి ఇంకా లక్షలలో వాడుతున్నప్పటికీ వాటిని ఒకేసారి పట్టుకుంటే ఇబ్బంది పడతారని ఆగుతున్నారు. చర్య తీసుకుంటే మధ్య తరగతి వాహనాల వాళ్లు ఇబ్బంది పడతారు. అందువల్ల కుకింగ్ గ్యాస్ దుర్వినియోగం అవుతుంది. యాక్చువల్‌గా కొరత లేదు. గ్యాస్ సిలిండర్సు సరఫరా ఎక్కువగా ఉంది. దీని డైవర్షన్ ఎక్కువగా ఉంది. ఎల్‌పిజి గ్యాసు ఆటోలకు కార్లకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీని వల్ల డబ్బు ఆదా అవుతుంది. ప్రభుత్వం మరల పర్స్యూ చేసి వీలైనన్ని ఎల్‌పిజి స్టేషన్సును ఏర్పాటు చేస్తుంది. దయచేసి కుకింగ్ గ్యాసును వాహనాలకు వాడవద్దు. ఎల్‌పిజి స్టేషన్సును ఎక్కువగా అందుబాటులోకి తీసుకువస్తాము. ఈ సభ ద్వారా ఆ యజమానులను కోరుతున్నాను. ఈ సిస్టమ్‌ను ఎల్‌పిజి, సిఎన్‌జి ఎక్కువగా చేయడానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యంః సమాధానం సంతృప్తిగా ఉంది. జనసాంద్రత ఎక్కువగా ఉన్న తిరుపతి, విశాఖపట్టణాలలో చెప్పలేదు. రాజమండ్రి, విజయవాడ, హైదరాబాదులకు మాత్రమే పరిమితం చేశారు. నిత్యం కొన్ని లక్షల వాహనాలు తిరిగే చోట కూడా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః తప్పకుండా, సభ్యులు కోరినట్టుగా వైజాక్, తిరుపతి లాంటిచోట ఎల్‌పిజి కాని సిఎన్‌జికాని ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తాము.

ఉ . 10 . 00

## రాష్ట్రంలోని వ్యభిచార గృహాల నుండి బాలికలను రక్షించుట

ప్రశ్న నెం . 90 (7177)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ(చాంద్రయణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్(యాకత్‌పురా), ఎండి ముక్తాద్‌ఖాన్ (కార్వాన్), సయ్యద్ అహ్మన్ పాషా ఖాద్రి (చార్మినార్), మహ్మద్ మొజామ్ ఖాన్(ఆసిఫ్‌నగర్), నాదెండ్ల మనోహర్ (తెనాలి), టి. గోపాలకృష్ణ (పెద్దాపురం), వి సుబ్బారావు(ప్రత్తిపాడు), బి కృష్ణార్జున చౌదరి(ఆలమూరు), సిహెచ్.రవీంద్ర(బూరుగుపూడి)-గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలో వ్యభిచార గృహాల ఏజెంట్లను కనుగొనడానికి రాష్ట్రపోలీసు శాఖ దర్యాప్తు నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా ?

ఆ. ఇతర రాష్ట్రాలలో వ్యభిచార గృహాల నుండి పోలీసులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చాలామంది బాలికలను రక్షించిన విషయం కూడా వాస్తవమేనా ?

ఇ. అయితే, ఆ వివరాలేమిటి ?

ఈ. గత 3 సంవత్సరాలలో రాష్ట్రంలోను, జంటనగరాలలోను బాలికలు/మహిళలకు సంబంధించి నమోదయిన తప్పిపోయిన కేసులు ఎన్ని ?

ఉ. పరిష్కారమయిన కేసులు, పెండింగులో వున్న కేసుల సంఖ్య ఎంత ?

ఊ. అయితే, బాలికలను నీతిబాహ్యమైన వృత్తిలో నెట్టడానికి బాధ్యులైన ఏజెంట్లపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ? పెండింగు కేసులను పరిష్కరించడానికి తీసుకున్న చర్య ఏమిటి ?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె . జానా రెడ్డి):**

అ. అవునండీ .

ఆ. అవునండీ

ఇ. జాతీయ మానవహక్కు కమీషను మార్గదర్శకాల ప్రకారం బాధితులైన మహిళలు/బాలికల హితాన్ని రక్షించడానికి వివరాలు సమకూర్చలేదు .

ఈ . గత 3 సంవత్సరాలలో బాలికలు/మహిళలకు సంబంధించి తప్పిపోయిన కేసులు రాష్ట్రంలో 6256, జంటనగరాలలో 3066 నమోదయ్యాయి .

ఉ. బాలికలు/మహిళలకు సంబంధించి 6256 తప్పిపోయిన కేసులకు గాను 5031 కేసులను, 3066 కేసులకుగాను 2486 కేసులను పరిష్కరించడమైంది .

ఊ. నీతిబాహ్యమైన చర్యలకు పాల్పడే వ్యక్తుల ఆచూకీని తెలుసుకోడానికి, గుర్తించడానికి, అరెస్టు చేయడానికి జిల్లా యూనిటు అధికారుల నియంత్రణ క్రింద ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమయింది . నీతిబాహ్యమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఉంచి, బాధితులను రక్షించడానికి ప్రతి జిల్లా, కమీషనరేట్లు, రాష్ట్రస్థాయిలలో యాంటి ట్రాఫిక్కింగ్ యూనిట్ల ద్వారా నిరంతరం కృషిచేయడం జరుగుతున్నది . ఆర్గనైజ్డ్ క్రైం ఇంటెలిజెన్స్ సిస్టంకు సమాచారాన్ని సేకరిస్తూ ఒక పైలట్ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక నోడల్ ఏజెన్సీగా ఉంది . అన్నిరకాల నీతిబాహ్యమైన చర్యలకు పాల్పడే వ్యక్తులను అరెస్టుచేసి, వారిని శిక్షించడానికి 2007 జనవరిలో ప్రత్యేకించి యాంటి హ్యూమన్ ట్రాఫిక్కింగ్ యూనిట్లను ఏర్పాటుచేయడమయింది .

SRI AKBARUDDIN OWAISI: Honble Speaker, today being the Women's Day, this question also being related to the atrocity on women in particular girls, it is a very important question. My humble submission and request through you is to kindly give some little more time for this question.

MR. SPEAKER: At the outset itself, I said, any women related issues will be given a lot of time today.

SRI AKBARUDDIN OWAISI: Thank you Sir.

Sir, Trafficking in human being is more lucrative than a trade in arms and narcotic. It is a dubious distinction that the State has become the most important source of those who are forced to flush market in the country. This House will be surprised to

know that about 45% of the total 20,000 girls annually sold to the Brothel Houses come from the State of Andhra Pradesh. According to the CID sources, the number of traffickers in the State are about 620. If I am wrong I may be corrected in this regard. Just in Hyderabad 210 traffickers are workings. In Ananthapur 122 gangs are working, in Medak 146, East Godavari 41, Prakasam 11, Guntur 7, West Godavari 60, Nalgonda 32, Karimnagar 5, Khammam 3 and Warangal 4. It is very surprising to know that when survey was conducted by the Human Rights Commission recently, it was found that 137 red alert areas were identified in the entire country. In these areas, 20.00 lakh sex workers are available and out of these 5.00 lakh are minor girls coming from the State of Andhra Pradesh. The Police might not agree with these figures which I am showing. But it is a very alarming situation because there was another survey which was conducted by the Central Government. In that survey, the findings are so shocking and so surprising. All the Hon'ble Members sitting here would be really shocked when they know what the Survey says.

The Survey says that the girls in 1980s and 1990 in this trafficking were aged between 14 and 16. But in 2000, it has come down to 10 to 14 and in the year 2004 it has again come down to 8 to 12. The recent raids in Maharashtra by CID officials show that 8 to 10 year girls are hailing from Andhra Pradesh and they particularly belong to one district. If I am wrong and the Police Department does not agree with me, I would like to know from the Hon'ble Minister - has the NHRC not issued a notice to the State Government and the Director General of Police. I would like to know from the Hon'ble Minister whether this is an alarming figure or not. Has the Government decided to observe 2007 as the Anti-trafficking Human Year? If yes, what are the main objects which have been made in this anti-trafficking year. As far as I am concerned, I think, the core object of the State should be that a strong and hitting message to these traffickers who are luring these young women and girls into commercial sex market should be sent.

I would like to know from the Hon'ble Minister - how many raids took place on brothel houses last year by the State Polic? How many have been arrested in the year 2006? How many cases have been booked in the last one year? How many girls have been rescued through such operations? The Minister has said that out of 6256 and 3066 cases of missing girls or women, 5031 and 2486 were solved respectively. I would like to come on record and say that I totally disagree with these figures. These figures are wrong. Why I am saying because I have so many paper cuttings and the notices given by NHRC. I fail to accept the figures because just in the year 2006, the total missing persons were 7749. Out of these, the children were 3297 and women were 2004 and the men were 2048. If just children and women figures are taken, that comes at 5301 and 90% of the children are girls. I totally disagree with the figures given by the Minister for the year 2006. If we have to see the three years, I am sure, the missing children and women will not be less than 12,000. If my figures are wrong, the Minister should say whether the NHRC has given a notice to the State Government or not.

I would like to read out a paragraph of NHRC. It says, "The Commission's move comes following Press Report which appeared in Deccan Heralad of January 12th 2007 and said that as many as 3,000 pending cases of missing children are lying with various police stations across the State and majority of the missing children are girls. The Report also said that the Police rarely puts out notice on missing children on the pretext that they are too expensive and some times do not register cases saying the children are delinquents and would return whom of their own."

The Report also highlights that the NGOs in the State are demanding the Government to disclose the status of these cases of missing children and direct the Trafficking Police to trace them. The NGOs have already reported that 2079 children

are missing in Telangana region and 1016 children from coastal Andhra and Rayalaseema and these figures come to more than 3000.

శ్రీ కె . జానా రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా విషయాలు అడిగివున్నారు . నేను ప్రశ్నకు సంబంధించి మాత్రమే జవాబుకు సమాచారం ఇక్కడ అందించడానికి తయారుచేశాను . కానీ సభ్యులడిగిన వివరాలన్నింటితో పాటు సమాధానాలన్నీ కూడా రేపు డిమాండ్స్ సమయంలో పూర్తి వివరాలతో సభ్యులకు అందజేయడంతో పాటు సభకు మొత్తం తెలియజేయడానికి నేను అవకాశం ఇవ్వాలిందిగా నేను కోరుతున్నాను . ఈ సంవత్సరానికి సంబంధించి 2007-08 ఇది ఒక ఛాలెంజింగ్ సంవత్సరంగా తీసుకుని యాంటీ హ్యూమన్ ట్రాఫిక్కింగ్ కొరకు స్పెషల్‌గా ఎస్‌పిలను నియామకం చేసి యాంటి హ్యూమన్ ట్రాఫిక్కింగ్ టీమ్స్‌ను ఏర్పాటుచేసి, స్పెషల్ టీమ్స్‌ను ఏర్పాటుచేసి జిల్లావారీ ఎస్‌పి మరియు హైదరాబాద్‌లో కమీషనరేట్ ఆధ్వర్యంలో అది జరుగుతుంది . ఈ రెండు మాసాలలో ఛాలెంజ్‌గా తీసుకుని 274 మంది ట్రాఫికర్స్‌ను జనవరి, ఫిబ్రవరిలో అరెస్ట్ చేశాము . 296 మందిని రెస్క్యూ చేశాము . ఇందులో 79 మంది మైనర్లను రిహ్యాబిలిటేట్ చేశాము . ఈ రెండు మాసాలలో మేము చేసిన ఈ కార్యక్రమం గత కొన్ని సంవత్సరాలుగా హ్యూమన్ ట్రాఫిక్కింగ్ పైన వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా ఉన్న అలార్మింగ్ సిట్యుయేషన్ దృష్టిలో పెట్టుకుని స్పెషల్ యాంటి స్క్వాడ్ తయారుచేశాము . ఈ రెండు మాసాలలో మేము తీసుకున్న చర్యలు భారతదేశం హర్షించడమే కాదు . మిగతా అన్ని రాష్ట్రాలు మోడల్‌గా తీసుకునే చర్చ జరుగుతున్నది . ఈ విషయం మీద రాష్ట్రం చాలా సీరియస్ కన్సరన్‌గా ఉంది . వారి కొరకు అవసరమైన చర్యలు అన్నీ తీసుకుంటుంది . ఈ రెండు నెలల్లో తీసుకున్న చర్యలు నిదర్శనం . తరువాత, ఫిగర్స్‌లో వున్న తప్పొప్పులు, హ్యూమన్ కమీషన్ ఇచ్చిన రిపోర్టు, సి ఐడిలో వున్న వివరాలకు గానీ పొంత లేదని చెప్పి సభ్యులు చెబుతున్నారు . కరక్టయిన సమాచారంతో డిమాండ్స్ పైన వారు ఇచ్చిన ప్రశ్నలన్నింటికీ సమాధానం ఇచ్చి, తెలియజేస్తానని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

ఉ.10.10

MR. SPEAKER : You want specific answer from the Government. మినిష్టరు గారు సమాధానం చాలా గట్టిగా, చట్టానికి ఇంకా టీత్ కావాలని డిమాండ్ చేస్తున్నారు. You want anything more.

SRI AKBARUDDIN OWAISI: (Contd.): How can the figures given by the Hon'ble Minister are right? If these figures are right, then the notice given by the Human Rights Commission should also be wrong. Therefore, I would really like to know from the Hon'ble Minister as to what action is being taken by the State Government in this regard. Mr. Speaker, Sir, as my questions are too many, I request the Minister to give reply and then again I will pose some more questions to be answered by him.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ యూనిట్స్ స్పెషల్‌గా ఎన్ని చేశారంటే ఏలేరు, అనంతపురం, హైదరాబాదు ఎక్స్‌క్లూజివ్‌లీ అంటే ప్రతి డిస్ట్రిక్ట్‌కు వుండడంతోబాటు స్పెషల్‌గా ఆ ప్రాంతములో నుండి మూడు స్పెషల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశాము. ఒక్కో టీంలో ఒక డియస్‌పి., ఇద్దరు సి.ఐ.,లు, ఇద్దరు యస్ఐ.,లు, నలుగురు పిసి.,లు వుంటారు. ఆ తరువాత గౌరవ సభ్యులు చెప్పిన 366, 72,373 ఐపిసి., చట్టాలను కూడా ఉపయోగిస్తున్నాము. అదే విధంగా రెస్క్యూ చేసినటువంటి వారికి రిహాబిలిటేషన్ చేయడంలో అనేక చర్యలు తీసుకోమని చేసిన దానిలో సభ్యులు కోరిన విషయాన్ని దృష్టిలో వుంచుకొని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ మధ్య కాలంలో 28 '' స్వధార్'' యూనిట్స్‌ను మనకు శాంక్షన్ చేసింది. ఆ 28 యూనిట్స్

ఆపరేషన్ చేయడం మొదలుపెట్టాయి. అందులో ఒకటి గవర్నమెంట్ ఆధీనంలో పనిచేస్తుంది. రెస్క్యూ చేసిన వారందరినీ ఆ యూనిట్స్‌కు పంపించి వారికి అవసరమైన ఎడ్యుకేషన్, కౌన్సిలింగ్‌తోబాటు వారికి ఆల్టర్‌నేటివ్ ఉపాధి కల్పించేందుకు యన్‌జీవో., సంస్థల ద్వారా ప్రయత్నం జరుగుతుంది. ఆ తరువాత ఎనాక్ట్‌మెంట్ ఇంకా కఠినంగా చట్టాలు చేయడం, లేక వీరందరి పైన చర్యలు తీసుకొనడానికి చట్టంలో కూడా మార్పు తీసుకువస్తే బాగుంటుందనే విషయాన్ని గౌరవ సభ్యులు చెప్పారు. వాటన్నింటినీ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ఏది ఏమైనా ఈ బ్రోతల్ హౌసెస్ నడిపేటటువంటి వారిని, ఆ తరువాత ట్రాఫికింగ్ చేసే వారిని, కస్టమర్స్‌ని వీళ్లందరినీ ఇంకా ఎక్కువ కఠినంగా శిక్షించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. అందుకు నిదర్శనమే ఈ రెండు మాసాలలో మేము తీసుకున్న చర్యలు. రెండు మాసాలలో ఇవాళ మేము తీసుకున్నటువంటి ఫిగర్స్‌ని మీకు ఇచ్చినటువంటిది. ఎప్పుడూ లేనటువంటిది అంటే గత కొన్ని సంవత్సరములుగా నిర్లక్ష్యం జరిగిందనే భావనతో స్పెషల్‌గా దీని కొరకు ఏర్పాటు చేయడంతోబాటు, 296 మంది విక్టిమ్స్‌ని రెస్క్యూ చేయడంతోబాటు, 261 ట్రాఫికర్స్‌ని, 13 మంది కస్టమర్స్‌ని, మొత్తం 274 మందిని ఈ రెండు మాసాలలో అరెస్ట్ చేసి వున్నాము. ఆ తరువాత 296 మందిని ఈ రెండు మాసాలలో రెస్క్యూ చేశాము. ఇందులో బివాండీ, చందాపూర్, పూనాలో ఇప్పుడు ఈ రోజు కూడా టీమ్స్ వున్నారు. ప్రతిరోజూ, నిన్న రాత్రి కూడా సైబరాబాద్‌లో మేము అరెస్ట్ చేసి వున్నాము. అందుచేత ఈ రెండు మాసాల నుండి ఒక స్పెషల్ డ్రైవ్ స్టార్ట్ అయింది. ఈ సంవత్సరము ఇది ఒక ఛాలెంజ్‌గా తీసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. గౌరవ సభ్యులు చెప్పినటువంటి సూచనలే కాదు, ఈ విషయం మీద ఎంత కఠినంగా ప్రభుత్వం వుండాలో, పోలీసులు ఎంత తీవ్రంగా పని చేయాలో ఆ పని చేయడంతోబాటు, అవసరమైన చట్టాలలో మార్పు కావాలనేటటువంటి అంశాన్ని ప్రభుత్వం దృష్టిలో వుంచుకుంటుంది. అదే విధంగా సిఐడి., వివరాలు, ఇతర వివరాలు ఏవైతే వున్నాయో అవన్నీ కూడా నేను ఇప్పుడు రెడీగా తెచ్చిలేను. అవన్నీ కూడా రేపు డిమాండ్స్‌లో వివరాలతోబాటు మీకు ఇస్తూ, ప్రభుత్వం చేస్తున్నటువంటి పనితనం ఏమిటో తెలియజేస్తూ, ఇంకా చేయవలసిన విషయాన్ని కూడా ప్రభుత్వం నిర్ణయిస్తుంది. దానితోబాటు ఈ మధ్య యు.యన్., వాళ్లు మనకు సహాయంగా ఈ ట్రాఫికింగ్‌కి ఇచ్చినటువంటిది కేవలం వెహికల్ మాత్రమే ఇచ్చారు. ఆ వెహికల్ తరువాత మ్యాన్ పవర్ అంతా కూడా మన రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వుంది. ఓన్లీ వెహికల్ మాత్రమే వాళ్లు సహకారం ఇచ్చారు. ఆ తరువాత వాళ్లు ఒక గైడెన్స్, సలహా, సూచనలు మాత్రమే అందజేస్తారు.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, it is really sad that when the question is admitted, the Minister concerned is supposed to come prepared with all the information. More over, I am not deviating from the main question. The Minister has stated that during the course of the discussions on the concerned Demands, my questions would be answered. I feel very sorry for it. This shows the lighter attitude of the Government towards a very serious issue. Out of 45% of girls from our state, majority of them is minor girls with an age of eight to twelve years. Is it not an in-human activity. I don't want to read further more from my findings, but the august House is supposed to know as to how these inhuman activities are going on. Ten years old girl was forced to sleep with seventeen customers in a day. Is it not a sad affair? We are all having daughters. As it is a very serious issue, the Government must address this issue with much more seriousness. But, the Minister has given the reply in a very light-hearted manner. I am very specific in my question. How many special teams have been formed? What is the rank of the officer heading this team? What is the total strength of this special team? How many cases have been booked so far in connection with the anti-human trafficking. The Minister is stating that other states are taking our state as an example. Who has formed these Anti Human Trafficking Teams (AHTT)? It is the Department of Home Affairs, Government of India and the United Nations, which has formed these AHTTs? I request this Government, if necessary, to enact legislation so as to empower the existing law enforcement agencies to address these evils in a more

effective manner. I firmly say that these rapists should be hanged in public in accordance with the Sections 376, 366, 372, 373 of Indian Penal Code (IPC). I am not a law graduate. I am only mentioning certain Sections of IPC. These rapists are worst than the criminals and murderers because they are playing with the lives of very minor girls who had a very bright future. Further, the Minister has stated that so far 272 girls were rescued from various brothel houses. But, I would like to know as to how many have again back to the said houses. Therefore, I feel that we all need to create the necessary awareness in the minds of the people at large. Again, when these girls are rescued, the society particularly their parents are not accepting them. We don't have proper rehabilitation centers and Counseling Centers in our State. Therefore, I request the Government to set-up such centers so as to rehabilitate these girls. Further, necessary HIV tests should be conducted periodically in these centers. The Government should also appoint the legal experts to solve legal problems in connection with these rescued girls from the brothel houses. These girls are needed to be provided some training skills for their livelihood. The Government besides providing houses through Housing Programme should implement necessary employment generation schemes to these girls. The Government should also think of providing them government jobs.

ఉ.10.20

మిస్టర్ స్పీకర్ ః మినిష్టరు గారు ఒకటి స్పెసిఫిక్‌గా చెప్పారు. ప్రధానంగా ఆల్ ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ ఏదైనా ఏర్పాటు చేసి, దీని పైన ఒక నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, మీరు సలహా ఇచ్చినట్లుగా, సభ్యులు కోరినట్లుగా అని పార్టీల లీడర్స్‌ను పిలిపించి చర్చ చేస్తూ, వారి సూచనలు, సలహాలు తీసుకోవడంలో ప్రభుత్వం చాలా గట్టిగా, యాక్టివ్‌గా చేస్తుంది. వారంతకు ముందు అడిగిన దానిలో మేము రెస్క్యూ చేసిన వారిలో 6,7 మంది మాత్రమే తల్లిదండ్రుల దగ్గరకు వెళతామంటే పంపించాము. మిగతా వారందరూ కూడా స్వధార్ హోంలో ఇప్పుడు కూడా వున్నారు. ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా అంతకు ముందు ఒక కేసు విషయమై సభ్యులు మాట్లాడారు. ఆ విషయాలకు సంబంధించి నేను పర్సనల్‌గా ఆ కేసు విషయమై అప్పుడే పిలిచి మాట్లాడడంతోబాటు, విచారణ చేయడంతోబాటు దానిపైన యాక్షన్ తీసుకొనడానికి ఏర్పాటు చేశాము. దాని గురించి బయట తెలిపాము. ఆ కేసు ఏమైందనే విషయం మరలా ఒకసారి సభ్యులకు కావాలంటే చెబుతాము. ఆ విషయాలు మీకు తెలుసు, మాకు తెలుసు.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, the year 2007 is supposed to be observed as Anti Human Trafficking Year. The Minister has said Yes. In this regard, I would like to submit to the Minister kindly convene a meeting with all the Floor Leaders so that they can give their suggestions to address this serious problem. Secondly, the Minister has stated that a Special Team of Inspectors has been constituted. But, as the strength of this Special Team is quite inadequate, I request that their strength may please be increased proportionate to the size of the problem. Lastly, the Minister has stated that a team of Inspectors was sent to Pune. The Police team has gone to Pune only when I had raised the point in the last Assembly. Further, I would like to know from the Minister as to what action was initiated by the Government towards a case pertaining to Sri Amar Ali Khan, Editor of Siasat. The High Court of Andhra Pradesh had also given a notice directing the State Government to furnish a detailed report., but the Police Department is saying that these persons names cannot be included in the list of offenders. But, it is a fact that not only these persons but also the police personnel had rapped this girl who was rescued from brothel house. The same girl is suffering with AIDS. The influenced persons in the Government are supporting these people. I request the Government to kindly give the details of action taken in the matter.

MR. SPEAKER : Yes, now Zero Hour from Smt. Padma Devender Reddy ..........

## జీరో అవరు

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి(రామాయంపేట) ః అధ్యక్షా, నేడు మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కాకపోతే వారికి ఈ సభ ద్వారా అప్పీలు కూడా చేస్తున్నాను. దయచేసి పురుషులందరికీ విజ్ఞప్తి ఏమిటంటే మహిళలకు ఒక దినంగా కాకుండా అన్ని రోజులూ మీవి, మావిగా గడిపితే బాగుంటుందని చెప్పి నేను పురుషులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్క రోజు అని ప్రత్యేకించి మాకు కేటాయించి, మా సమస్యలు మాట్లాడుకోడానికి ఒక్కటే అని చెప్పి పెట్టడం, అయితే ఇది మమ్ములను అవమానపరిచే విధంగా వుంది కాబట్టి అన్ని డేస్ మనవే వుండాలని చెప్పి కోరుకుంటూ ముఖ్యంగా ....

మిస్టర్ స్పీకర్ ః అన్ని డేస్‌లో you will get an equal chance. ఈ రోజు ఇంకా extra chance.

SMT. M. PADMA DEVENDER REDDY : My special thanks to you.

MR. SPEAKER: Both the Short Notice Questions are postponed at the request of the Members.

SMT. M. PADMA DEVENDER REDDY : Thank you, Sir. ముఖ్యంగా నేను లేవనెత్తుతున్న అంశం బీడీ కార్మికుల అంశం. రాష్ట్రంలో మొత్తం ఎనిమిది లక్షల మంది బీడి కార్మికులు వుంటే, వారిలో 90 శాతానికి పైగా తెలంగాణాలో వున్నారు. ముఖ్యంగా ఈ బీడీ కార్మికులందరూ కూడా మహిళలే వుంటారు. కరీంనగర్ ఎన్నికల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ ఎన్నికలలో మహిళలందరికీ కూడా హామీలు ఇచ్చారు. ఎందుకంటే పుర్రె గుర్తును, బీడీల మీద వుండే పుర్రె గుర్తును తొలగించి సాయం చేస్తామని చెప్పారు. వారందరికీ కూడా సాయం చేస్తామని చెప్పడం జరిగింది. కాని ఇంతవరకూ అమలే కాలేదు. ముఖ్యంగా అప్పుడయితే కె.సి.ఆర్. గారి మీద బురద చల్లడానికి ఇటు పార్టీ వాళ్లు, అధికార పార్టీ వాళ్లు, ప్రతిపక్ష పార్టీ వాళ్లు ప్రయత్నం చేసి తెలంగాణా వాదాన్ని నీగిపోయే విధంగా ప్రయత్నాలు చేసినప్పటికీ కూడా వారందరూ కూడా తెలంగాణా వాదాన్ని కోరుకుంటూ ముందుకు వచ్చారు. నేను ఒకటే కోరుకుంటున్నాను. తెలంగాణా మహిళలు ముఖ్యంగా వారి ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిసి కూడా, వాళ్ల శరీరం పుచ్చిక పోతుందని తెలిసి కూడా విధిలేని పరిస్థితులలో బీడీ చాటలు ముందుకు పెట్టుకుంటున్నారు. తెలంగాణా ప్రాంతము వెనుకబడి వుంది. వ్యవసాయం చేసుకొనే పరిస్థితులు లేవు. ఉద్యోగాలు వచ్చే పరిస్థితులు లేవు. ఆ కుటుంబం నడవాలంటే చేదోడు, వాదోడుగా ఆ కుటుంబానికి మహిళలందరూ మేము కూడా నిలవాలని చెప్పి మహిళలందరూ ముందుకు వచ్చి ఆరోగ్యం దెబ్బతింటున్నప్పటికీ కూడా ఆ వృత్తిని చేపట్టడం జరిగింది. వాళ్లకు సహాయం చేయవలసింది పోయి, వారి ముందున్న చాటను, బీడీ చుట్టను కూడా గుంజుకొనే పరిస్థితి వచ్చింది. మనమందరమూ కూడా ఇది ఆలోచించవలసిన విషయం. మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు చెప్పిన విధంగా ఆ పుర్రె గుర్తును, బీడీల మీద పుర్రె గుర్తును తొలగిస్తామని చెప్పి హామీ కూడా ఇవ్వడం జరిగింది. ఆ హామీని నిలబెట్టుకోవాలి. ఈ రోజు మహిళా దినోత్సవం సందర్భముగా ఈ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసిన అవసరమున్నదని చెప్పి మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా రెడ్డి : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాలను గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. గౌరవ శాసన సభ్యురాలు చెప్పినట్లుగా కరీంనగర్ ఎన్నికలప్పుడు ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడడం కూడా జరిగింది. కరీంనగర్ ఎన్నికలలో ఏది హామీ ఇచ్చినా కూడా కె.సి.ఆర్. వెంట, తెలంగాణా నినాదం వెంట బీడీ కార్మికులు నిలబడ్డారని గౌరవ శాసన సభ్యురాలు చెబుతున్నారు. అక్కడ పార్లమెంట్‌లో కె.సి.ఆర్ గారు ఈ రోజు తీర్మానం చేస్తే బాగుంటుంది.

ఉ 10.30

అక్కడ పార్లమెంట్‌లో కె.సి.ఆర్ గారు ఈ రోజు తీర్మానం చేస్తే బాగుంటుంది.

*(టి. ఆర్. ఎస్ శాసన సభ్యులు ఇక్కడ తీర్మానం చేయాలని అడగసాగారు)*

MR. SPEAKER : Zero hour mention. You have an option. ప్రభుత్వం ఒకవేళ అంగీకరించకున్నా మీ తరపున నాన్-అఫిషియల్ రిజల్యూషన్ మూవ్ చేయవచ్చు. ప్రభుత్వం అంగీకరిస్తే వారు మాట్లాడి they can move a Resolution. The matter can be resolved. There is no second opinion on that.

శ్రీ కె. వెంకట నర్సయ్య (మధిర):- అధ్యక్షా, మహిళా దినోత్సవం సందర్భంగా రైతు మహిళలకు సంబంధించిన సమస్య ఇమిడి ఉన్నది. దయచేసి సమీక్షించాలి. ఆత్మహత్యలను నివారించాలి అన్న పేరుతో, రాష్ట్ర రైతు సంఘం పేరుతో వేలాదిమంది రైతులు ఛలో అసెంబ్లీ అని ఇందిరాపార్కు దగ్గర ధర్నా చేస్తున్నారు. ఆత్మహత్యలను నివారిస్తే రైతు మహిళల భర్తలను కాపాడడం అనే అంశం ఉంది కాబట్టి మహిళల దినోత్సవం రోజున ఈ సమస్య ఒక తీవ్రమైన సమస్యగా ఉంది. ఆర్థికమంత్రి గారి దృష్టికి ఈ సమస్య తీసుకువస్తున్నాను. ప్రధాన మంత్రి గారు సహాయక ప్యాకేజీని 5 నెలల క్రితం రు.9650 కోట్లు ప్రకటిస్తే అందులో కేవలం రు.1436 కోట్లు మాత్రమే ఆత్మహత్యల నివారణ కోసం వడ్డీ మాఫీ క్రింద మనకు కేటాయించారు. కానీ 2003-2004 సంవత్సరాల్లో రైతులు బాకీలు చెల్లించలేని విషమ పరిస్థితులలో రీషెడ్యూల్ చేసి రు.1662 కోట్లను అసలుతో కలిపి దీనిని రీషెడ్యూల్ చేసిన పరిస్థితి మన దగ్గర ఉంది. కరువులు, వరదల వల్ల 850 మండలాల్లో పంటలు నష్టపోయి రైతాంగం మరింత సంక్షోభంలో ఉన్నారు. 2007-2008 బడ్జెటు లోని ఆర్థికశాఖ కేటాయింపులలో రు.800 కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపులు ప్రస్తుత ప్యాకేజీలోని వడ్డీ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం వాటాగా చూపారు. 2004 లో రీషెడ్యూల్ చేసిన రు.1662 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 50 శాతం అంటే రు. 831 కోట్లు కేటాయింపులు చేయాలి. 2007 ఫిబ్రవరి 12 న రాష్ట్ర గవర్నర్ గారు శాసన సభలో రు.3,000 కోట్ల మేరకు బకాయి పడిన వడ్డీ మొత్తాలను మాఫీ చేయడానికి సహకరిస్తుంది అని రాష్ట్ర ప్రభుత్వ విధానంగా చెప్పారు. కానీ ఆచరణలో ప్యాకేజీ ప్రకటించి 5 మాసాలైనా దానికి సంబంధించిన ఆచరణ రాలేదు. అందుకని ప్యాకేజీని సమీక్షించాలి అన్న అంశం ఈ జీరో అవర్‌లో ప్రస్తావిస్తున్నాను.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే నియమించబడిన స్వామినాథన్ కానీ, జయతీఘోష్ కానీ వారు ఇచ్చిన సూచనలను పాటిస్తు ఈ ఆత్మహత్యలను నివారిస్తామని చెబుతూ ఈ ప్యాకేజీని సవరించవలసిన అవసరం తక్షణమే ఉంది. 1995 లో మ్యాక్స్ చట్టాన్ని తీసుకువచ్చి కోఆపరేటివ్‌ని నిర్మూలించేటువంటి పని కొనసాగిస్తు న్నటువంటి విషయానికి ప్రైవేటు మీద ఆధారపడుతున్నారు. అందుకని బహుళజాతి సంస్థలు విత్తన రంగంలో వచ్చి పూర్తిగా మన మీద భారం పడుతున్నది. ఈ సందర్భంగా వేలాది మంది రైతుల సమస్యలను సమీక్షించా లని పెద్ద ఎత్తున ధర్నా చేస్తున్నారు. ఆత్మహత్యల నివారణకు ఈ దిగువ చర్యలు చేపట్టాలి. ప్యాకేజీని పునః సమీక్షించాలి.

1. 2003–2004 లో రీషెడ్యూల్ చేసిన వడ్డీ రు.1662 కోట్లు రద్దు చేయాలి. ఆత్మహత్యలు జరిగే జిల్లాల న్నింటా ప్యాకేజీని అమలు చేయాలి.
2. వరుసగా రెండు సంవత్సరాలు కరవు ప్రాంతాలుగా ప్రకటించిన మండలాల్లోని సన్న, చిన్నకారు రైతుల రుణాలను రద్దు చేయాలి. ఆపై వారికి పూర్తి వడ్డీని రద్దు చేయాలి.
3. ఆంధ్రప్రదేశ్ రుణవిమోచన చట్టం 1934 ను అమలు చేయాలి. అసలుకు సమానంగా వడ్డీ చెల్లించిన వారి రుణాలు రద్దు చేయాలి. ప్రయివేటు వడ్డీ రుణాలపై నియంత్రణ పెట్టాలి. వడ్డీ వ్యాపారుల నుండి వచ్చు సమస్యల పరిష్కారానికి మండల కేంద్రాలలో అధికార–అనధికార వ్యక్తులతో చట్టబద్ధ కమిటీని నియమించాలి.
4. పంటల బీమాపథకాన్ని సవరించి ప్రీమియాన్ని 2 శాతానికి తగ్గించాలి. సన్న, చిన్నకారు రైతుల ప్రీమి యాన్ని ప్రభుత్వాలే చెల్లించాలి. అన్ని పంటలకు బీమాను వర్తింప చేయాలి.
5. నాణ్యతలేని విత్తనాల వల్ల పంట నష్టపోయిన వారికి పూర్తి పంట నష్టపరిహారాన్ని చెల్లించాలి.
6. మార్కెట్‌లో రైతుల పంటల ధరల స్థిరీకరణకు రు.1000 కోట్లతో నిధిని ఏర్పాటు చేయాలి. ప్యాకేజీ అమలుకు అఖిలపక్ష కమిటీలను నియమించాలి.

ఈనాడు రైతు సంఘం ద్వారా చేస్తున్నటువంటి పెద్ద ఎత్తున ఈ ఆందోళనను గమనించి ఈ సమస్యలన్ని టిని సమీక్షించాలని, ఆత్మహత్యలను నివారించాలని, తక్షణమే ఆర్థిక శాఖా మంత్రి గారు, వ్యవసాయ శాఖా మంత్రి గారు వీటిని పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు మహిళా దినోత్సవమని మహిళా మంత్రి గారే అన్నిటికీ సమాధానం చెప్పాలని నేను కూర్చున్నాను తప్ప సమాధానం చెప్పకూడదు అని కాదు. వారు అనుమతిస్తే ఆమె నాకంటే ఇంకా బాగా చెబుతుంది.

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్ గారూ చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– స్పీకర్ గారు డైరెక్టు చేశారు కాబట్టి చెబుతున్నాను. వడ్డీ మాఫీ గురించి గౌరవసభ్యులు చెప్పారు. 7,8 సంవత్సరాలలో ఆత్మహత్యలు ఎక్కువగా నమోదు అయినటువంటి 16 జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం రు.9650 కోట్లు ప్యాకేజీ ఇవ్వడం వాస్తవం. అలాగే రు.5400 కోట్లు కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా ఇవ్వడమూ వాస్తవం. అందులో రు.1400 కోట్లు వడ్డీ మాఫీ క్రింద ఇచ్చారు. దురదృష్టం ఏమంటే 2004 లో ఏ రైతులకైతే ఆరోజు రీషెడ్యూల్ చేయబడిందో వారికి ఇది అప్లయ్ కాలేదు. ఇది రైతులకు చాలా అసౌకర్యం కలుగుతోంది. దానిని గమనించి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారితో మాట్లాడారు.

కేంద్ర ఆర్థికమంత్రి గారితో, అగ్రికల్చర్ మినిస్టర్ గారితో మాట్లాడారు. దానికి ఫాలోఅప్‌గా నన్నూ, కన్నా లక్ష్మీనారాయణ గారిని ఢిల్లీకి పంపారు. మొన్న వెళ్లి వచ్చాము. వారు కూడా పరిస్థితిని అర్థం చేసుకున్నారు. సానుకూలంగా ఉన్నారు. మేము కూడా చెప్పాము. మీరు ఈ వడ్డీ రాయితీకి పూర్తిగా ఒప్పుకున్నట్లయితే 16 జిల్లాల్లో మొత్తం ఏ రైతు అయినా కానీ ఒప్పుకున్నట్లయితే దానికి సగం డబ్బు ఇవ్వడానికి తయారుగా ఉన్నామని చెప్పిన తరువాత వారు సానుకూలంగా ఉన్నారు. ఇవ్వాళ సాయంత్రమే గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన సమావేశం పెట్టారు. ఇక్కడి నుంచి డీటెయిల్డ్ రిపోర్టు పంపమని వారు అడిగారు. అది చేయడం జరుగుతుంది. We are on the job.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ):- అధ్యక్షా, ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్క్ అండ్ హెల్పర్స్‌గా పని చేస్తున్న మహిళలకు సంబంధించిన ఈ సమస్య ప్రస్తావన చేయడం జరుగుతోంది.

మన ఆంధ్రప్రదేశ్‌లో పని చేసే అంగన్‌వాడీ వర్కర్స్ గానీ, హెల్పర్స్ కానీ వెట్టిచాకిరీగా గ్రామీణ ప్రాంతాలలో బాగా పని చేయించుకుంటున్నాము. వారికి సంబంధించిన వేతనాల విషయంలో మాత్రం గతంలో అంగన్‌వాడీ వర్కర్లకు రు.1000 లు, హెల్పర్లకు రు.500 లు ఉండేవి. అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లుకు సంబంధించిన అసోసియేషన్ వారు ఎ.ఐ.టి.యు.సి అనుబంధ సంఘానికి సంబంధించిన వారు రెండు, మూడు సార్లు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఛలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించినప్పుడు వారికి అంగన్‌వాడీ వర్కర్లకు రు.200 లు ఒకసారి మరోసారి రు.200 లుఅంటే రు.400 లు పెంచారు. అంటే రు.1000 నుంచి రు.1400 లకు పెంచారు. పెంచి 9.30 నుంచి 1.30 వరకు ఉండే పని గంటలను 9 నుంచి 3.30 గంటలు అంటే రెండు గంటలు పెంచారు. రు.400 పెంచారు కానీ వారికి ఇంతవరకు డబ్బు రిలీజ్ చేయలేదు. జి.ఓ ఇచ్చారు కాని ఇంప్లిమెంట్ కాలేదు. పెంచిన వేతనాలు వారికి ఇంకా అందలేదు. హెల్పర్లకు రు.200 పెంచారు. అంటే రు.500 నుంచి రు.700 చేశారు. ఆ పెంచిన రు.200 లు ఇంతవరకు ఇవ్వలేదు. దానిని గురించి ఆలోచన చేయాలి. గోవాలో అంగన్‌వాడీ వర్కర్లకు నెలకు రు.4000 లు జీతాలు ఇస్తున్నారు. మన దగ్గర రు.1400 లు ప్రకటించి ఇంతవరకు ఇవ్వలేదు. సెంట్రల్ గవర్నమెంట్ నుంచీ ఏదైతే రు.1000 లు వస్తున్నాయో దానికి అదనంగా రు.400 లు పెంచుతున్నామని చెప్పారు కానీ ఇంతవరకు ఆ డబ్బు ఇవ్వలేదు. మేము అడిగేది ఏమంటే ఈ రు.1000 లతోబాటు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా మరో రు.1000 లు కలిపి కనీసం రు. 2000 లు అయినా ఈ అంగన్‌వాడీ వర్కర్లకు ఇవ్వాలని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ అంగన్‌వాడీ వర్కర్లకు రు.1000 లు పెన్షనగా రిటైర్ అయిన తరువాత ఇస్తున్నారు. ఈ విషయాలన్నీ కూడా ప్రభుత్వాన్ని ఆలోచన చేయాలని కోరుతున్నాను. దానితోబాబు కొన్ని ప్రధానమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. అంగన్‌వాడీ వర్కర్లను, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలని దానితోబాటు కనీస వేతన చట్టం కూడా అమలు చేయాలి. రు.1000 లు అంటే మరీ దారుణంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వేతన చట్టంతోబాటు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలి. అదే విధంగా అంగన్ వాడీ కేంద్రాలకు సంబంధించి స్వంత భవనాలు లేవు. అద్దె భవనాలలో చాలా మంది పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి స్వంత భవనాలు కట్టించడం కోసం ప్రయత్నం చేయాలి. అద్దెభవనాలలో ఉంటున్న వారిక అద్దె చెల్లించడం లేదు కాబట్టి ఈ అద్దె కూడా చెల్లించే విధంగా

ప్రయత్నం చేయాలి. అందులో పనిచేసే వర్కర్లకు, హెల్పర్లకు పండుగ అలవెన్స్ ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను. వర్కర్లకు, హెల్పర్లుకు సంబంధించి పెన్షన్ గ్రాట్యుయిటీ అమలు చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.
ఉ.10.40

ప్రతీ సంవత్సరం ఈ అంగన్‌వాడీ వర్కర్స్ అర్హులైనవారికి సూపర్‌వైజర్స్ పరీక్ష పెట్టవలసిన అవసరం ఉంది. అది కూడా నిర్వహించడం లేదు. ప్రతి సంవత్సరం నిర్వహించాలని కోరుతున్నాను. ఉత్తర్వు నెం: 7 రిలీజు చేయడం జరిగింది. రిలీజు చేసినా కానీ, అందులో స్థలాలు, రేషన్ కార్డులు ఉన్న ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో పని చేసే వారికి ఇళ్లు కట్టిస్తామన్నారు. ఉత్తర్వు నెం:7 రిలీజు చేశారు, కానీ అమలు కావడం లేదు. ఆ విషయంలో అమలుచేసేటట్లు ఈ కార్యక్రమం తీసుకోవాలి. దీనితోబాటు అంగన్‌వాడీ సెంటర్లలో ఉండే పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం జరిగింది. ఇప్పటి పిల్లలకు అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌కి సంబంధించి ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే గుర్తించి ముఖ్యంగా ఉ.9.30 నుండి మ.3.30 గంటల వరకూ పని చేయించుకుంటున్నారు. ఎండా కాలం, చలి కాలం, సెలవు ఏమీ లేదు. ప్రతీ గ్రామంలోనూ వారిచే చాకీరీ చేయించుకుంటారు. సర్పంచులు మొదలుకొని ఎం.ఎల్.ఏ., ఇతర అధికారులు ఎవరు వెళ్లినా అంగన్‌వాడీ వర్కర్స్ మీద పెత్తనాలు చెలాయిస్తున్నారు. కాబట్టి వీరికి సరైన వేతనాలు ఇవ్వడం లేదు. కేవలం రు.1,000 గౌరవ వేతనంగా ఇచ్చి సెలవు లేకుండా పని చేయించుకుంటున్నారు. మహిళలకు సంబంధించి వర్కర్స్‌కి, హెల్పర్స్‌కి గోవా వంటి రాష్ట్రాల్లో ప్రభుత్వం రు.4,000 నెలకు గుర్తించి ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా కాకుండా కనీసం రు.2,000 మినిమం ఇచ్చి మహిళలను గుర్తించి పని చేయించుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది.

جناب محمد معظم خان۔ محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کو یہ بتلانا چاہتاہوں کہ اسٹانڈنگ کونسل کے تقررات ہوئے ہیں اس میں ایک بھی مسلم ایڈوکیٹ کواسٹانڈنگ کونسل نہیں بنایا گیا۔ مثال کے طور پر ایڈمنسٹریٹیو ٹریبونل‘ سٹی سیول کورٹ‘ ہائی کورٹ اور کریمنل کورٹ میں جو G.P. بنائے گئے ہیں اسمیں ایک بھی مسلم ایڈوکیٹ کو G.P. نہیں بنایا گیا۔ ابھی 15/ فبروری 2007ء کو 52 Standing Counsel کے تقررات ہوئے اسمیں ایک بھی مسلم ایڈوکیٹ کوکسی بھی محکمہ کااسٹانڈنگ کونسل نہیں بنایا گیا۔ یہاں تک کہ جو مسلم منسٹرس ہیں اُن کے محکموں میں بھی ایک بھی مسلم G.P. نہیں ہے۔ جن محکموں میں ابھی حال ہی میں اسٹانڈنگ کونسل کے تقررات ہوئے جیسے A.P. Genco, A.P. State Agro Industries, A.P. Housing Board, A.P. Public Service Commission etc., میں ایک بھی مسلم ایڈوکیٹ کو اسٹانڈنگ کونسل نہیں بنایا گیا۔ پھر حکومت مسلمانوں کیساتھ ہمدردی کی بات کرتی ہے۔ کیایہ ہمدردی صرف زبانی ہے یا عملی بھی ہے؟ لہذا میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری مسلم وکلاء کو بھی گورنمنٹ پلیڈر‘ اسٹانڈنگ کونسل اور پی۔پی بنایا جائے۔

---

SRI AKBARUDDIN OWAISI : Not a single department has a Muslim Standing Counsel. Is it not sad state of affairs sir. Out of 52 departments, not even a single department has a Muslim Standing Counsel.

SRI KONATHALA RAMAKRISHNA : We will take care.

SRI AKBARUDDIN OWAISI : These orders should be withdrawn. I request that these orders should be withdrawn and new orders issued. Please give us at least 5% reservation.

MR. SPEAKER : Minorities demands are being moved.

SRI AKBARUDDIN OWAISI : I have already spoken on the Demands. These orders should be withdrawn.

SRI M.A. GAFFOOR (Kurnool) : Law Department has to take care.

MR. SPEAKER: Your request has been very forceful and it has been taken note of by the Government.

SRI AKBARUDDIN OWAISI :Out of 52 departments, not even a single muslim is there. The Government can at least give 5% reservation Speaker Sir.

SRI KONATHALA RAMAKRISHNA : We will take care.

MR. SPEAKER : He will also take good care.

శ్రీ కొణతల రామకృష్ణః సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్)ః ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలో మహిళలందరికి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. మహిళలు ఆర్థిక, రాజకీయ, సమాజ, సాంఘిక, విద్యా, వ్యాపార, వ్యవసాయ రంగాభివృద్ధికి అందరూ పాటుపడాలి. ప్రభుత్వం ఈ పథంలో పయనించాలి. జనాభాలో ఉన్న 51.9 శాతం మహిళల అబివృద్ధికి అందరూ కృషి చేయాలి. ప్రధానంగా ప్రజల పక్షంగా నిలబడి ప్రభుత్వ పధకాలను ప్రజలకు సమాచారాలను చేరవేసి సమాజంలోని అవినీతి అక్రమాలను అరికట్టి ముందంజలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులలో ఎక్కువ శాతం సరైన పారితోషికం అందడం లేదు. ఇతర అలవెన్సులు ఏమీ అందడం లేదు. సమాజ సేవలో జర్నలిస్టుల పాత్రను ప్రముఖంగా గుర్తించి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాలలోని జర్నలిస్టులకు ఉత్తర్వు నెంః 242, 243 ప్రకారంగా ఇళ్ల స్థలాలు కేటాయించడం సర్వత్రా హర్షణీయం. అయితే ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు ఇంతవరకూ అమలులోకి నోచుకోలేదు. ముఖ్యంగా మెదక్ జిల్లాలో ముఖ్యమంత్రిగారు పోయిన సంవత్సరం జూన్ 13న వచ్చినప్పుడు అందరూ కలిసి జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. వారి లేఖ 6268 సియంపి., 2006 ప్రకారంగా వారందరికి జారీ చేయమని అన్నా ఇప్పటివరకూ రాలేదు. ఈ విషయంలో జర్నలిస్టు సోదరులు సిసిఎల్ఏ., కార్యాలయంలో అధికారులను సంప్రదించగా, హైకోర్ట్‌లో స్టే ఉందని, ఏమీ చేయలేమని సమాధానం చెప్పారు. ముఖ్యంగా తమ ద్వారా సమాచార శాఖామాత్యులు సభలో ఉన్నారు కాబట్టి వారికి మనవిచేసేదేమంటే, హైకోర్ట్ స్టే ఇచ్చింది కేవలం హైదరాబాద్‌లో ఉన్న స్థలాలకు మాత్రమే. కానీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1104 మండల కేంద్రాలలో పని చేసే జర్నలిస్టులకు సంబంధించి స్టే ఇవ్వలేదు. ఈ

విషయంలో మంత్రిగారు ఒక్కసారి నిర్ధారణ చేసుకొని జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చే దిశగా పయనించాలని కోరుతున్నాను.

శ్రీ అలీ షబ్బీర్ మహమ్మద్ః గౌరవ సభ్యులు చెప్పారు. స్టే కారణంగా ఇతర మండలాల్లో జర్నలిస్ట్ సోదరులకు హౌజింగ్ కన్‌స్ట్రక్షన్స్‌కిగాను అనుమతి ఇవ్వడం లేదన్నారు. అది వాస్తవం కాదు. చాలా చోట్ల చాలా జిల్లాల్లో, అవైలబుల్ ఉన్న చోట్లకానీ మార్కెట్ ధరకి తక్కువ ధర చేసి క్యాబినెట్ ఎన్నో సార్లు ఇవ్వడం జరిగింది. నా దృష్టికి వచ్చింది. గౌరవ సభ్యులతో మాట్లాడి ఆ మెదక్ జిల్లా అంశాన్ని సాల్వ్ చేస్తానని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః మెదక్ మరియు రాష్ట్ర వ్యాప్తంగా.

శ్రీ అలీ షబ్బీర్ మహమ్మద్ః అవును, అడిగారు, వారు చెప్పింది పరిశీలిస్తాను. ఎవరెవరు సభ్యులు ఉన్నారో ఆయా ప్రాంతాల వారు ఇస్తే పరిశీలిస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఈ రోజు ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు సంబంధించి రెండు, మూడు ప్రధాన విషయాలు తమదృష్టికి తీసుకువస్తాను. సభలో ఉన్న సహచర మహిళలు, శాసనసభ్యులు, మహిళా ఉద్యోగస్తులకు తమ ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికి మనందరి తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. మహిళలకు సంబంధించిన మౌలిక విషయాల మీద, ప్రభుత్వాలుకానీ సమాజంగానీ దృష్టి సారించవలసిన విషయం ఉంది. ఈ రోజు మహిళలను ఒక ఆట వస్తువుగా మనం చూస్తున్నాము. టి.విలో చూసినా, సినిమాల్లో చూసినా , హోర్డింగ్స్ చూసినా ఒక అంగడి బొమ్మగా చేసి అర్ధ నగ్న చిత్రాలతో ఏ విధంగా ప్రదర్శిస్తున్నారో ఈ విషయాన్ని మనం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. గతంలో సినిమాలు చూస్తే, చాలా పాత సినిమాల్లో ఏదో ఒక పాటలో మాత్రమే డాన్స్ చూపించేవారు. ఈ రోజు మొత్తం సినిమాలన్నీ ఒక డ్యాన్సర్‌ని పెట్టి , ఆ అమ్మాయితోనే డ్యాన్స్‌లు అన్నీ చేయిస్తున్నారు. మాస్ అట్రాక్షన్ కోసం చేస్తున్నారు. ఈ రోజు సినిమాలో ఉన్న అన్నీ పాటలు అదే విధంగా చేసి ఈ రోజు మొత్తం ఐటెమ్ సాంగ్స్ పెట్టడం జరుగుతోంది. ఈరోజు చూసినట్లయితే అసలు సంబంధం లేకుండా, ఒక సెల్ ఫోన్ మార్కెటింగ్ చేయాలంటే అర్ధనగ్న చిత్రము, పెస్టిసైడ్ మార్కెటింగ్‌కి మహిళ అర్ధనగ్న చిత్రమూ, మహిళలకు సంబంధించి అర్ధనగ్న చిత్రాలు చేస్తున్నారు. రోడ్ల మీద ఎక్కడ చూసినా హోర్డింగ్స్ ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయం తీసుకవాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. మహిళను అంగడిబొమ్మగా అర్ధనగ్న చిత్రాల హోర్డింగ్స్ చేస్తున్నారు. వాటికి యం.సి.హెచ్., వారు అనుమతి ఇస్తున్నారు. వాటిని ఆపవలసిన అవసరం ఉంది.

ఉ.10.50

ఈరోజు టి.వి. సీరియల్స్ చూసినట్లయితే అందులో ఎక్కువుగా మహిళల్ని విలన్లుగా చూపిస్తున్నారు. వీటిని చూసి అనేక మంది విడాకులు తీసుకునే విధంగా ప్రేరేపించబడుతున్నారు. ఇవి కుటుంబాల్లో కలహాల్ని రేపుతున్నాయి. కాబట్టి వీటి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ఆలోచించి, తగు చర్యలు తీసుకోవాలి. భారత సంస్కృతిలో వారి గౌరవం ఇనుమడింప చేయవలసిన అవసరం ఉందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు, మైనార్టీ తీరని అమ్మాయిల్ని పెద్ద ఎత్తున విదేశాలకు అమ్ముకుంటున్నారు. అరబ్

షేకులు మైనార్టీ తీరని అమ్మాయిల్ని పెళ్లిళ్లు చేసుకుని, సంవత్సరం, రెండు సంవత్సరాలు తర్వాత వదిలివేస్తున్నట్లుగా ప్రతి రోజూ పేపర్లో చూస్తున్నాము. పోలీసులు కేసులు పెడుతున్నారు. కాబట్టి ఈ విధమైన మహిళా సమస్యల మీద ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించి పటిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

జానారెడ్డిగారి నిర్లక్ష్య కారణంగా, రోశయ్యగారికి ఇబ్బంది కల్గుతోంది. ఎందుకంటే పెద్దఎత్తున అమ్మాయిల్ని వ్యభిచార గృహాలకు అమ్మేస్తున్నారు. తద్వారా వ్యభిచార గృహాల్లో ఉంటున్న వారికి ఏయిడ్స్ వ్యాధి సోకుతున్నది. ఆ వ్యాధిబారిన పడకుండా ఉండేందుకు గాను రోశయ్యగారు కోట్లాది రూపాయలు వెచ్చించవలసి వచ్చి, ఇబ్బంది పడుతున్నారు. ఇంతకు ముందే మిత్రులు చెప్పారు. వ్యభిచార గృహాల్ని నిర్వహించేవారికి, ఆ వృత్తిని ప్రోత్సహించే వారికి, అమ్మాయిల్ని అమ్మేవారికి ఉరిశిక్ష వేయాలి. అంతేకాకుండా, మహిళల సమస్యల గురించి పూర్తి స్థాయిలో చర్చించే విధంగా అవసరమయితే అసెంబ్లీలో ఒక రోజు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

ఇందాకే కొంత మంది మహిళా సభ్యురాళ్లు సభ నుండి సస్పెండ్ కాబడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆ సస్పెన్షన్‌ను రద్దు చేయవలసిందిగా కూడా ఈ సందర్భంగా తమర్ని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. పరిష్కారం కొరకు ప్రభుత్వం సీరియస్‌గా కృషి చేస్తుంది.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ) : అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలందరికీ నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. అయితే మనం ఈ విధంగా మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నప్పటికీ, వారి సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మా అన్నగారు, హోమ్ శాఖామాత్యులు అయిన జానారెడ్డిగారి పేరుతోనే, వారి నియోజకవర్గంలోనే ఉన్న కె.జె.రెడ్డి కాలనీకి చెందిన ఒక ఎస్టీ మహిళను ఒక బ్రోకర్ ముంబాయికి తీసుకుని వెళ్లి, కొన్నాళ్లు అక్కడ వేరే పనిలో ఉంచి, అక్కడ నుండి దుబాయికి పంపించాడు. అక్కడ ఆ అమ్మాయి అనేక అవమానాలకు గురవుతోంది. అక్కడ నుండి తనను ఇండియాకు రప్పించే విధంగా ప్రయత్నం చేయమని అనేక ఉత్తరాలు వ్రాసింది. ఇటీవలనే ఆమె పిల్లలు, తల్లి మన హోమ్ మినిస్టర్‌గారిని, ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పుకోవడం జరిగింది. కాని ఇంతవరకుఆ మహిళను ఇండియాకు రప్పించే విధంగా ప్రయత్నం జరగలేదు. కాబట్టి హోమ్ మినిస్టర్‌గారి స్వంత నియెజకవర్గం, వారి పేరు మీదే ఉన్న కాలనీకి చెందిన అమ్మాయి, వారే హోమ్ మినిస్టర్‌గా కూడా ఉన్నారు కాబట్టి, ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆ ఎస్టీ అమ్మాయిని తొందరగా ఇక్కడకు రప్పించే విధంగా ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక రెండవ విషయం. అసంఘటిత రంగంలో పురుషులతోపాటు సమానంగా మహిళలు పనిచేస్తున్నప్పటికీ, వేతనాల్ని మాత్రం సమాన స్థాయిలో ఇవ్వడం లేదు. పురుషులకు ఒక రకమైన వేతనం, మహిళలకు మరో రకమైన వేతనం ఇవ్వడం జరుగుతోంది. అంతేకాకుండా, ఈ రంగంలోని మహిళలు అనేక వేధింపులకు గురవుతున్నారు. కాబట్టి పురుషులతోపాటు సమానంగా స్త్రీలకు కూడా వేతనాలు ఇవ్వడానికి

ప్రభుత్వ యంత్రాంగం తగు చర్యలు తీసుకుని, వారిని ఆదుకోవలసిన అవసరం ఉన్నది. అంతేకాకుండా, వ్యవసాయ కార్మికులు కానివ్వండి, అంగన్‌వాడీ వర్కర్స్ కానివ్వండి, విద్యా వాలంటీర్లుగా పనిచేస్తున్న వారు కానివ్వండి, మధ్యాహ్న భోజనం పథకం కింద వండి పెడుతున్న మహిళలు కానివ్వండి, వీరంతా అనేక ఇబ్బందుకు గురవుతున్నారు. వారి సమస్యల్ని అనేకమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. వీరి సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు ఒక ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, కె.జె.రెడ్డి కాలనీకి చెందిన అమ్మాయి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తాము.

డా.కె. నగేష్ (ఆలేరు) : అధ్యక్షా, ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. జనాభాలో సగం ఉన్న మహిళలకు సరైన గౌరవం దక్కాలంటే, అక్షరాస్యతలో వారిని భాగస్వాములు చేయాలి. ఎందుకంటే వారికి చదువు లేకపోవడం వల్ల తమ పిల్లల్ని కూడా చదివించుకోలేకపోతున్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న వారు కూడా మహిళే కాబట్టి, వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. మనకు సి.ఇ.సి.లు ఉన్నాయి. అయితే అందులో పనిచేసే వారికి చెల్లించే రూ. 600 లు కూడా ఇవ్వని పరిస్థితి ఉంది. కాబట్టి, సి.ఇ.సి. లకు ఎక్కువ డబ్బులు కేటాయించి, అధిక సంఖ్యలో మహిళల్ని అక్షరాస్యుల్ని చేసినట్లయితే సమాజం అభివృద్ధి చెందుతుంది. మా నల్గొండ జిల్లాలో కొంత మంది లంబాడీ మహిళలు, ఆకలి బాధల్ని తట్టుకోలేక తమ పిల్లల్ని అమ్ముకునే పరిస్థితి ఉంది. అటువంటి వారిని కూడా అక్షరాస్యులుగా చేసినట్లయితే వారికి ఎక్కువ న్యాయం చేసిన వాళ్లమవుతాము. వారు ఇంకా ప్రకృతిని ఆస్వాదిస్తున్నారే తప్ప, ప్రపంచం చూసి నేర్చుకునే పరిస్థితిలో లేరు.

మండల లేదా నియోజకవర్గ కేంద్రంలో మహిళలకు ప్రత్యేకంగా ఒక జూనియర్ కళాశాల, ప్రతి నియోజకవర్గ కేంద్రంలో రెండు డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటే తప్ప, వారు అక్షరాస్యతను పెంపొందించే కార్యక్రమంలో కాని, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాని భాగస్వాములు కాలేరని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. తెలంగాణ ప్రాంతంలో మహిళా కాలేజీల సంఖ్య తక్కువగా ఉంది. కాబట్ట మహిళా శాసనసభ్యులందరూ ముఖ్యమంత్రిగారి మీద ఒత్తిడి తీసుకుని రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కేవలం అక్షరాస్యతను పెంపొదించడంతో సరిపోదు. అందులో టెక్నికల్ కోర్సులకు కూడా అవకాశం కల్పించాలి. ఎందుకంటే ఈనాడు మహిళలు కూడా స్పేస్‌కు వెళ్లుతున్నారు. మొన్న భద్రాచలంలో వరదలు వస్తే, చెట్లు ఎక్కి కూర్చొన్నారు. మనుష్యుల్ని చూస్తే వారు ఇంకా భయపడుతూనే ఉన్నారు.....

మిస్టర్ స్పీకర్ : చెప్పారు కూర్చోండి.

శ్రీమతి పి. సబితా రెడ్డి : సార్, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిణి దృష్టికి తీసుకుని వెళ్లతాను.

శ్రీమతి బి. సత్యవతి(ఆముదాలవలస) : అధ్యక్షా, ధన్యవాదాలు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మమ్మల్ని గుర్తించి, జీరో అవర్‌లో మాకు అవకాశం ఇచ్చినందుకు మీకు, మా సహచర

శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. అదే సందర్భంగా, నా తోటి సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఆముదాలవలస నియోజకవర్గంలో రెవిన్యూ డిపార్టుమెంట్‌కు సంబంధించినటువంటి రికార్డ్సు లేవు. ఈ విషయమై అనేకసార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. కాని ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. దీన్ని అలుసుగా తీసుకుని, కింది స్థాయి రెవిన్యూ శాఖాధికారులు ఆముదాల వలస నియోజకవర్గంలోనూ, ముఖ్యంగా ఆముదాలవలస మున్సిపాల్టీ పరిధిలో చెరువుల్లో, చెరువు గట్ల మీద, ఆఖరికి బస్ స్టాండులో కూడా అనాథరైజ్డ్‌గా పట్టాలు ఇచ్చి, డెవలప్‌మెంట్‌ను అడ్డుకుంటున్నారు.

ఉ.11.00

ఇది తెలిసి, మునిసిపల్ అధికారులు చర్య తీసుకోబోతే పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు స్టే తీసుకు రావడం మూలంగా డెవలప్‌మెంట్ ఆగిపోతోంది. ఈ విషయంలో గత 7 సంవత్సరాలుగా నేను పోరాడుతున్నాను. ఒక మునిస్పల్ ఛైర్‌పర్సన్‌గా, 3 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్నాను. డెవలప్‌మెంటు లేక ఆగిపోతోంది. ఇప్పటికైనా స్పందించి, ఈ అనాథరైజ్డ్ పట్టాలను రద్దు చేసి మునిసిపల్ స్థలాలను మునిసిపాలిటీలకు అప్పగించాలని కోరుతున్నాను.

ఇప్పుడు నగేష్ గారు చెప్పినట్లు, స్త్రీ లలో అక్షరాస్యత పెంచాలన్నారు. పెంచితే మాత్రం అవకాశాలు ఎక్కడ? ఉపయోగం ఏమిటి? దానిని ఉపయోగించుకుంటున్న స్త్రీలను, అధికారంలో ఉన్న మహిళా ప్రతినిధులను ఏ సమస్య అయితే ప్రభుత్వ దృష్టికి తెస్తున్నారో వాటిని పరిష్కరించి, ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ముందుకు వస్తే మహిళలకు ఉత్సాహం కలిగి, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే అవకాశం ఉంటుందని, ఈ జీరో అవర్‌లో అడిగిన దానిని జీరో చేయకుండా ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్య తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : నోట్ చేసుకున్నాను. తప్పకుండా ఈ సమస్య పరిష్కరిస్తాం అధ్యక్షా.

శ్రీమతి పి. రాజేశ్వరీ దేవి (నగరం) : అధ్యక్షా, ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీరు మా మహిళల మీద గౌరవంతో నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పుకుంటూ, నా నియోజక వర్గంలో మామిడికుదురు గ్రామంలో 3 సంవత్సరాల నుంచి ఒక జూనియర్ కాలేజీ ఉంది. దానిని గురించి చాలాసార్లు మంత్రులకు కూడా లెటర్ ఇవ్వడం జరిగింది. ఆ కాలేజీకి స్వంత స్థలం గాని, స్వంత భవనం గాని లేవు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే అది నడుస్తోంది. ఆ భవనం కూడా శిథిలావస్థలో ఉంది. వర్షం వస్తే మహిళా విద్యార్థినులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆ భవనంలో నీళ్లుపడి నానా అవస్థలూ పడుతున్నారు. మంత్రి గారిని కోరేది, దానికి దాతలు ఎడ్యుకేషన్ పర్పస్‌కు సంబంధించి ఇచ్చిన స్థలం చాలా ఉంది. నేను కోరేది ఈ కాలేజీకి సొంత భవనాన్ని కట్టించి విద్యార్థులను ఆదుకోవలసిందని కోరుతున్నాను. గౌ. ముఖ్యమంత్రి గారు మహిళల పట్ల అభిమానం గౌరవం కలిగిన వారు. ఆ అభిమానంతో, గౌరవంతో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు 33 శాతం రిజర్వేషను కల్పించి, చట్ట సభలలో మరిన్ని

అవకాశాలు కల్పించాలని, అప్పుడే మహిళలకు నిజమైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు, గౌ. ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి జె. గీతారెడ్డి : అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. వారు చెప్పిన విషయం ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మహిళ లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నాకీ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ హౌసులో పార్టీలకు అతీతంగా నాయకులు అందరూ కూడా మహిళలకు గౌరవం ఇస్తున్నారు. దానికి నిజంగా మా అందరకూ సంతోషంగా ఉంది.

అయితే ఇంకొక విషయం చెప్పాలి. పత్రికలలో వచ్చిన ప్రతి ఇష్యూని పెద్దగా చేయడం వల్ల, ఈ అసెంబ్లీ అంటే పబ్లిక్‌లో హేళనగా మాట్లాడుకుంటున్నారు. దయచేసి, నాయకులందరూ కోఆపరేట్ చేసి, ఈ అసెంబ్లీ సమయం వృధా కాకుండా మన విలువలను కాపాడాలని, దానిని గుర్తించి ప్రయత్నం చేస్తారని, మా మహిళలందరి తరపున కోరుకుంటున్నాను.

నా అసెంబ్లీ నియోజకవర్గంలో జర్దోసి అనే వర్కు నిమిత్తం డి.ఆర్.డి.ఎ. ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇందుకు మహిళలు ముందుకు వచ్చారు. మహిళలు స్వయంకృషితో ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని ట్రైనింగ్ సెంటర్లో నేర్చుకుంటున్నారు. ఈ ట్రెయినింగ్ ద్వారా ట్రెయినింగ్ సెంటర్ పెట్టుకుందామని అనుకునే సమయానికి ట్రెయినింగ్ సెంటర్ టైము అయిపోయిందని, క్లోజ్ చేశారు. గౌరవ మంత్రి గారిని కోరేది, ట్రెయినింగ్ సెంటర్స్‌ను ఇంకా ఎక్కువ పెట్టాలని, మహిళలు స్వయంకృషితో పైకి వచ్చే అవకాశం కల్పించండి అని గౌరవ మంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మహిళా దినోత్సవ శుభ సందర్భంగా సోదరీమణి చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వారికి శుభాకాంక్షలు. వారు కోరిన కోరికను తీర్చవలసిన బాధ్యత మా మీద ఉంది. సరైన సందర్భంలో చర్య తీసుకుంటాము. నోట్ చేసుకున్నాము.

శ్రీమతి కె. సుజాతమ్మ (డోన్) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి, సభ్యులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అన్ని రంగాలలో మహిళలు రాణించడంతో సాటి మహిళగా, ఆకాశంలో సగం అన్నట్లుగా, సామాజిక, ఆర్థిక రంగాలలో ప్రధాన పాత్ర పోషించడం గర్వించదగ్గ విషయం. మహిళాభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పీట వేయాలని ఆశిస్తున్నాను. చరిత్రలో వీరోచిత కార్యాలలో పాల్గొన్నవారిని స్ఫూర్తిగా తీసుకుని, మేము సైతం మహిళల కోసం అన్నట్లు ప్రతి ఒక్కరూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందడుగు వేయాలని కోరుతున్నాను. చరిత్రలో రాణి రుద్రమ దేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, సతీ సహగమునాన్ని రూపుమాపిన రాజారామమోహనరాయ్, టంగుటూరి ప్రకాశం పంతులు, వితంతు వివాహాలను వ్యతిరేకించి, మహిళలు చదువుకోవాలని, పాఠశాలలుండాలని,

సాంఘిక దురాచారాలను రూపు మాపాలని మహానుభావులు ఎవరైతే కృషి చేశారో వారిని తలచుకోవలసిన అవసరం ఎంతో ఉంది. అదే విధంగా ఈనాడు చరిత్రలో శ్రీమతి ఇందిరాగాంధీ, సోనియా గాంధీ, మదర్ థెరిసా వంటి మహిళలను ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళా ఒక చైతన్య దీపమై వెలుగురేఖ వైపు పయనించే సమయం రావాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె.ఎం. గొమాంగో (కొత్తూరు) : అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌ. ముఖ్యమంత్రి గారికి, స్పీకరు గారికి, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ రోజు కొత్తూరు నియోజకవర్గంలో సీతంపేట మండలం గిరిజన నియోజకవర్గం 55 శాతం ఉంది. గిరిజన మండలంలో అనారోగ్యం కలిగితే బయటి హాస్పిటల్‌కు వెళ్లాలంటే, రోడ్డు సౌకర్యం లేక చాలా మంది చనిపోతున్నారు. దానిని గురించి దృష్టి పెట్టి ముఖ్యమంత్రి గారు, దీనికి సంబంధించిన మంత్రి గారు రోడ్డు సౌకర్యం కల్పిస్తే వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటాము.

గిరిజన గ్రామాలలో 55 వేల మంది జనాభా ఉనారు. వారు వివిధ రకాల పంటలు పండిస్తున్నారు. వారికి గిట్టుబాటు ధర రావడం కష్టంగా ఉంది. దీనికి కారణం కూడా రోడ్డు సౌకర్యం లేకపోవడమే. అందువల్ల గిరిజనులు కష్టనష్టాలకు గురవుతున్నారు. కాబట్టి వారికి మార్కెట్ గిట్టుబాటు ధర కల్పించి, రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.
ఉ.11.10

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. రోడ్డు విషయం కూడా తప్పక పరిశీలిస్తాము. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలందరికీ నా హృదయపూర్వక శాభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి (నర్సాపూర్): అధ్యక్షా, ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సభ ద్వారా రాష్ట్ర మహిళలందరికీ నా శుభాకాకంక్షలు తెలియజేస్తున్నాను. నేను మాట్లాడే అంశం రాష్ట్రంలోని మహిళలకు సంబంధించిన అంశం. ఇది మన గ్రామీణాభివృద్ధి మంత్రి గారికి సంబంధించిన అంశం. ఒక కుటుంబంలోని యజమాని చనిపోతే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే మంచి ఆలోచనతో ప్రభుత్వం అయిదు వేల రూపాయలు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం కింద ఇవ్వడం జరుగుతుంది. దాదాపు రెండు సంవత్సరాల నుండి దీనికి కేటాయిస్తున్న నిధులు చాలా తక్కువగా ఉండడం వల్ల ఒక్కొక్క మండలంలో వంద కేసుల వరకూ పెండింగ్‌లో ఉన్నాయి. కుటుంబంలోని యజమాని అనారోగ్య కారణాల వల్ల లేదా ఇతర కారణాల వల్ల చనిపోతే ఆ కుటుంబం రోడ్డు పాలు కాకుండా అయిదు వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ఈ కేసులన్నీ పెండింగ్‌లో ఉండడం వల్ల చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారు. అత్యధిక శాతం నిధులు ఈ స్కీమ్‌కి కేటాయించి రాష్ట్ర మహిళాలను ఆదుకోవలసిందిగా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేషనల్ బెనిఫిట్ స్కీమ్ క్రింద డబ్బులు ఇస్తున్నారు,అదే సమయంలో ఆ కుటుంబాలు రోడ్డున పడకుండా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతోబాటు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా లేదా డి.ఆర్.డి.ఎ లేదా ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా వారికి లోన్లు ఇప్పించి చిన్న కిరాణా స్టోర్స్ కాని, బ్యాంగిల్ స్టోర్స్ కాని లేదా డెయిరీ యూనిట్స్‌కి సంబంధించి బర్రెలు గాని ఇప్పిస్తే ఆ కుటుంబాలను ఆదుకున్న వాళ్లమవుతాము. ఈ ప్రభుత్వం మహిళాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుంది కాబట్టి అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సందర్భంగా మంత్రి గారు సరైన హామి ఇవ్వాలని, గట్టిగా ఈ కార్యక్రమం చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, సోదరీమణి లేవనెత్తిన అంశాలన్నిటినీ నోట్ చేసుకోవడం జరిగింది. అదృష్టవశాత్తు మహిళలకు సంబంధించిన అంశాలన్నీ నా దగ్గరే ఉన్నాయి. నాకు కూడా చాలా ఆనందంగా ఉంది. చాలా మంది అడిగిన అంశాలు నాకు సంబంధించినవే. వాటిపై తప్పకుండా పోజిటీవ్‌గా స్పందించి, వారు అడుగుతున్న కోరికలను నెరవేర్చే ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు): అధ్యక్షా, ఈ రోజు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ లోకంలో సగ భాగం అయినటువంటి మహిళాలోకానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సార్, ఈరోజు మహిళాదినోత్సవం సందర్భంగా వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. వాళ్ల సాధికారతకు సంబంధించిన విషయాన్ని నేను ప్రస్తావనకు తీసుకొస్తున్నాను. మనం నిజంగానే ప్రభుత్వంలో మహి ళల సాధికారత కోసం ఆలోఆలోచించాలి. ఈరోజు మహిళాలపైన జరుగుతున్నటువంటి హింసలను మనం గమనంలో ఉంచుకోవాలి. ఇంతకు ముందు వరకట్న నిషేధ చట్టాన్ని తీసుకొచ్చాము. దానిని అమలు చేసిన పాపాన పోలేదు. ఏ ప్రభుత్వం దానిని అమలు చేసినట్లు కనపడలేదు. రీసెంట్‌గా గృహ హింసకు సంబంధించిన చట్టం చేశారు. ఇటువంటి చట్టాలు చెయ్యడం, చాప కింద పెట్టడం కాకుండా వాళ్ల మీద సరైన ఆదరణ, అభిమానం కలిగి ఉండాలని మనవి చేస్తున్నాను. వాళ్లను ఆదుకోవడం కోసం ప్రభుత్వాలు ఆర్థికవనరులు కల్పించవలసిన అవసరం ఉంది. వరకట్నాలు పెరిగిపోతున్నాయి, మహిళలపై హింసలు ఎక్కువయ్యాయి, చాలా మంది ఆత్మహత్యలకు పాల్పడిన పరిస్థితిని మనం చూస్తున్నాము. కాబట్టి మహిళలకు ఆర్థికపరమైన వసతులు మనం కల్పించాలి. మనం గృహ హింస చట్టాన్ని తీసుకొచ్చాము. మన సభలో ఉన్నటువంటి మహిళాలే కాకుండా, ఉద్యోగాలు చేస్తున్నటువంటి మహిళాలు, ఉన్నత విద్యను అభ్యసించిన మహిళలు కూడా గృహహింసకు గురవుతున్నారనే విషయాలు మనకు కనబడుతున్నాయి. వందలో తొంభై శాతం మహిళలు వెనుకబాటుతనంతో, అట్టడుగున, అణగారిన పరిస్థితిలో ఉన్నారు. వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇంటి విషయంలో, వ్యవసాయ విషయంలో కూడా వాళ్లదే అధిక శాతం పని ఉంది. మగవాళ్లు కేవలం పొద్దున వరకే పనిచేసి సాయంత్రం రెస్ట్ తీసుకుంటారు. మగవాళ్లతోపాటు మహిళలు పొద్దున పనిచేస్తారు, సాయంత్రం మళ్లీ వాళ్లకు పని ఉంటుంది. మాదకద్రవ్యాల విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నటు అనిపిస్తుంది. మద్యం తయారీ విషయానికి వస్తే మన ప్రభుత్వం ఆర్థికంగా లాభపడాలని చూస్తుంది. మహిళలకు చాలా ఇబ్బందులు ఉన్నాయి. దీనికి సంబంధించి ఆలోచన చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. మహిళల మీద అభిమానం ఉంటే వారి సాధికారత కోసం ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో మద్యం లేకపోతే తప్పకుండా సాధికారత వస్తుంది. మహిళలకు ఆర్థిక వనరులు కల్పించి వాళ్లను ఆదుకోవాలి. మన రాష్ట్రంలో మద్యం లేకుండా చేస్తే వాళ్లకు మేలు చేసిన వాళ్లమవుతాము. ఆ కుటుంబాలను ఆదుకున్న వాళ్లమవుతాము. ఈ చట్టాలను అమలుపరచకపోవడానికి కారణం ఏమిటని ప్రభుత్వం ఆలోచించిందా అంటే ఏమీ లేదు. చాలా దుర్భరమైన పరిస్థితి ఉంది. ఈ విషయంలో విచారం వ్యక్తం చేస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.20

MR. SPEAKER: There are various issues and you can sum up them and say.

డాక్టర్ జె. గీతారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు గుమ్మడి నర్సయ్య గారు చాలా విషయాలు చెప్పారు. మహిళలు పడుతున్న పాట్లు , కుటుంబంలో, సమాజంలో మహిళల పాత్ర వారు గ్రహించి, మహిళలు ఎంత ముఖ్యమైన పాత్రను వహిస్తున్నారో చెప్పారు. మహిళలు కుటుంబంలో మగవారితో సమానంగా పనిచేస్తూ , పొలం పనులు చేయడమే కాకుండా మరలా ఇంట్లో పనిచేసి, కుటుంబంలోని మగవారికి చెడు అలవాట్లు వుంటే వారు పెట్టే హింసలకు గురియగుచున్నారు. మహిళలను రక్షించే వుద్దేశంతోనే గృహహింస నిరోధక చట్టం వచ్చింది. మహిళల సాధికారతలో పురుషుల భాగస్వామ్యం కూడా వుంది. మహిళా సాధికారత కొరకు మేము పోరాడుతున్నాము. మహిళలను పురుషులు కూడా గౌరవించి సరిసమాన హక్కులను చట్టపరంగానే కాకుండా ఇంట్లో కూడా యివ్వాలి. ప్రతి పురుషుడు తన భార్యకు తనతో సరిసమానమైన హక్కులను యిచ్చి గౌరవిస్తే చట్టాలకు సార్ధకత వస్తుంది. గౌరవసభ్యులు చెప్పిన విషయాలను గౌరవిస్తున్నాను. తప్పకుండా చట్టసభలో మహిళల కొరకు మా పార్టీ పోరాడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య: అధ్యక్షా, ఒక్క చిన్న విషయం .

SRI N. KIRAN KUMAR REDDY (Vyalpadu): Sir, I have got one submission to make.

MR. SPEAKER: Kiran Kumar Reddy garu, what is the submission that you want to make?

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, ప్రతిరోజు టి.వి ఛానల్స్‌లో, ఇంటర్‌నెట్‌లో వెబ్‌సైట్ ద్వారా ఒక ప్రశ్న అడిగి ప్రజల నుండి సమాధానం తీసుకుంటూ వుంటారు. అటువంటి ప్రశ్న శాసనసభ సమావేశాలను గురించి అడిగారు. గత కొద్ది రోజులుగా శాసనసభ సజావుగా సాగకపోవడానికి కారణం ఏమిటి? దానికి ఆన్సర్ రాబట్టడం కోసం 1. అధికార పక్షం తీరు, 2. విపక్షం తీరు, 3. స్పీకర్ తీరు, వీటిలో ఒకటి పేర్కొనవలసిందిగా కోరారు. దీనికి సంబంధించి పర్సెంటేజ్ చెప్పవలసిన అవసరం వుంది. అధికార పక్షం తీరు అని 7 శాతం మంది, విపక్షాల తీరు అని 92 శాతం మంది, స్పీకర్ తీరు అని 1 శాతం మంది పేర్కొన్నారు.

( ఇంటరప్షన్స్ )

ఈనాడు నెట్‌లో పోలింగ్ వచ్చింది. అసెంబ్లీని సజావుగా నడపడానికి మనం చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

MR. SPEAKER: We will all try to put in efforts and we will improve. Now, Tea break for ten minutes.

(The House then adjourned at 11.22 A.M for Tea break.)

( సభ ఉదయం 11.33 గంటలకు తిరిగి సమావేశమైనది )

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

---

MR.SPEAKER: Now we will take up first 304. We will take up 74s tomorrow. We will try to finish the 304 within half an hour's time.

Both the calling attention matters under rule 74 are postponed to tomorrow.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## స్వయం సహాయక బృందాలకు (డ్వాక్రా బృందము) పావలా వడ్డీపై
## రుణాలను మంజూరు చేయుట గురించి

శ్రీమతి పి.సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, పావలా వడ్డీకే రుణాలను అందించే అంశంపై జరిగే చర్చలో నాకు అవకాశం కల్పించినందుకు మొట్టమొదటగా తమకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మరొకసారి ఈ సభ ద్వారా రాష్ట్ర మహిళలందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలను తెలుపుకుంటున్నాను. దేశ జనాభాలో సగ భాగంగా వున్న మహిళలకు అవకాశాలను కూడా అదే దామాషాలో కల్పించాలనే ఉద్దేశ్యంతో, ఆ దిశగా 2007-08 సంవత్సరపు బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి పెద్దఎత్తున నిధులను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా మన దేశ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ గారికి, ఆర్థిక మంత్రి శ్రీ పి.చిదంబరం గారికీ, ఒక మహిళగా అందరు మహిళల కళ్లలో ఆనందం చూడాలనే ఆలోచనతో, ఆ దిశగా నిధులను ఎక్కువగా కేటాయించేందుకు కృషి చేసిన మన యు.పి.ఎ. ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారికి, మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారికీ, ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కె.రోశయ్య గారికీ, ఈ శాసన సభలో మహిళా శాసన సభ్యురాలిగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే డ్వాక్రా సంఘాలలోని మహిళలందరికీ పావలా వడ్డీకే రుణ సౌకర్యం కల్పిస్తామని చెప్పిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో పొందుపరచి, అధికారంలోకి రాగానే ఆంధ్ర రాష్ట్ర మహిళలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పావలా వడ్డీకే రుణ సౌకర్యం కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుంది. రాష్ట్ర మహిళలందరి తరపునా మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ప్రతి మహిళకూ ఒక బర్రెనో, గొర్రెనో ఇచ్చి, వాటి ద్వారా వారు ఆర్థిక పరిపుష్టి సాధించాలనేది మన ముఖ్యమంత్రి గారి ఆశయం. ఆ విధంగా మహిళాభివృద్ధికి, మహిళా సాధికారితకు వారు చేస్తున్న కృషికి ఈ బడ్జెట్‌లో మహిళలకు కేటాయిస్తున్న అత్యధిక శాతం నిధులు, పావలా వడ్డీకే రుణ సౌకర్యం నిదర్శనాలు. మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి ఆలోచన ఎట్లా వుందంటే,

" పేద మహిళలే మీ దేవుళ్లు, కళకళ లాడాలని వారి లోగిళ్లు,
తొక్కుతోంది రాజశేఖరన్నా మీ మనసు పరవళ్లు,
తీర్చగలరు మీరే అక్కాచెల్లెళ్ల కన్నీళ్లు "

ఆ విధంగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల సమస్యలపైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తూ వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతోంది. గత తెలుగుదేశం ఆపద్ధర్మ ప్రభుత్వ హయాంలో ఒక ప్రకటన చేసింది. అదేమిటంటే, డ్వాక్రా సంఘాలలో వున్న మహిళలు బాంకుల నుంచి తీసుకున్న అప్పులను వడ్డీతో సహా తీర్చినట్లయితే 50 శాతం రాయితీ ఇస్తామని చెప్పడం జరిగింది. అప్పుడు ఈ రాష్ట్ర ప్రజలు తీవ్రమైన కరువు కాటకాలతో ఇబ్బంది పడుతున్నారు, ఎటువంటి పరిస్థితులలో గ్రామీణ మహిళలకు ఈ విధంగా కాస్తో, కూస్తో ఇచ్చే రాయితీలు ఊరట కలిగించవు కాబట్టి, తాము అధికారంలోకి వస్తే, నామమాత్రపు వడ్డీకే, అంటే పావలా వడ్డీకే రుణ సౌకర్యం కల్పిస్తామని ఆనాడు సి.ఎల్.పి. లీడర్‌గా వున్న వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ప్రకటించడం జరిగింది.

తెలుగుదేశం ప్రభుత్వం చేసిన జిమ్మిక్కులకు ప్రతిసారీ మోసపోయిన మహిళలు విసిగిపోయి ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే తమకు న్యాయం చేస్తుంది, తమ సమస్యలను తీర్చగలుగుతుందనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ఇటు వైపు కూర్చున్న వారిని అటు వైపు కూర్చోబెట్టి, అటువైపు వున్న వారిని ఇటువైపు కూర్చోబెట్టడం జరిగింది. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అంటే ఆ ఘనత ఈ రాష్ట్ర మహిళలకే దక్కుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత మానిఫెస్టోలో పొందు పరచిన అంశాన్ని నిజం చేస్తూ, సెప్టెంబరు 25, 2004 న ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసి పావలా వడ్డీకే రుణ సౌకర్యం కల్పించడం జరిగింది.

పేద రైతులకు, ముఖ్యంగా ఆత్మహత్యలు చేసుకున్న వారికీ, ప్రయోజనం చేకూరేలాగ, చక్ర వడ్డీల బారి నుంచి రైతులను బంధ విముక్తులను చేయడానికి మన రాష్ట్ర ప్రభుత్వం పావలా వడ్డీకే రుణ సౌకర్యం కల్పించాలని భావించడం జరిగింది. అప్పటి నుంచి, అంటే దాదాపు 3 సంవత్సరాల నుంచి మన రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉద్యమం లాగ ఈ కార్యక్రమాన్ని చేపడుతూ వస్తున్నది.
ఉ.11.40

డ్వాక్రా సంఘాలను స్థాపించింది కేంద్రప్రభుత్వంలో వున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా గర్వంగా తెలియజేస్తున్నాను. 1982– 83 సంవత్సరంలో దేశ ప్రధానిగా వున్న శ్రీ పి. వి. నరసింహారావుగారు ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో దారిద్ర్య రేఖకు దిగువన వున్న స్త్రీలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి వారు తమ ఆదాయం పెంచుకునే విధంగా చేసే

మంచి ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. మహిళలను గ్రూప్స్‌గా ఏర్పాటు చేసి సామాజికంగా స్త్రీలపై వున్న ఆంక్షలను ఛేదించిఆదాయ వనరులు పెంచే కార్యక్రమంతోబాటు శిశు సంరక్షణ, విద్య మరియు యితర అవకాశాలను పొందే ఆలోచనతో ఈ సంఘాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం స్త్రీలలో నూతనోత్తేజం నింపి పొదుపుకు కారణమైంది. ఈ పథకం ద్వారా 10, 15 మంది మహిళలను ఒక గ్రూప్‌గా ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఆయొక్క మహిళలలో చైతన్యం, ఆత్మవిశ్వాసం, ఐకమత్యం ఏర్పడతాయి. రాష్ట్ర జనాభాలోని 52 శాతం మంది పేద మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగి, తమ కాళ్లపై తాము నిలబడి తమ కుటుంబాలను ఆదుకునే విధంగా వారిని ముందుకు తీసుకురావడానికి చేసిన ప్రయత్నమే ఈయొక్క డ్వాక్రా సంఘాల ఏర్పాటు అని తెలియజేస్తున్నాను. ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ ఆలోచన ప్రకారం మహిళాభివృద్ధి అనేది కేవలం స్త్రీలకు సంబంధించిన అంశమే కాకుండా , స్త్రీ చదువు సమాజానికి వెలుగుగా చూడాలని, స్త్రీయొక్క ఆర్థిక స్వాతంత్ర్యం అనేది సమాజంలో పెను మార్పులకు కారణం అవుతుందని వారు భావించారు. వారి మాటలను ఆదర్శంగా తీసుకున్న మన ఆర్థికమంత్రి రోశయ్య గారు రాష్ట్ర బడ్జెట్‌లో మహిళా సంఘాలకు అందించే రుణసదుపాయం కోసం రు. 5000 కోట్లు కేటాయించారు. వీటన్నింటిని బట్టి చూస్తే మహిళాభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో, ఏరకంగా కట్టుబడి వుందో అర్థం అవుతోంది. పావలా వడ్డీకే రుణం అనే బృహత్తర కార్యక్రమాన్ని దేశ విదేశాలకు చెందిన వారు, గ్రామీణాభివృద్ధి కోసం, మహిళాభివృద్ధి కోసం పనిచేసే అధికారులు, స్వచ్ఛంద సంస్థల వారు ప్రశంసిస్తున్నారు. ఆ విధంగా మన రాష్ట్రాన్ని, రాష్ట్ర మహిళలను వారు ఆదర్శంగా తీసుకుంటున్నారు. ఈ పథకాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం పేరుతో పిలుస్తున్నారు. ఈ పథకం ద్వారా జూలై 1, 2004 తరువాత స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలపై బ్యాంకులు ఎంత వడ్డీ విధించినప్పటికీ లబ్దిదారులు 3 శాతం వడ్డీ మాత్రమే చెల్లిస్తున్నారు. మిగతా వడ్డీని రాష్ట్ర ప్రభుత్వం మహిళల తరఫున బ్యాంకులకు చెల్లిస్తూ, వారికి సబ్సిడీ అందజేయడం జరుగుతోంది. మొదట ఈ పథకం కొన్ని జాతీయ బ్యాంకులకు పరిమితమైనప్పటికీ తరువాత అన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు , సహకార బ్యాంకులకు విస్తరింపజేయడం జరిగింది. మహిళల యొక్క ఆర్థిక ఎదుగుదలకు పావలా వడ్డీ పథకం మైలురాయి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఎక్కువ శాతం మహిళలు, వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో పని చేస్తున్నారు. అనావృష్టి, కరువు కాటకాల వల్ల ఉపాధిని కోల్పోయే పక్షంలో కుటుంబాలకు కుటుంబాలే చిక్కు పరిస్థితులను ఎదుర్కొంటాయి. ఆ స్థితిలో స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల ద్వారా అంటే కూరగాయల ఉత్పత్తి, పూల ఉత్పత్తి, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం, డైరీ, పాల ఉత్పత్తులు మొదలైన వాటి ద్వారా సంపాదించిన సొమ్మును పొదుపు చేసి తమ కుటుంబాలను ఆదుకునే సందర్భాలు కోకొల్లలు. తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం తాము అధికారంలో వున్నన్ని నాళ్లు డ్వాక్రా మహిళలను మీటింగ్స్‌కు తీసుకువెళ్లి ప్రచారం చేసుకునే కార్యక్రమం చేశారు తప్ప వారి యిబ్బందులను తొలగించే ఆలోచన చేసిన పాపాన పోలేదు. ఎక్కడ ఏ మీటింగ్ జరిగినా డ్వాక్రా మహిళలందరినీ బస్సులలో తరలించేవారు. ఎప్పుడైనా మహిళలు విసిగిపోయి తాము మీటింగ్స్‌కు రాము అని, తమను మోసం చేశారని, రుణ సహాయం యిప్పించడం లేదని తిరగబడిన సందర్భాల్లో , మీరు అడిగిన సొమ్ము రుణంగా మీకు అందే అవకాశం లేదంటూ వారిని భయభ్రాంతులను చేసి, వారిని మీటింగ్స్‌కు రప్పించి తమ మీటింగ్స్‌ను సక్సెస్ చేసుకునేవారు. డ్రాక్రా గ్రూపులను తామే ఆదుకున్నామని , వారికి తగిన గుర్తింపును తామే తెచ్చామని వారు అంటున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎప్పుడు చూసినా డ్వాక్రా మహిళలు యంపిడివోల చుట్టూ , బ్యాంకుల చుట్టూ తిరిగేవారు. ఒక కుటుంబంలోని భార్యాభర్తల మధ్య తగాదాలు ఏర్పడిన సందర్భాలు కూడా వున్నాయి. రైతులకు బ్యాంకుల నుండి రుణం అందించడానికి కొన్ని అడ్డంకులు, ఆటంకాలు వుండేవి.

అటువంటి ఆటంకాలను ఆ ప్రభుత్వం తొలగించేది కాదు. డ్వాక్రా మహిళలు పైస, పైస బ్యాంకులో దాచుకుంటే , వారు తాము దాచుకున్న డబ్బును తీసుకోవడానికి వెడితే, ఆ కుటుంబ సభ్యులు వ్యక్తిగత లోన్ కాని, క్రాప్ లోన్ కాని, ఇంటి మీద లోన్ కాని తీసుకుంటే ఆ డబ్బును పట్టుకొని మరీ మిగతా డబ్బు వారికి యిచ్చేవారు. ఈనాడు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏమి అంటున్నారంటే ' డ్వాక్రా మహిళలను మేమే ఆదుకుంటున్నాము' అంటూ ఎక్కడబడితే అక్కడ ప్రసంగాలు చేస్తున్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ వారి మాటలు నమ్మి పావలా వడ్డీకి రుణ సహాయం కల్పిస్తారు అనుకుంటే , ఆ మాటలు మీరు నమ్మితే , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మీ డ్వాక్రా గ్రూప్స్ వుండవు. మీకు రుణ సదుపాయం వుండదు అని ఆరోజు వారు ప్రచారం చేశారు.డ్వాక్రా మహిళలు బ్యాంకుల నుండి లోన్స్ పొందడానికి వారికున్న సమస్యలు తొలగించే ప్రయత్నం వారు చేశారా అని అడుగుతున్నాను. వడ్డీలు కట్టలేని వారి బాధలను తొలగించే ప్రయత్నం చేశారా అని అడుగుతున్నాను. వారు ఆఫీసుల చుట్టు, బ్యాంకుల చుట్టు తిరుగుతున్నా, వారి సమస్యలను తీర్చడానికి ప్రయత్నించారా అని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వారిని అడుగుతున్నాను. అదే విధంగా వారు తయారు చేసిన వస్తువులను అమ్మే ప్రయత్నం చేశారా అని అడుగుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వంలో వారిని ఏ రకంగా ఆదుకునే ప్రయత్నం చేశారు? ఆర్థికంగా చితికిపోయిన డ్వాక్రా సంఘాల మహిళలను యింకా చితికిపోయే స్థితికి తీసుకుపోతూ వారిని ఆదుకున్నామని చెబుతున్నారు. వారు చేసే చిన్న చిన్న వస్తువులను గురించి నెట్‌లో పెట్టి అమ్మించే ప్రయత్నం చేశారు. ఇదే వారి సమస్య తీర్చే మార్గం అనుకుంటే పొరబాటు. అందుకే మహిళలందరూ వారికి తగిన గుణపాఠం చెప్పారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను . వారు మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా జన్మభూమి కర్యక్రమం కూడా పెట్టారు. దాదాపు 1 లక్షా 50 వేల మంది మహిళలకు వృద్ధాప్యపు పెన్షన్స్, వితంతు పెన్షన్స్ యిస్తామని హామీ యిచ్చారు. మహిళల పేర్ల మీద రేషన్ షాపులు యిస్తామని చెప్పారు. 3 లక్షల మంది మహిళలతో 20 వేల కొత్త గ్రూప్స్ పెడతామని కూడా వారు చెప్పారు. కొత్తగా మహిళా బ్యాంకులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆడపిల్లలు పుడితే మామగా నేనున్నాను ఆదుకోవడానికి అని చెప్పారు. ఆడపిల్లలకు సైకిల్స్ యిచ్చి ఒక్క సంవత్సరంలోనే తుస్సుమనిపించారు. రెసిడెన్షియల్ స్కూల్స్, దాదాపు 20 వేలు కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 4 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు యిస్తామని వారు చెప్పారు. ఇవన్నీ కేవలం ప్రచారానికే తప్ప మహిళలను ఆదుకునే ఆలోచన వారిలో ఏ కోశానా లేదు. వారిలో ఏమాత్రం ఆ ఆలోచన వున్నా ఈరోజు వారికి ఈ పరిస్థితి వుండేది కాదు అని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ సమస్యలన్నింటిని మన ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర రెడ్డి గారు గుర్తించి బ్యాంకుల నుండి ఎటువంటి యిబ్బంది లేకుండా , వారితో మాట్లాడి సక్రమంగా వారికి రుణాలు అందించడానికి చేసిన ప్రయత్నం నిజంగా హర్షించదగిందిగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గతంలో డ్వాక్రా గ్రూప్స్ పైస, పైస దాచుకున్న సొమ్ముకు బ్యాంకులు 3 శాతం వడ్డీ యిచ్చేవి. వారు బ్యాంకుల నుండి అప్పు తెచ్చుకుంటే 15, 16 శాతం వడ్డీ వసూలు చేసేవి. ఈనాడు కేవలం మూడు శాతం వడ్డీని మాత్రమే డ్వాక్రా సంఘాలు చెల్లిస్తున్నాయి. మిగతా ఆరు శాతమో, తొమ్మిది శాతమో వడ్డీని ప్రభుత్వం డ్వాక్రా సంఘాల తరఫున బ్యాంకులకు చెల్లిస్తోంది. జూలై1, 2004 తరువాత , ఒక డ్రాక్రా గ్రూప్ సక్రమంగా, సకాలంలో , నిర్ణీత సమయంలో అప్పు చెల్లించినట్లయితే పావలా వడ్డీ వారికి వర్తిస్తుంది. మొదట వారు రూపాయి వడ్డీకి అప్పు తీసుకున్నప్పటికీ, సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మిగిలిన వడ్డీని సబ్సిడీ రూపంగా వారి ఖాతాలో జమచేయడం జరుగుతుంది. దీన్ని చెక్ రూపంగా సభ్యులకే యివ్వడం జరుగుతుంది. ఈ విధంగా చేయడం వల్ల గ్రూప్స్ డిఫాల్ట్ కాకుండా సక్రమంగా నడవడానికి మంచి అవకాశం ఏర్పడుతుంది. అదే విధంగా పావలా వడ్డీకి , సబ్సిడీకి 2005-06 సంవత్సరంలో రు. 58 కోట్లు కేటాయించగా , 2006-07 సంవత్సరంలో రు.

75 వేలు కేటాయించడం జరిగింది. ఈ సబ్సిడీల ద్వారా సుమారు 5 లక్షల 33 వేల 880 మందికి లాభం చేకూర్చడం జరిగింది.

ఉ.11.50

ఈ సబ్సిడీని ఈ సంవత్సరం 2007-08లో రు.100 కోట్ల బడ్జట్‌తో నిధులు కేటాయించడం నిజంగా హర్షించదగ్గ విషయం. పావలా వడ్డీ సంవత్సరానికి ఒకసారి ఉంటే, ఈ సంవత్సరం నుండి 6 నెలలకు ఒక్కసారి అమలుచేస్తామని మంత్రిగారు చెప్పడం వల్ల నిజంగా వారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ పథకం ద్వారా ఆరున్నర లక్షల స్వయం సహాయక సంఘాలను 80 లక్షల మంది మహిళలకు ఉపయోగపడుతుంది గత సంవత్సరం 2006-07లో బ్యాంక్ లింకేజ్ క్రింద రు.2,204 కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం 2007-08లో రెట్టింపు చేస్తూ రు.5,000 కోట్లు బడ్జట్‌లో నిధులు కేటాయించడం చూస్తే, మహిళల ఆర్థిక స్వావలంభన కోసం ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని తెలుస్తోంది. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వం మహిళా సంఘాల కోసం బ్యాంక్ లింకేజ్ కోసం కేటాయిస్తే, తెలుగుదేశం ప్రభుత్వం అప్పుడు అధికారంలో ఉండి నిధులు పెద్ద ఎత్తున కేటాయించామని చెబుతున్నారు. ఒక్కసారి మనం ఆ లెక్కలు చూసినట్లయితే 2000-01లో కేవలం రు.143 కోట్లు వారు కేటాయించడం జరిగింది. 2001-02లో రు.197 కోటు, 2002-03లో రు.454 కోట్లు, ఆపద్ధర్మ ప్రభుత్వ హయాంలో 2003-04లో రు.753 కోట్లు కేటాయించి 2.31 లక్షల మంది ఉపయోగపడే విధంగా వారు కేటాయించారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ మూడు సంవత్సరాలు చూస్తే, 2004-05లో రు.1238 కోట్లు, 2005-06లో రు.2001 కోట్లు, 2006-07లో రు.3,005 కోట్లు కేటాయించాము. ఈ పథకం ద్వారా దాదాపు 3.50 లక్షల మందికి అవకాశం కల్పించాలనే ఆలోచనతో ఉన్నా రు.2,204 కోట్లు ఖర్చు చేస్తే 2.72 లక్షల గ్రూపులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఒక్కసారి వారి హయాంలో చూస్తే, ఒక్కో గ్రూప్‌కి సగటున రు.32,549 ఆర్థిక సహాయం అందిస్తే, ఈ రోజు దానిని మూడింతలు చేస్తూ ఒక్కో గ్రూప్‌కి రు.81,352 ఆర్థిక సహాయం అందించడం జరుగుతోంది. ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించినా, వారు నిధులు కేటాయించలేదంటే, కళ్లు ఉండి, లేని వారిగా ప్రవరిస్తున్నారు. ఈ పథకం ద్వారా దాదాపు ఒక్కో సభ్యురాలికి ఆ వార్షిక ఆదాయం రు.1500 నుండి రు.3,000 వరకూ పెరిగింది. బ్యాంకులలో కొన్ని కోట్లాది రూపాయల టర్నోవర్ ఈ సంఘాల ద్వారా జరుగుతోంది. ఇంతకుముందు డ్వాక్రా సంఘాలకు కేటాయింపు అవసరాల కోసం బ్యాంకుల నుండి అదికవడ్డీతో రుణ సదుపాయాలు తీసుకొని వారి అవసరాన్నిబట్టి బయట ప్రైవేట్ వడ్డీ వాపారస్తులవద్ద రు.5 వడ్డీరేటు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో తీసుకొన్న వడ్డీ తీర్చలేక ఉన్న కొద్దిపాటి ఆస్తులను అమ్ముకున్న సందర్భాలు ఉన్నాయి. అది తీర్చని పరిస్థితిలో కొంత మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వడ్డీ వ్యాపారులపై ఆధారపడవలసిన పరిస్థితి పూర్తిగా దూరమయింది. మహిళా సాధికారత కోసం ఈ రానున్న రెండు సంవత్సరాలు అన్ని బిపిఎల్ కుటుంబాలు స్వయం సహాయక గ్రూపులు తీసుకురావాలనే ఆలోచనతో వారు అందరికి రుణ సదుపాయం కల్పించాలనేదే ఈ ప్రభుత్వం ముందుకు వెళ్లడం నిజంగా హర్షించదగ్గ విషయం. గ్రూపుల్లో మహిళలను ఆదుకునే దిశగా సామాజిక పెట్టుబడి అంటే సిఐఎఫ్., నిధి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్‌సి., ఎస్‌టి, బిసి కుటుంబాలలోని మహిళలు వారి అవసరాలను తీర్చుకునే విధంగా సూక్ష్మ ప్రణాళిక ద్వారా వారి వ్యక్తిగత అవసరాలకు ఈ నిధులను వినియోగించడం జరుగుతోంది. వారి హయాంలో కన్నా ఈ రెండు సంవత్సరాలు దానిని రెట్టింపు చేయడం జరిగింది. 2004 మార్చ్ వరకూ రు.232 కోట్లు కేటాయిస్తే ఈ రోజు డిసెంబర్ 6వతేదీ వరకూ రు.506 కోట్లు కేటాయించడం జరిగింది. ఈపథకం ద్వారా రేషన్ షాప్‌లలో వారి కుటుంబ

అవసరాలకు తీసుకొన్న సరుకులకి సరిపడా డబ్బులు ఆహార భద్రతా కార్యక్రమం డ్వాక్రా సభ్యుల కోసం ప్రారంబించ డం జరిగింది. చాలా మంది మహిళలు రేషన్ షాప్ నుండి సరుకులు తెచ్చుకోలేని పరిస్థితిలో తమకు ప్రభుత్వం నుండి లభించే బియ్యం, చక్కెర, కిరోసిన్ అందని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారికి అందించడం జరుగుతోంది. ఈ డ్వాక్రా గ్రూపులలోని మహిళలు పదవ తరగతి చదువుకొని నిరుద్యోగులుగా ఉంటే వారికి డిఆర్‌డిఏ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతోంది . వికలాంగులను కూడా గ్రామాలలో ప్రత్యేకంగా సహాయసహకారాలు అందించడం జరుగుతోంది.ఒక్కో గ్రామంలో ఉన్న ఐదుగురు వికలాంగులను గ్రూప్‌గా ఫార్మ్ చేసి 'ఇందిరా క్రాంతి ' పథకం ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతోంది. మంత్రిగారు సమాధానంలో టోటల్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ కార్యక్రమాన్ని ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభించడం నిజంగా హర్షించదగ్గ విషయం. ప్రతీ బ్రాంచ్ బ్యాంక్ సర్వీస్ నుండి ఒక గ్రామాన్ని తీసుకొని ఆ గ్రామంలో ఈ పథకం అమలుచేస్తామని వారు చెప్పడం జరుగుతోంది. ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంస్థలు వారి కుటుంబ సభ్యుల ద్వారా , ఆరోగ్యం, విద్యా , ఇళ్ల నిర్మాణం, వివాహాల వంటి సామాజిక అవసరాలకు దీనిలో నిధులు కేటాయించడం జరుగుతుందని మంత్రిగారు చెప్పారు. ఒక గ్రూప్ ప్రారంభమయితే ఆరు నెలలు సక్రమంగా లావాదేవీలు బ్యా ంక్ నుండి సక్రమంగా నిర్వహించుకుంటే ఆ గ్రూప్‌కి ప్రభుత్వం నుండి రివాల్వింగ్ ఫండ్, లేదా మ్యాచింగ్ గ్రాంట్ రు.10,000 ఇచ్చేవారు. ఇప్పుడు ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు ఇచ్చే అవకాశాలను దృష్టిలో పెట్టుకొని చాలా మంది ఈ గ్రూపులలో చేరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో 5.11 లక్షల గ్రూపులుంటే, ఈ రోజు దాదాపు ఆరున్నర లక్షల గ్రూపులు కొత్తగా ఫార్మ్ అయ్యాయి. 80 లక్షల మంది సభ్యులు దీనిలో ఉన్నారు. వారికి రావలసిన రివాల్వింగ్ ఫండ్ చాలా తక్కువ అయింది. పోయిన మార్చ్ 2004 వరకూ ఈ ఫండ్ రు.194 కోట్లు ఉంటే, 2006 డిసెంబర్ నాటికి రు.69 కోట్లకు పడిపోయింది. మంత్రిగారిని తమద్వారా కోరేదేమంటే, ప్రభుత్వం నుండి నేరుగా గ్రూపులకు అందించే ఒకే ఒక్క కార్యక్రమం ఈ రివాల్వింగ్ ఫండ్ కాబట్టి గ్రూపులు అధికం అయ్యాయి కాబట్టి మహిళలకు కేటాయించిన నిధులను ఎక్కువ శాతం ఈ రివాల్వింగ్ ఫండ్ కేటాయించి కొత్తగా గ్రూప్‌లు ప్రారంభమయిన వారిని ఎంకరేజ్ చేయవలసిందిగా కోరుతున్నాను. డ్వాక్రా గ్రూప్‌లో మహిళల ఆరోగ్య భద్రత గురించి జనశ్రీ భీమా పథకం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం ద్వారా సభ్యురాలు భార్యాభర్తలకు కలిపి భీమా చేయిస్తే రు.110 లు, ఒక సభ్యురాలు చేయిస్తే రు.65 సంవత్సరానికి ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది. సాధారణ మరణం అయితే రు.35,000, యాక్సిడెంటల్ డెత్ అయితే రు.75,000, ఫిజికలీ హ్యాండిక్యాప్డ్ అయితే రు.37,500 ఆర్థిక సహాయం అందుతుంది.

మ.12.00

అలాగే తమ పిల్లలు 9,10, ఇంటర్ ఫస్ట్ మరియు సెకండ్ ఇయర్ చదువేటప్పుడు ప్రతి సంవత్సరం రూ.1200లు గా స్కాలర్‌షిప్ అందచేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. స్త్రీల ఆర్థిక ప్రగతి ద్వారానే సమాజిక రక్షణ, సమానత్వం సాధించగలరని సిద్ధాంతపరమైన లక్ష్యంతో స్త్రీలను ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకురావడం జరిగింది. స్త్రీ స్వయం శక్తి ఉద్యమాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ప్రారంభించడం జరిగింది. వంటింటికే పరిమితమైన, నిరక్షరాశ్యులైన లక్షల మంది మహిళలు తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోగలిగారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం జరుగుతోంది. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసి సమానమైన వేతనాలు పొందగల్గుతున్నారు. డ్రాక్రా సంఘాల్లోని మహిళలు మొక్కజొన్న, వేరశెనగ, కందులు, వేప ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నందుకు వారి కృషిని అభినందిస్తున్నాను. రైతులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి

రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర లభించేలా, దళారీ వ్యవస్థ నిర్మూలించి వారికి ప్రభుత్వం ప్రకటించిన సరైన మద్దతు ధర ప్రభుత్వం అందించడానికిచేసిన కృషిని అభినందిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వితంతువులకు రూ.200లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. స్త్రీ లకు సంబంధించి ఇళ్లు ఇచ్చినా కూడా మహిళల పేరున ఇవ్వడం జరిగింది. భూ పంపిణీ కార్యక్రమంలో భూమి, ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఇస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉద్యమంలా చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. సమాజంలో మార్పులు వస్తున్నాయి. విద్య, వైద్యం అక్షరాశ్యతలో అవకాశాలు అందిస్తూ, ప్రతి విషయంలో ప్రభుత్వానికి అండగా నిలిచి ఆశీర్వదిస్తున్నటువంటి డ్వాక్రా మహిళలకు ఇంకో సహాయం చేయాల్సి ఉంది. ఒకటి రివాల్వింగ్ ఫండ్, రెండు వారికి సబంధించిన మీటింగ్ ఏర్పాటు చేసుకోడానికి ప్రతి గ్రామంలో ఒక 'డ్వాక్రా బిల్డింగ్' మంజూరు చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రతి నెల వారు మీటింగ్ పెట్టుకోని సమీక్ష చేసుకోవాల్సి ఉంది. వారికి సంబంధించిన లావాదేవీలు చూసుకోడానికి, మీటింగ్స్ పెట్టుకోడానికి అది ఎంతో అవసరం. నేడు వారు చెట్ల క్రింద కూర్చొని మీటింగ్స్ పెట్టుకొంటున్న పరిస్థితి ఉంది. ఇందిరమ్మ గ్రామాల్లోనైనా ప్రతి గ్రామంలో డ్వాక్రా బిల్డింగ్స్ మంజూరు చేసి వారు మీటింగ్స్ ఏర్పాటు చేసుకొనే అవకాశం కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ సుఖశాంతులు ఉంటాయని అంటారు. ఆ విధంగా మన మహిళలకు ఈ ప్రభుత్వం ఇస్తున్న గౌరవం ప్రాధాన్యత వలన తమకు అంటూ ఒక స్థానం, గుర్తింపు ఏర్పరచుకొని, ఈ దేశంలో ఆదర్శ వంతంగా నిలిచిన మహిళలందరూ, ఈ ప్రభుత్వానికి మన ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారికి ఎల్లప్పుడు అండగా ఉండి, వారి ఆశీర్వాదం ఎల్లప్పుడు అందిస్తారని ఆశిస్తున్నాను. పావలా వడ్డీకే ఋణం, ఇందిరా క్రాంతి పథం -- పావలా వడ్డీకే ఋణం, ఇందిరా క్రాంతి పథం, మరువరు మహిళా లోకం, పదిలం వారి మనస్సులో మీ స్థానం -- మరువరు మహిళా లోకం, పదిలం వారి మనస్సులో మీ స్థానం అని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఛైర్మన్:- పద్మాదేవేందర్ రెడ్డి గారు మీరు మాట్లాడండి. పది నిమిషాల సమయం ఇస్తున్నాను.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్ రెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు ప్రధాన ప్రతిపక్షాన్ని సస్పెండ్ చేశారు. పావలా వడ్డీ పై డిస్కషన్ వస్తుందని మాకు ఇంతకు ముందే చెప్పారు. మా యొక్క అభిప్రాయలను చెప్పనీయండి. మాకు సమయం పది నిమిషాలే అంటే ఎట్లా.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, నార్మల్‌గా 304 నిబంధన క్రింద ఏ పార్టీ అయితే మూవ్ చేస్తుందో, ఆ పార్టీకి సంబంధించిన ఒక సభ్యుడు మాట్లాడతారు. మాట్లాడిన తరువాత ఇతర పార్టీ సభ్యులు క్లారిఫికేషన్స్ అడుగుతారు. అంతేకానీ డిస్కషన్‌కి అవకాశం ఉండదు. ఇప్పుడు మీరు అవకాశం ఇస్తే ఇదే ఆనవాయితీగా అవుతుంది. I would like the Chair to make a note of it. వారు క్లారిఫికేషన్స్ అడిగితే నేనుచెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి :- అధ్యక్షా, మహిళా దినోత్సవం సందర్భంగా ఈ పావలా వడ్డి పై మహిళలు 99శాతం రికవరీ ఇచ్చి ప్రభుత్వానికి ఆదాయం కల్పిస్తున్నందుకు రాష్ట్ర మహిళలందరిని అభినందిస్తున్నాను. నేను ఒక మహిళగా గర్వ పడుతున్నాను. పావలా వడ్డీ రూపంలో, ఒక చేత్తోవైపు మహిళలకు సహాయం చేస్తూనే, మరో చేత్తో రివాల్వింగ్ ఫండ్‌ని క్యాన్సిల్ చేసి, మిగతా రకరకాల ఫండ్స్‌ని క్యాన్సిల్ చేసి,

ఒకచేత్తో ఇస్తూ మరో చేత్తో తీసుకొంటున్నారు. ఇది ప్రభుత్వానికి మంచిది కాదు. దీనిని పూర్తి స్థాయిలో అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, ఏదో ఒకటి వెనక్కి తీసుకోవడం అంటున్నారు. ఏమి వెనక్కు తీసుకొంటున్నాము. వీరు మాట్లాడేది చాలా అన్యాయంగా ఉంది. ఏం వెనక్కు తీసుకొన్నామో చెప్పు తల్లి.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి :– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గార్కి విన్నవించుకొనేదేమంటే, గతంలో వచ్చిన రివాల్వింగ్ ఫండ్ ఇప్పుడు పూర్తిగా రావడం లేదు. గతంలో... నన్ను డిస్టర్బ్ చేయకుండా మాట్లాడనీయండి. మహిళల తరపున ఆవేదన వ్యక్తం చేయనీయండి. గత ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్ ఇచ్చింది. ఆరు నెలలు పూర్తి చేసిన తరువాత వారికి రివాల్వింగ్ ఫండ్ ఇవ్వాలి. ఇప్పుడేమి జరుగుతోందంటే, అంతకు ముందు విద్యావంతులు, అన్ని విషయాలు తెలిసిన వారు గ్రూప్స్‌లో జాయిన్ అయ్యారు. ఇప్పుడు బడుగు, బలహీన వర్గాల వారు గ్రూప్స్‌లో జాయిన్ అయినప్పుడు, వారికి ఇచ్చే రివాల్వింగ్ ఫండ్ పూర్తిగా రాకపోతే వారు నష్టపోతున్నారు. పావలా వడ్డీ ఇస్తున్నారు కానీ, రివాల్వింగ్ ఫండ్‌ని క్యాన్సిల్ చేశారు. మెదక్ జిల్లాలో దాదాపు 30వేల గ్రూపులు ఉన్నాయి. మూడు వేల గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్ రాలేదు. వారు నష్ట పోతున్నారు. రివాల్వింగ్ ఫండ్‌ని అడుగుతున్నారు. దాన్ని కంటిన్యూ చేస్తూ, పావలా వడ్డీ ఇవ్వాలని కోరుతున్నారు. పావలా వడ్డీ పూర్తి స్థాయిలో అమలుచేయడం లేదు. దీనికి సవాలక్ష కారణాలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ విషయంలో దృష్టి పెట్టాలి. ముఖ్యంగా బ్యాంకులు. ముడు మండలాలకో, నాలుగు మండలాలకో ఒక జాతీయ బ్యాంకు ఉంటుంది. ఆ బ్యాంకు పూర్తి సహకారం అందించడం లేదు. అధికారుల పనితీరు సరిగా లేదు. దీని విషయంలో అవగాహన కల్పించాల్సి ఉంది. బడుగు, బలహీన, ముస్లీం మైనారిటీ వర్గాల వారు గ్రూప్స్‌లో చేరడం లేదు. ఒకవేళ పూర్తిగా పావలా వడ్డీ వర్తింప చేస్తే ఇంకా బాగుంటుంది. నల్గొండలోని గిరిజన మహిళలు వారి పిల్లలను జీవన భృతికోసం, వారు బ్రతకడానికి వారిఆడ పిల్లలను అమ్ముకొంటున్నారు. పావలా వడ్డీ సౌకర్యాన్ని వారు వాడుకొనే స్థితిలో ఉంటే ఈ రోజు ఈ దుస్థిత వచ్చేది కాదు కదా అని తెలియజేస్తున్నాను. ఇది పూర్తి స్థాయిలో జరగకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. చదువు లేకపోవడం వల్ల బుక్స్‌ని మెయింటేన్ చేయలేకపోతున్నారు. బుక్స్ మెయింటేన్‌చేసే తీరులో అధికారులు, బ్యాంకు వారి నిర్లక్ష్యంతో పావలా వడ్డీ పూర్తిగా కైవశం చేసుకొని మహిళలకు సహకరించలేని విధంగా ఉంటుంది.

మ. 12.10

ఇప్పుడు ఏమవుతున్నది అంటే లోన్సు ఇస్తున్నారు. ఆ లోను ద్వారా ఏ వస్తువులను తయారు చేయాలన్న విధానం చెప్పి , వారు తయారు చేసే వస్తువులకు మార్కెటింగ్ ఉండే విధంగా ప్లాన్ చెబితే బాగుంటుంది. మనం అటువంటిది చేయడం లేదు . అందువల్ల లోను తీసుకున్న మహిళలు తాము తీసుకున్న లోను ద్వారా తయారు చేస్తున్న వస్తువులకు మార్కెటింగు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వారికి ఒక ప్లాను, ఒక విధానం , మార్కెటింగు సదుపాయం కల్పించే విధమైన ఆలోచన ప్రభుత్వం చేయాల్సిన అవసరం ఉంది. మహిళలందరినీ ఒక యూనిట్‌గా చేసి లోన్సు ఇస్తున్నాము, వారు పని చేసుకుంటున్నారని అంటున్నాము. ఆ విధంగా ఎక్కడ పని చేసుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. ఊళ్లలో సర్పంచ్ గ్రామ పంచాయతీలలోకి మహిళలను రానివ్వడం లేదు. కాబట్టి , ఈ డ్వాక్రా మహిళలకు వారు తాము చేస్తున్న పనుల గురించి, తీసుకున్న లోనుకు సంబంధించి, ఏమి చేయాలి, ఎలా చేయాలి , ఆ రుణాన్ని ఏ విధంగా ఖర్చు పెట్టుకోవాలన్న విషయాలను గురించి

మాట్లాడుకునేందుకు ప్రస్తుతం చెట్ల కిందే కూర్చుని మాట్లాడుకో వలసి వస్తున్నది. కాబట్టి వారికి డ్వాక్రా భవనాలను ఊరూరా ప్రభుత్వం ద్వారా మంజూరు చేయాలని నేను ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సిఐఎఫ్ ఫండ్ పూర్తి స్థాయిలో గ్రామ గ్రామానికి అందడం లేదు. కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించవలసి ఉంది. ఇక గ్యాస్ కనెక్షన్సుకు సంబంధించి, ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. పావలా వడ్డీ రూపంలో ఎన్నెన్నో ఇచ్చామని చెబుతున్నారు. ఆ చేతితో ఇచ్చి ఈ చేతితో తీసుకుంటున్నారు. గత ప్రభుత్వం ఎన్నో గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చింది. వాటి ద్వారా మహిళలను ఆదుకోవాలని ప్రయత్నం చేసింది. ఈ ప్రభుత్వం కొత్త గ్యాస్ కనెక్షన్సు ఇవ్వడం లేదు. పాత కనెక్షన్సుకు గ్యాస్ రావాలంటే నెల రోజుల సమయం పడుతోంది. గ్యాస్ షార్టేజ్ ఉంది. కిరోసిన్ ఇవ్వడం లేదు. కొత్త కనెక్షన్సు అసలే ఇవ్వడం లేదు. మరి వాళ్లు వంటలు ఎలా చేసుకుంటారు అధ్యక్షా? ఇక ఏ విధంగా మనం వారికి సౌకర్యాలు కల్పిస్తున్నాము?

అదే విధంగా ఈ రోజు నిత్యావసర వస్తువుల రేట్లు బాగా పెరగడం మూలంగా ఎక్కువ ధరలతో వాటిని కొనుగోలు చేసే పరిస్థితులలో గ్రామీణ ప్రజలు లేరు. సగటు మహిళల యొక్క కష్టాలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. నేను ఎదుర్కొంటున్న సమస్యలనే తమరికి తెలియజేస్తున్నాను అధ్యక్షా. ఇప్పుడు వారికి పావలా వడ్డీతోబాటు , ఉన్న వాటిని తీసివేయకుండా, కంటిన్యూ చేయాలని ఈ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను.

లిటరసీ రేటు గురించి చెప్పవలసి ఉంది అధ్యక్షా ! ఈ రోజు జిల్లాకు ఒకటే డిగ్రీ కళాశాల ఉంది. ఇది ఎంత అన్యాయం అధ్యక్షా! కనీసం ఇంకో డిగ్రీ కాలేజీ, మహిళా కళాశాలను పెట్టి, మహిళా డిగ్రీ కళాశాలను పెట్టినట్లయితే, మహిళలలో లిటరసీ రేటు పెరుగుతుందని, మహిళా దినోత్సవం సందర్భంగా దీనిని చేయవలసిన అవసరం ఉందని, ఇది కూడా మహిళా సమస్యే నని తెలియజేస్తున్నాను. పావలా వడ్డీతోబాటు ఈ విషయాన్ని కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

రైతులకు ప్యాకేజీని ప్రభుత్వం ఇస్తున్నది. భర్త చనిపోతే మహిళ కుటుంబానికి ఆధారంగా ఉంటుంది. ఈ రోజు మహిళ కుటుంబ పోషణార్థం రైతుగా కూడా పని చేస్తున్నది. మరి మహిళా రైతుకు కూడా ఈ ప్యాకేజీని వర్తింప జేయవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం కూడా ఈ రోజు మహిళలకు ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదు. దానిని వారికి ఇవ్వాలని కోరుతున్నాను.

ఇందిరమ్మ గ్రామంలో అంగన్ వాడీ సెంటర్సుకు బిల్డింగ్సు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఇంతవరకూ అంగన్ వాడీ సమస్యల గురించి అది పట్టించుకోవడం లేదు. వాటికి సొంత భవనాలు లేవు, అంగన్ వాడీ టీచర్సుకు జీతాలు లేవు. వాటిపై కూడా ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

స్వధార్ అనే ఒక ప్రోగ్రామును మహిళలకు రక రకాల, జీవన పరిస్థితులలో ఉండే వారికి ఒక కార్యక్రమం ఉంది. ఇందాక గౌరవ శాసన సభ్యురాలు చెబుతూ యు.పి.ఎ గవర్నమెంటులో సోనియా గాంధీ గారు ఉన్నారు . కాబట్టి, బడ్జెటులో కేటాయింపులు ఎక్కువ అయ్యాయని , సాధికారత చాలా బాగుందని,

దాని ద్వారా మహిళలను ఆదుకోవాలని చెబుతున్నారు. నేను ఒకటే చెబుతున్నాను. '' యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవేతరో '' ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో, గౌరవింప బడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని, విహరించడం జరుగుతుందని. అందుకే నేనంటున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

గౌరవ ప్రతిపక్షాన్ని వెళ్లగొట్టారు. ఇక్కడ ఉన్న వారిలో మహిళను నేను ఒక్కదాన్నే . మీరు నన్ను మాట్లాడనీయకుండా ఎందుకు కన్‌ఫ్యూజ్ చేస్తారు? సాధికారతను పెంచాలని నా ఉద్దేశ్యం . మన వద్ద ఏమి జరుగుతున్నదండీ. ఆడపిల్లలను అమ్ముకుంటున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, తాము ప్రభుత్వంలోకి రాగానే మద్యపాన నిషేధం ప్రవేశపెడతామన్నారు. ఇప్పుడు మద్యపానాన్ని పెట్టి దాని ద్వారా ఆదాయాన్ని పెంచుకుంటూ పోతున్నారు. ఈ నాడు త్రాగుడు అలవాటు మూలంగా కొన్ని కుటుంబాలు విచ్ఛిన్నం అయిపోతున్నాయి. గృహిణులు హింసింపబడుతున్నారు. డైవోర్సు తీసుకున్న మహిళలకు జీవన భృతి కల్పిస్తామని అన్నారు. కాని ఆ విధంగా చేయలేని స్థితిలో మనం ఉన్నాము.

నేను స్వధార్ కార్యక్రమాన్ని చెబుతున్నాను. ఆడవారి మీద అత్యాచారాలు జరుగుతున్నాయి. ఈవ్ టీజింగ్స్ వల్ల విద్యార్థినులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరి మహిళా సాధికారత ఎక్కడ ఉంది? గిరిజనులలో జీవన భృతి లేక పిల్లలను పెంచే పరిస్థితులు లేక వారు తమ పిల్లలను, అందులోనూ ఆడపిల్లలను అమ్ముకుంటున్నారు. ఈ స్వధార్ కార్యక్రమం ద్వారా ఆదుకుంటామని అంటున్నారు. ఎక్కడ ఆదుకుంటున్నారు. ఆడపిల్లలను వ్యభిచార గృహాల నుంచి తీసుకు వచ్చి వారికి జీవన భృతి కల్పిస్తున్నామని చెప్పారు. అది ఎక్కడ , ఏ విధంగా జరుగుతున్నది? ఆదుకుంటామని అంటున్నారు. Prevention is better than cure. ఆదుకోండి గాని, ఇక ముందు జాగ్రత్త పడండి.

ఛైర్మన్ : కన్‌క్లూడ్ చేయండి. 304 అని ఇలా మాట్లాడటం కాదు. ఇది డిమాండ్సులో మాట్లాడాలి. ఒక నిముషంలో కన్‌క్లూడ్ చేయండి.

శ్రీమతి ఎం. పద్మాదేవేందర్ రెడ్డి : అధ్యక్షా, సునీతా లక్ష్మా రెడ్డి గారు మాట్లాడుతూ, వికలాంగుల గురించి చెప్పారు. పావలా వడ్డీకి, వికలాంగులకు సంబంధం ఏమిటి? అంటే ప్రభుత్వం చెబితే ఫరవాలేదు, నేను చెబితే తప్పా? పావలా వడ్డి మహిళ అభివృద్ధి కొరకు, ఆమె ఎదుర్కొంటున్న సమస్యల గురించి, సగటు మహిళ గురించి నేను తెలియజేస్తున్నాను. దయచేసి నాకు మైకు ఇవ్వండి.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, నా పేరు వారు ప్రస్తావించడం జరిగింది. నేను తెలియజేసేది ఒకటే. ఐ.కె.పి. ద్వారా వికలాంగులకు అందులో ఉన్న మహిళ లందరికీ సంబంధించిన విషయం పావలా వడ్డీ ద్వారా వారికి లోన్సు ఇప్పించడం గురించి జరుగుతున్న దానిని, ఉన్న ఫ్యాక్ట్సును మాత్రమే నేను మాట్లాడటం జరిగింది. దానిని డీవియేట్ అయ్యే విధంగా మహిళా డిమాండ్సుకు సంబంధించి నేను మాట్లాడలేదు. మీరు కావాలంటే ఒకసారి రికార్డు చూడండి. నేను మాట్లాడిన అంశాలను పరిశీలించవలసిందిగా చెబుతున్నాను. సభ్యురాలు ఈ విషయాలను అడిగితే కాదు. మంత్రి గారు అడిగితే వారికి సమాధానం చెబుతాను. ఈ రోజు రివాల్వింగ్ ఫండ్ మొత్తం కాన్సిల్ చేశారని చెబుతున్నారని నేను చెప్పడం జరిగింది. నేను చెప్పింది, ఒక ప్రభుత్వంలో ఉన్నటువంటి మహిళా శాసన సభ్యురాలిగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. రివాల్వింగ్

ఫండ్ ఇంతకు ముందు రూ.194 కోట్లు ఉంటే, గత సంవత్సరానికి దానిని, రూ.69 కోట్లుగా కుదించడం జరిగింది. కాబట్టి, ఈ శాసన సభలో శాసన సభ్యురాలు మాట్లాడుతూ, ఒక చెయ్యితో ఇచ్చి, ఇంకో చెయ్యితో తీసుకోవడం జరుగుతోందన్నారు. అది కాదు. మొత్తం చాలా మటుకు నిధులు తక్కువ చేశారు. ఈ రోజు గ్రూప్పు చాలా పెరిగాయి. రోజు రోజుకు గ్రూప్పు పెరుగుతున్నారు. వారికి సంబంధించి, కాకుండా కొత్తగా మొదలు పెట్టిన గ్రూప్పుకు మాత్రమే రివాల్వింగు ఫండు ఇస్తున్నారు. కాబట్టి, ఎక్కువ గ్రూప్పు అయ్యాయి కాబట్టి, నిధులు కూడా ఎక్కువ కేటాయించాలని చెప్పడం జరిగింది.

మ.12.20

ఆవిధంగా సభను తప్పుదోవ పట్టించి ఈ రాష్ట్ర మహిళలకు తప్పు సమాచారం ఇచ్చే పద్ధతిలో మనం మాట్లాడవద్దని గౌరవసభ్యురాలికి తెలియచేస్తున్నాను.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి: నేను ఒక్కటే మాట్లాడాను. వారు మాట్లాడింది తప్పు అని నేనటంలేదు. మా మెదక్ జిల్లాలో 3,000 గ్రూప్స్ ఉన్నాయి. 3,000 గ్రూప్స్‌కుగాను 300 గ్రూప్స్‌కు మాత్రమే రివాల్వింగ్ ఫండ్ వచ్చింది. ఆ విషయాన్నే నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాను. ప్రభుత్వం తరపునవారు మాట్లాడేప్పుడు డీవియేట్ అయితే ఫర్వాలేదు. నేను డీవియేట్ అయినది ఏమిటి? నేను ఒక సగటు మహిళగా ప్రభుత్వం దృష్టికి కొన్ని సమస్యలను తీసుకెళ్లాను తప్ప వారెందుకు, నేనెందుకు అనే విషయాలు మాట్లాడలేదు. నేను జస్ట్ ఫ్రెండ్లీగా ఎక్స్‌ప్రెస్ చేశాను. దానికి వారు అంతగా రియాక్ట్ అవ్వవలసిన అవసరం లేదు. అనవసరంగా దానిని సమస్య చేస్తున్నారు. సగటు మహిళగా నేను సగటు మహిళ సమస్యలను ఉమెన్స్ డే సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాను. పావలా వడ్డీతోపాటుగా మిగిలిన సమస్యలు కూడా పట్టించుకోండని చెబుతున్నాను. రివాల్వింగ్ ఫండ్, డ్వాక్రా బిల్డింగ్స్, ఇందిరమ్మ గ్రామాల్లో అంగన్‌వాడి బిల్డింగ్స్ ఇవ్వండి. ఇవన్నీ మీరు పెండింగ్‌లో పెట్టారు. ఇవన్నీ మీరు ఇస్తామన్న కార్యక్రమాలే. మీరు చేస్తామన్న కార్యక్రమాలే, ఇవన్నీ మీరు చేస్తున్నారా? చేస్తున్నట్లయితే ఎక్కడ చేస్తున్నారో చెప్పండి. సమస్యలను దృష్టికి తీసుకురావటానికి అవకాశం ఇవ్వమంటే, ఒక మహిళగా నా ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తుంటే డీవియేషన్ అని అంటున్నారు. అందుకనే చెబుతున్నాను. సగటు మహిళగా సమస్యలను మీ దృష్టికి తీసుకురావటానికి నా ప్రయత్నం చేస్తున్నాను. దానికి మీరు ఇంత తొందరపడటం మంచి పద్ధతి కాదు.

అధ్యక్షా, సమాజంలో మహిళ చాలా సమస్యలను ఎదుర్కొంటోంది. ఆ సమస్యలను మీ ముందు పెడతాను. స్వధార్ అనే ప్రోగ్రామ్‌లో కేంద్రప్రభుత్వం 70%, రాష్ట్ర ప్రభుత్వం 25% భరాయిస్తుంది. ఈ ప్రోగ్రామ్ మహిళా సాధికారత కోసమని, చితికిపోయిన స్థితిలో ఉన్న మహిళలను ఆదుకోవటం కోసమని, వ్యభిచార గృహాలనుండి తెచ్చిన మహిళలకు రక్షణ కల్పించటం కోసమని చెబుతున్నారు. Prevention is better than cure. ముందుగా జాగ్రత్తపడి మహిళలను అటువంటి పరిస్థితులలోకి నెట్టివేయకుండా తగిన గౌరవాన్ని వారిక కల్పించండి. అట్లా జరగని పరిస్థితుల్లో ఈ స్వధార్ ప్రోగ్రామ్‌ను మనం అమలుచేద్దాము. ఇది మంచి ప్రోగ్రామ్ అయినప్పటికీ ముందుగా జాగ్రత్తపడండి, ముందుగా మహిళలను ఆదుకోండి. వారిని ఈవ్ టీజింగ్‌నుండి కాపాడండి, వరకట్న సమస్యనుండి కాపాడండి, విడాకులు తీసుకున్న మహిళలకు భృతి కల్పించండి. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌ద్వారా మనం ఆదాయం పెంచుకుంటున్నాము. త్రాగుబోతులను తయారుచేస్తున్నాము కనుక మంగళసూత్రాలు తెగిపోతున్నాయి.

ఛైర్మన్: కూర్చోండి. మీరు 304పైన మాట్లాడటంలేదు, వేరే విషయాలకు వెళ్లిపోతున్నారు. ప్లీజ్, కూర్చోండి, లేదంటే ఒక్క నిమిషంలో కంప్లీట్ చేయండి.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్ రెడ్డి: అధ్యక్షా, అసలు సంగతి చెబుతుంటే మీరు ఎందుకు నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వరు?

ఛైర్మన్: త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి: నేను సత్యమైన, అసలైన విషయాలనే తీసుకువస్తున్నాను. మీరెందుకంత భయపడుతున్నారో నాకు అర్థంకావటంలేదు. సమస్యను తీసుకువస్తే ఈవిధంగా ఉంటుందని నాకు తెలియదు. నేను ఒక సమస్యను మీ ముందు పెట్టటానికే ప్రయత్నం చేస్తున్నాను. గుమ్మడి కాయల దొంగలు ఎవరంటే భుజాలు తడుముకుంటున్నట్లు ఉన్నది. నేను చెబుతుంటే వీరందరూ ఎందుకు తొందరపడుతున్నారో నాకు అర్థంకావటంలేదు.

ఛైర్మన్: మీకు ఇచ్చిన టైమ్ అయిపోయింది. మీరు కూర్చోండి. గఫూర్‌గారూ, మీరు మాట్లాడండి. మీకు టైమ్ ఇచ్చినా మీరు యుటిలైజ్ చేసుకోలేకపోతున్నారు.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి: అధ్యక్షా, ఒక్క నిమిషం. ముఖ్యంగా నేను అనేది ఏమంటే ప్రభుత్వ ఆలోచనా విధానం మారాలి. మహిళలను ఇంకా ఆదుకోవాలి. మహిళలు జనాభాలో సగ భాగం ఉన్నారు. అటువంటి మహిళలు సాధికారత సాధించాలి. అందరూ కలసి మహిళా బిల్లు తీసుకురండి. మహిళా బిల్లును సాధిస్తే సాధికారతను సాధించినట్లు అవుతుంది. బడ్జెట్‌లో మహిళలకు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ ఆచరణలో అవి ఖర్చుచేయటంలేదు. మహిళా సాధికారత అంటున్నారు కాబట్టి అటువంటివి రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది.

ఛైర్మన్: మీ సజెషన్ ఏమిటో చెప్పండి. త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్‌రెడ్డి: కన్‌క్లూడ్ చేస్తున్నాను సర్. రివాల్వింగ్ ఫండ్‌ను అమలుచేయండి. మహిళలు కూర్చుని మీటింగ్స్ జరుపుకునేందుకు ఊరికి ఒకటి చొప్పున డ్వాక్రా బిల్డింగ్స్ కట్టండి. సి.ఐ.ఎఫ్. ఫండ్ వారందరికీ అందేట్లు చూడండి. అధికారుల పనితీరు బాగుచేయండి. గ్యాస్ కనెక్షన్స్ క్రొత్తవి ఇవ్వటం లేదు. పాతవారికి అయినా అవసరమైతే గ్యాస్ కనెక్షన్స్ వచ్చేట్లు చూడండి. ఇందిరమ్మ గ్రామాల్లో అంగన్‌వాడి బిల్డింగ్స్ ఇవ్వటంలేదు. కొన్ని ప్లేసెస్‌లో మనందరం శాసనసభ్యులం వెళ్లి కొబ్బరికాయలు కూడా కొట్టాము. అటువంటి అంగన్‌వాడి బిల్డింగ్స్ ఇవ్వండి. ఇవన్నీ మహిళలకు సంబంధించినవే. మా అంగన్‌వాడి టీచర్లను ఆదుకోండి. పావలా వడ్డీకోసం బడుగు, బలహీనవర్గాలవారు గ్రూపులు చేసుకోవటంలేదు. ముస్లిం మైనారిటీలుకూడా గ్రూపులలో ఉండటంలేదు కాబట్టి వారందరు కూడా గ్రూపులు చేసుకునే అవకాశం కల్పించండి. గిరిజనుల సంక్షేమం కోసం స్కీమ్స్ ఉన్నాయని తెలియని పరిస్థితుల్లో గిరిజనులు ఉన్నారు. వారివద్దకు కూడా ఈ విషయాన్ని తీసుకుపోయి ఈ పథకాలను అమలుచేయాలి. వారు తయరుచేసే వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించండి. వారు ఏమి తయారుచేస్తున్నారు, వారికి లోన్ ఎందుకు ఇస్తున్నాము, వారు ఆ లోన్‌ద్వారా ఏమి చేయాలో తెలియని పరిస్థితులో వారు ఉన్నారు. రికవరీస్ జరుగుతున్నాయిగాని లోన్స్ తీసుకుని వారు చాలా ఇబ్బందులుపడుతున్నారు. కాబట్టి వారు తయారుచేసే

వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని): అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత డిమాండ్స్‌పైన రిప్లై ఉన్నది. కనుక ఈ 304పై మంత్రిగారు సమాధానం ఇచ్చిన తరువాత సభ్యులు క్లారిఫికేషన్స్ సమయంలో మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: సర్, మీరు అవకాశం ఇచ్చారు, ధన్యవాదాలు. 304 వారు ఇస్తే వారు మాత్రమే మాట్లాడాలా? మిగిలిన వారు క్లారిఫికేషన్స్ మాత్రమే తీసుకునే సాంప్రదాయం ఏమీ లేదు సర్. గతంలో కూడా అనుభవాలు ఉన్నాయి.

శ్రీ డి. శ్రీనివాస్: లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ రోశయ్యగారు కూడా ఇక్కడ ఉన్నారు. 304 ఏ పార్టీ అయితే ఇస్తుందో ఆ పార్టీ తరపున ఒకరు మాట్లాడిన తరువాత మినిస్టర్ రిప్లై అయిన తరువాత అదర్ పార్టీస్‌నుండి ఒక్కొక్కరు చొప్పున క్లారిఫికేషన్స్ అడుగుతారు. Within half-an-hour 304 కంప్లీట్ అవుతుంది. ఈరోజు మీరు పద్మగారికి ఇచ్చారు, ఆల్‌రైట్, మహిళా రోజు అన్నారు. మహిళల రోజునుకాస్తా ఆమె గందరగోళం రోజుగా చేసేసింది. అంతవరకు సరిపోయింది. మీరు ఇట్లానే కొనసాగిస్తే డిమాండ్స్‌పైన రిప్లై రాదు. క్రొత్త సాంప్రదాయం అవుతుంది, ప్రతి రోజు 304లు అంతే అవుతాయి. ఆ విషయం దృష్టిలో పెట్టుకోవాలి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: బహుశా వారు ఏమనుకుంటున్నారంటే కాంగ్రెస్ వారు మాత్రమే నోటీసు ఇచ్చారని అనుకుంటున్నారు. మా పేరు కూడా ఇందులో ఉన్నది, చూడండి. మా పార్టీ తరపున కూడా నోటీసు ఇచ్చాము. వారు మాత్రమే నోటీసు ఇచ్చామని మాట్లాడితే ఎట్లా?

(ఈ సందర్భంగా శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి వెల్‌లోకి వచ్చారు)

ఛైర్మన్: కూర్చోండమ్మా, మీరు కూర్చోండి. మీరు ఇప్పటి దాకా మాట్లాడారు, మీరు వెళ్లి కూర్చోండి. ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి: గందరగోళం అనే మాట సరైన మాట కాదు.

ఛైర్మన్: ముందు మీ సీటుకు వెళ్లి కూర్చోండి.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్‌రెడ్డి: మైక్ ఇవ్వండి, గందరగోళం అంటే ఏమిటో చెప్పాలి కదా?

ఛైర్మన్: ఇది పద్ధతి కాదు. దయచేసి మీరు మీ సీటుకు వెళ్లి కూర్చోండి. మీరు మీ సీటువద్దకు వెళితే మీకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చేది, లేనిది నేను చెబుతాను.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్‌రెడ్డి: గందరగోళం అనటం పద్ధతి కాదు సర్.

ఛైర్మన్: ముందు మీరు మీ సీటువద్దకు వెళ్లండి. ఛైర్ మాటను గౌరవిస్తారా, లేదా? మీరు సీటువద్దకు వెళితే నేను అవకాశం ఇస్తానో, లేదో చెబుతాను.

(ఈ సందర్భంగా శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్ రెడ్డి తనకు కేటాయించిన సీటువద్దకు వెళ్లారు. ఛైర్మన్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వగా వారు మైక్‌లో మాట్లాడటానికి ఉపక్రమించారు)

శ్రీమతి ఎమ్. పద్మాదేవేందర్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ నేనేదో గందరగోళంగా మాట్లాడినట్లు వివరించారు. ఒక మహిళగా ఒక సమస్యను మీ దృష్టికి తీసుకువస్తే గందరగోళం అన్నారు. మహిళల సమస్యలు గందరగోళమా? మీరు వ్యక్తపరచటం గందరగోళమా? గందరగోళం ఎక్కడ ఉందో వారు చెప్పాలి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, నేను చాలా మర్యాదగా మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా పద్మగారికి అవకాశం ఇచ్చారు, సంతోషమేగాని మహిళా దినోత్సవం గందరగోళంగా మారిందని అన్నాను. అందులో అనుమానం లేదు. అన్న మాట వాస్తవమే. నేనన్నది ఒక జోవియల్ వేలో అన్నాను. దానిని ఇస్యూచేసి సాంప్రదాయం చేయవద్దు. ఆమె ప్రతిదానికి ఇస్యూ చేస్తానంటే ఎట్లా?
మ.12.30

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, మంత్రిగారు కొంచెం సహనంగా ఉండాలి. పద్మాదేవేందర్‌రెడ్డిగారిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలందరూ తయారైతే రాష్ట్రం, దేశం బాగుపడుతుంది. ఇప్పటికి మనం మగ ఆధిపత్య సమాజంలో ఉన్నాము. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నప్పుడు మనం మాట్లాడుతున్నాము తప్ప ఆచరణలో మహిళలపై ప్రతి నిత్యం అణచివేత జరుగుతోంది. కాబట్టి కొంచెం సహనంగా ఉండాలని కోరుకుంటున్నాను. మంత్రిగారు ఒక నోట్ ఇచ్చారు. అధికారపక్షంనుండి ఏమంటున్నారంటే పావలా వడ్డీపైనే మాట్లాడాలని అంటున్నారు. నోట్‌లో ఏమి ఇచ్చారంటే ఉపాధి కల్పన అవకాశాలు, భూమి కొనుగోలు, కమ్యూనిటి భీమా నిర్వహణ పథకం, కుటుంబ సలహా కేంద్రాలు, ఆరోగ్య పోషక స్థాయి పెంచే కార్యక్రమాలగురించి కూడా చెప్పటం జరిగింది. ఇవన్నీ ఉన్నటువంటి నోట్ చూడకుండా పావలా వడ్డీ మీదే మాట్లాడాలని అనటం ముందే కళ్లెం వేయటంవంటిది. సరైన పద్ధతి కాదు. ప్రభుత్వం ఒక నోట్ ఇచ్చి చర్చలు పెట్టినప్పుడు ప్రతిపక్షాల సలహాలు తీసుకున్నట్లయితే మరింత మెరుగ్గా పథకాలను అమలుచేయటానికి వీలవుతుంది. చర్చను కుదించటం అనేది బాధ్యతాయుతమైన ప్రభుత్వంచేసే కార్యక్రమం కాదు. ప్రభుత్వం చర్చించటంలో వెనక్కుపోరాదు. నోట్‌లో ఇచ్చారు. అధికారపక్షంనుండి మాట్లాడిన సభ్యురాలు చక్కగా వారి పార్టీగురించి చెప్పారు, నాకేమి అభ్యంతరం లేదు. మన ఉద్దేశ్యంలో ఎంత చక్కగా ఉన్నాయనేది కాదు, ఆచరణలో ఎంత చక్కగా ఉన్నాయనేది చర్చల్లో తెలియచేయాలి. పావల వడ్డీక్రింద కేటాయించామని చెబుతున్న నిధుల ఖర్చు తాలూకా వివరాలను టేబుల్‌లో ఇచ్చారు. 2006-07 సంవత్సరంలో రూ.3,750 లక్షలు కేటాయిస్తే అందులో రూ.3,642.14 లక్షలు ఖర్చు అయినదని చెప్పారు. మీరు కేటాయిస్తున్న డబ్బులను కూడా వినియోగించుకోలేని పరిస్థితుల్లో మహిళలు ఉన్నారా? లేదంటే ఏదో ఒక పేరుచెప్పి పావల వడ్డీని కుదించే ప్రయత్నం ఏదైనా జరుగుతోందా? అంతకుముందు సంవత్సరం, అంటే 2004-05 సంవత్సరంలో రూ.5425.39 లక్షలు ఖర్చుపెట్టారు. 2006-07 సంవత్సరానికి వచ్చేసరికి తగ్గిపోయింది.

పావల వడ్డీని మహిళలు హర్షించారు, మేమందరం స్వాగతించాము. పావలవడ్డీ పథకం మంచిదనే మేమందరం చెప్పాము.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): మహిళా దినోత్సవం రోజున మహిళలను మాట్లాడనీయండి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: మా పార్టీ తరపున ఇక్కడ మహిళలు లేరు. మహిళలు అన్ని పార్టీల్లో రావాలని కోరుకునే వారిలో నేను ఒకడను. చిన్నారెడ్డిగారికి ఎంత ప్రేమ ఉందో మాకు కూడా అంతే ఉంది. సమస్య ఏమంటే మహిళలపైన ఒట్టి ప్రేమ చూపించటం తప్ప ఆచరణలో మీరు చెబుతున్నంత ఘనంగా లేదని మీరు ఇచ్చిన అంకెలే చెబుతున్నాయి. నిన్న ఒక సభ జరిగింది. మన అసెంబ్లీలో శాసనసభ్యుల ఫోరం తరపున జండర్ బడ్జెటింగ్‌పైన చర్చ జరిగింది. మహిళలు జనాభాలో సగంకంటే ఎక్కువగా ఉన్నారు. కనీసం సగమైనా ఉన్నారు. ఖర్చురీత్యా తీసుకుంటే వారికి ఎంత ఖర్చుపెడుతున్నామో లెక్కలు లేవు. ఇప్పుడు మహిళ సాధికారత, మహిళ సంక్షేమాన్ని పావల వడ్డీకి ముడిపెట్టి నూరు కోట్లు ఇచ్చాము, మహిళ లోకం మొత్తం హర్షిస్తుందని చెబుతున్నారు. ఇదెట్లా కరెక్ట్? పావల వడ్డీ పథకం మంచి పథకమే. ఈ పథకాన్ని మేము వ్యతిరేకించటం లేదు. మహిళ సాధికారత, సంక్షేమంలను పావల వడ్డీకి ముడిపెట్టి చూసే పద్ధతినే మేము వ్యతిరేకిస్తున్నాము. వారి సాధికారత, సంక్షేమాల కోసం మీరు చేయవలసిన పనులు చేయటంలేదు. పావల వడ్డీతో మహిళలను ఉద్ధరిస్తున్నామని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. మీరు కేటాయిస్తున్నటువంటి డబ్బు కూడా ఖర్చు కావటంలేదని మీ లెక్కలే చెబుతున్నాయి.

బంగ్లాదేశ్‌లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు సంబంధించిన అనుభవం ఒకటి ఉన్నది. అక్కడ ఈ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ నడుపుతున్నవారికి నోబెల్ ప్రైజ్‌లు ఇచ్చారు. వారి అనుభవాలు తెలుసుకోండి. పావల వడ్డీకి తీసుకుని ఇంకొంచెం అధిక వడ్డీకి ఇచ్చుకోవటానికి మీరు ఉపయోగపడుతున్నారు తప్ప అసలు మహిళలు ఈ డబ్బుతో ఏమి చేయాలి, ఏమి చేయదలచుకున్నారు, వారికి కావలసిన తోడ్పాటు ఏమిటి, స్కిల్ డెవలప్‌మెంట్ ఏమిటి, వారు ప్రొడ్యూస్ చేసిన సరకుల మార్కెటింగ్ ఏమిటి, దానికి అవసరమైన తోడ్పాటు ఎవరు ఇస్తున్నారు అనే విషయాలను ఎవరు ఆలోచిస్తున్నారు? గ్రూప్స్‌కు కొంత డబ్బు ఇవ్వటం, ఆ డబ్బు తిరిగి కట్టుకోవటం చేస్తున్నారు. డబ్బు తిరిగి కట్టించుకునే విషయంలో బ్యాంకులు ఎట్లా ఉన్నాయో గ్రూప్స్ మీటింగ్స్‌లో మహిళలే ఓపెన్‌గా చెబుతున్నారు. 15వ తేది కట్టవలసినది 16వ తేది వెళ్లి కట్టినప్పటికీ తక్కువ వడ్డీ పథకాన్ని వారికి వర్తింపచేయటంలేదు, అధిక వడ్డీ చెల్లించవలసి వస్తోందని చెబుతున్నారు. పేరుకు పావల వడ్డీ అయినప్పటికీ మహిళలవద్దనుండి అధిక వడ్డీ వసూలు చేసే పరిస్థితికి పోతోంది. ప్రభుత్వం నోట్‌ద్వారా ఒక పాయింట్ చెబుతోంది. 8% నుండి 12% వడ్డీ రేట్లతో బ్యాంకులు ఋణాలు అందిస్తున్నాయి అని ఒక పేజీలో చెబుతుంటే రెండవ పేజీలో ఏడాదికి 6% మించకుండా ఉన్న వడ్డీని ప్రభుత్వం తిరిగి చెల్లించే వడ్డీగా పరిగణిస్తోంది అని చెబుతున్నారు. 12% వడ్డీలో 6% ప్రభుత్వం ఇస్తే మిగిలింది 3% ఎట్లా అవుతుంది? మిగిలిన 6% మహిళలే వేసుకోవాలి కదా? కాబట్టి బ్యాంకులు 12% వడ్డీ రేటుకు ఋణాలు ఇచ్చినప్పటికీ 3% మాత్రమే వారివద్దనుండి తీసుకోవాలి. అవసరమైతే 9% గవర్నమెంట్ బేర్ చేయాలి. 6% మించకుండా చెల్లిస్తామని చెప్పటం కరెక్ట్ కాదు. అది కూడా మినిస్టర్‌గారు క్లారిఫై చేయాలి. సోదరీమణి పద్మాదేవేందర్‌రెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు. రివాల్వింగ్ ఫండ్ అనుభవం ఏమిటి? సెంట్రల్ గవర్నమెంట్‌నుండి డి.ఆర్.డి.ఎ.లద్వారా నిధులు వచ్చేవి. సబ్సిడి ఋణాలను ప్రజలకు ఇచ్చేవారు. డి.ఆర్.డి.ఎ. వెలుగు కార్యక్రమంద్వారా స్వయం పొదుపు సంఘాలు పంచుకోవాలి. ఈ పొదుపు సంఘాలకు మీరు డైవర్ట్ చేసిన తరువాత ఈ సబ్సిడి ఏమవుతుంది? సెంట్రల్ గవర్నమెంట్ మీకు సబ్సిడి ఇస్తుంది. దానిని గురించి మీరు చెప్పండి.

మ.12.40

పేదలకు ఈ సబ్సిడీ ఏమైనా ఇస్తున్నారా? పేదలకు ఇవ్వడం లేదు. పేదలకు రివాల్వింగ్ ఫండ్ ఇవ్వడం లేదు. కొత్తగా ఏర్పాటయిన గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్ రావడం లేదు. ఏవైతే ఇంతకు ముందు డబ్బులు తీసుకుని ఎఫీషియంట్‌గా రీపేమెంటు చేస్తున్నాయో అటువంటి గ్రూపలకు మాత్రమే ఇస్తున్నారు తప్ప కొత్త గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్ ఇవ్వడం లేదు. అలాగే ఈ కొత్త గ్రూపులకు లోనింగ్ లేదు. ఇకపోతే, మొక్కజొన్నలు కొనుగోలు చేస్తున్నారని అంటున్నారు. చెప్పమనండి, ఎన్ని గ్రూపులు ఆ రకంగా కొనుగోలు చేస్తున్నాయి? ఎక్కడో ఒకచోట, రెండు చోట్ల చేసిన దాన్ని చూసి మొత్తం చాలా గొప్పగా జరుగుతోందంటే ఎలా? సార్, నిజంగా మహిళకు సరైన గైడెన్స్, అవసరమైన తోడ్పాటు లేదు. మీరు మహిళా గ్రూపులకు సంబంధించి అందరినీ ఒకే గాట కట్టేస్తున్నారు. మా ఆందోళన ఏమంటే, సెంట్రల్ గవర్నమెంట్ గ్రాంట్స్, స్టేట్‌గవర్నమెంట్ గ్రాంట్స్ ఏవైతే వున్నాయో అవి poorest of the poor ఎవరైతే ఉన్నారో వారికి పోవడం లేదు. చదువుకున్న మహిళు, కాస్త ఉన్నత వర్గాల నుంచి వచ్చిన వాళ్లు, లేదా అంతో ఇంతో ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవారున్నారో అటువంటి వాళ్లే బాగా రాయితీలు పొందుతున్నారు, పేద మహిళలకు అన్యాయం జరుగుతోంది. వాస్తవానికి ఈ పథకాలు పేదవాళ్లకు చెందాలి, కాని ఆవిధంగా చెందడంలో పేద మహిళకు అన్యాయం చేస్తున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అటువంటి కొద్దిమంది గ్రూపులను చూపించి పేద మహిళలను మోసం చేసే పద్ధతి వద్దు, పేద మహిళలకు గ్యారంటీ వుండే పథకాలకు ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలి కోరుతున్నాను. నిజంగా మీరు చెబుతున్న పావలా వడ్డీ పథకం అంత గొప్పగా సక్సెస్‌ఫుల్ అయివుంటే, నా అనుభంలో చెబుతున్నాను సార్, మైక్రో ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్స్ సాధన పేరుతో, మరొక పేరుతో రాష్ట్రమంతటా పుట్టగొడుగుల్లా వ్యాపిస్తున్నాయి. వాళ్లు ఇళ్లకు వెళ్లి అప్పులు ఇస్తున్నారు, 12 నుంచి 15 వరకు శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు, డబ్బులు ఇవ్వకపోతే వేధిస్తున్నారు . మహిళలు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా వున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్నారు. వారం రోజుల క్రితం నా కర్నూలు నియోజకవర్గంలో మైక్రో ఫైనాన్స్ వాళ్ల ఒత్తిళ్లు తట్టుకోలేక ఒక మహిళ ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మీరు డబ్బులు ఇవ్వడం లేదు, బ్యాంకులు కూడా ఇవ్వడం లేదు. పలుకుబడి ఉన్న వాళ్లకే బ్యాంకులు అప్పులు ఇస్తున్నాయి, పేద మహిళలకు అన్యాయం చేస్తున్నారు . బ్యాంకులు ఇవ్వకపోతే మైక్రో ఫైనాన్స్ వాళ్ల దగ్గరకు పోతే వాళ్లు విపరీతంగా వడ్డీ వసూలు చేస్తున్నారు. నిజంగా పావలా వడ్డీ సక్సెస్‌ఫుల్‌గా మీరు ఇంప్లిమెంటు చేసి వుంటే ఈ రాష్ట్రంలో మైక్రో ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్స్ ఎందుకు ఇంతగా వ్యాపిస్తున్నాయో ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను. నోటులో ఇచ్చిన టేబుల్లోని విషయానికి సంబంధించి మంత్రిగారు క్లారిఫై చేయాలి. దీంట్లో 2006-07 సంవత్సరానికి సంబంధించి ఆరు జిల్లాలకు జీరో పెట్టారు, అంటే కొత్త గ్రూపులను ఈ జిల్లాల్లో పెట్టరా? ఆరు జిల్లాల్లో జీరో పెట్టిన తర్వాత రాబోయే కాలంలో 23 జిల్లాలకు కూడా జీరో పెడతారా? ఆ జిల్లాల్లో కొత్త గ్రూపులు రావా? అంచనాలు లేవా? ఎందుకు లేవు? పావలా వడ్డీ పథకం పేరు చెబుతూ మీరు రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నారే తప్ప ఈ పథకాన్ని క్రింది స్థాయిలో వుండే పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళల వరకు తీసుకపోవడంలో మీకు కార్యాచరణ ప్రణాళిక లేదని మనవి చేస్తున్నాను.

ముఖ్యమైన మరొక విషయం మైనారిటీలకు సంబంధించినది. నేను నా అనుభవంలో చెబుతున్నాను సార్, మైనారిటీలకు చెందిన గ్రూపులు డిఆర్‌డిఏ-వెలుగు వాళ్ల దగ్గరకు వెళితే, వాళ్లు మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ దగ్గరకు పంపిస్తున్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ దగ్గర డబ్బులు లేవు. కాబట్టి మైనారిటీ

మహిళలు అన్నింటిలో వెనకబడిపోతున్నారు. అటువంటి మహిళలకు పంచాయతీరాజ్ ఏజన్సీలు ఇవ్వడం లేదు, అర్బన్ ఏరియాస్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వాళ్లూ ఇవ్వడం లేదు. కాబట్టి మైనారిటీ మహిళలకు చాలా అన్యాయం జరుగుతోంది. వారికి సంబంధించిన లోనింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈసందర్భంగా కోరుతున్నాను.

అధ్యక్షా, మహిళా సాధికారత గురించి ప్రభుత్వం చాలాచాలా చెబుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు దయచేసి పరిశీలన చేస్తే మంచిది. ఇక్కడ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఒకటుంది. వాళ్లు ఒక సెమినార్ పెట్టి ఎంఎల్ఏలనందరినీ పిలిచారు. మేము అక్కడికి పోయినపుడు వాళ్లు చెప్పిందేమంటే ప్రతి లక్ష కాన్పుల్లో 500 మంది మహిళలు చనిపోతున్నారని. ఈవిధంగా చనిపోవడానికి ప్రధాన కారణాలు 1. న్యూట్రీషస్ ఫుడ్ లేకపోవడం, 2. ట్రెయిన్డ్ నర్సుల ఆధ్వర్యంలో కాన్పులు జరగపోవడం, 3 . రిఫర్ చేయాలంటే హాస్పిటల్స్ అందుబాటులో లేకపోవడమని చెబుతున్నారు.

(ఈదశలో చీఫ్ విప్ శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి లేచి ఏదో చెప్పడానికి ప్రయత్నం చేశారు. )
అయ్యా, కిరణ్‌కుమార్‌రెడ్డిగారూ, దయచేసి మీరు ఒకసారి నోట్ చదవండి. న్యూట్రీషస్ ఫుడ్ లేక తల్లులు చనిపోతున్నారండీ. 44 మండలాలలో ప్రత్యేకంగా కార్యక్రమాలు చేస్తున్నామని మీరు ఇచ్చిన నోటులో తొమ్మిదో పాయింట్ క్రింద చెప్పారు. ఈ రాష్ట్రంలో మొత్తం 1100 మండలాలున్నాయి. 44 మండలాలలో చేస్తున్నామంటే మిగతా మండలాలలోని పేద మహిళల మాటేమిటి? న్యూట్రీషియస్ ఫుడ్ లేక తల్లులు చనిపోతున్నారని చెబితే అది మేము రాజకీయం చేసినట్లా? మీరు నోట్‌లో పెడితే ఆనందంగా ఉన్నట్లా?

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి : నారిక్వెస్ట్ ఏమంటే, దీని తర్వాత డిమాండ్స్‌పై రిప్లై వుంది . ఛైల్డ్ అండ్ ఉమెన్ వెల్ఫేర్ మినిష్టర్‌గారు ఆన్సర్ చేస్తారు, అప్పుడు అడగండి. రూల్-304 క్రింద ఈవిషయం గురించి స్పీకర్‌గారి దగ్గర మనం ఒప్పుకున్నదేమంటే, ఏ పార్టీ అయితే నోటీసు ఇస్తుందో, వారు మాట్లాడిన తర్వాత దానికి రిప్లై ఉంటుంది, తర్వాత క్లారిఫికేషన్స్ అడగాలి . ఇప్పుడు సిస్టం మార్చి ఈవిధంగా చేస్తే కష్టం, హౌస్‌ను నడిపించుకునే పద్ధతిని కూడా మనం చూసుకోవాలి సార్.

శ్రీ ఎం .ఏ . గఫూర్ : చీఫ్ విప్‌గారూ, మాపార్టీ కూడా నోటీసు ఇచ్చిందండీ . మీరు ముందున్నారు కాబట్టి మీపార్టీకి వచ్చింది . మేము చెప్పేది చెడ్డ విషయాలు కాదు. తల్లులు చనిపోతున్నారని చెబుతుంటే వినడానికి అంత కంటకంగా వుందా మీకు? మీరు పావలా వడ్డీ పథకం గురించి చెప్పడం .............

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి : గఫూర్‌గారూ, మీరు కూడా వాళ్లలా మాటాడితే ఎలా? our Party is responsible Opposition Party not like other Opposition Parties. మీరు చెప్పే అంశానికి ప్రాధాన్యత లేదని నేను ఎప్పుడూ చెప్పడం లేదు. ఈ అంశం పూర్తి చేసిన తర్వాత రిప్లై ఉంటుంది, దాని తర్వాత మినిష్టర్‌గారిని అడగమని చెబుతున్నాను.

శ్రీ ఎం .ఏ . గఫూర్ : మిగతా అపోజిషన్ పార్టీల సంగతి నాకెందుకు సార్? మా పార్టీ తరపున నేను మాట్లాడుతున్నాను. మహిళా, శిశు సంక్షేమ శాఖకు చెందిన డిమాండ్స్ చర్చకు వస్తాయో రావో తెలియదు. ముఖ్యమంత్రిగారు సభలోనే ఉన్నారు. తల్లులు చనిపోతున్నారు, అందులో వాళ్ల తప్పేమి లేదు, కేవలం

న్యూట్రీషియస్ ఫుడ్ లేక, ట్రెయిన్డ్ నర్సులు లేకపోవడం వల్లే చనిపోతున్నారని ఆ ఇనిస్టిట్యూట్ వాళ్లు లెక్కలు చెప్పారు.

మహిళల్లో లిటరసీ రేటు పెంచడానికి, ఎడ్యుకేషన్ ప్రొవైడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. మహిళా సాధికారత జరగాలంటే వారి ఉద్యోగ శాతం పెంచాలి. వారికి ఎంప్లాయిమెంటు జనరేషన్ పెంచాలి. నిత్యావసర వస్తువులు, మద్యపాన నిషేధం గురించి మినిస్టర్‌గారు మాట్లాడితే మహిళా సాధికారత, మహిళా సంక్షేమం గురించి మాట్లాడినట్లవుతుంది. పావలావడ్డీ పథకంలో వుండే బలహీనతలను అధిగమించడానికి ప్రభుత్వం కార్యక్రమాలు తీసుకోవాలి. పావలావడ్డీ పథకాన్ని రివాల్వింగ్ ఫండ్‌తో సహా కలిపి క్రింది స్థాయిలో ఉండే పేద మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి, డబ్బున్న వారికి కాకుండా ఆ పథకం పేద మహిళలకు చెందాలని కోరుతున్నాను.

శ్రీ పల్లా వెంకటరెడ్డి (మునుగోడు) ః అధ్యక్షా, మేము ఉపన్యాసాలు చేయకుండా కొన్ని సూచనలు మాత్రమే చేస్తాం . ముఖ్యంగా ఈ స్వయం సహాయక కార్యక్రమం రాష్ట్రంలో ఒక ఉద్యమంగా రూపొందిన మాట వాస్తవం . నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత పావలా వడ్డీ పథకానికి అన్ని గ్రామాలలో కాస్త ప్రచారం జరగడం, ఆదరణ రావడం, దానికి అనుగుణంగా ఈరోజు స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీతో అత్యధికంగా రుణాలు ఇప్పించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన మాట వాస్తవమే. ఈ రుణ మేళా కార్యక్రమాలు సంవత్సరానికి రెండు, మూడు పర్యాయాలు పెట్టి వారికి రుణాలు ఇస్తున్న మాట కూడా వాస్తవమే. రుణ మేళా కార్యక్రమంలో శాంక్షన్ లెటర్స్ ఇస్తున్నారు గాని తర్వాత కొన్ని ఇబ్బందుల వస్తున్నాయి. ఈ బ్యాంకుల్లో సిబ్బంది లేకపోవడం, అన్ని ప్రాంతాలలో ఈ బ్యాంకులు లేకపోవడం వల్ల కాస్త వెనుకబడిన ప్రాంతాలలో ఈ రుణం సక్రమంగా అన్ని సంఘాలకు అందడం లేదనే విషయాన్ని గౌరవ మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈ బ్యాంకు సిబ్బంది కొరతతో కొన్ని సార్లు మన సిసి లే డాక్యుమెంట్లు వ్రాస్తున్నారు. వ్రాయకపోతే అప్పు కూడా ఇవ్వడం లేదు. కాబట్టి బ్యాంకు సిబ్బందిని ఇందులో ఒక భాగంగా తీసుకుని రుణాలు సకాలంలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. బుక్స్ రాయడానికి, రెగ్యులర్‌గా సమావేశం కావడానికి వీళ్లు ఎవరింట్లో ఒకరింట్లో సమావేశమవుతున్నారు. ఒక గ్రామంలో చాలా సంఘాలుంటాయి, కాబట్టి వీరికి తప్పనిసరిగా గ్రామానికి ఒక భవనం ప్రత్యేకంగా నిర్మించి ఇస్తే, రెగ్యులర్‌గా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రిగారు ఆమేరకు హామీ ఇవ్వాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పావలా వడ్డీ కార్యక్రమం ఎక్రమంగా కట్టిన వారికే వర్తిస్తుంది.

మ.12.50

కాస్త లేటు అయిన వారికి వర్తించడం లేదు. సభ్యులు పావలా వడ్డీకి తీసుకొని అధికవడ్డీ ద్వారా ఆదాయం పొందుతున్నారు. తీసుకున్న డబ్బును ఏమి చేయాలో ట్రెయినింగ్ ఇవ్వాలి. కుటీర పరిశ్రమలు, చిన్న చిన్న పరిశ్రమల ద్వారా డబ్బును పెంచుకోవడానికి అవకాశం కలిగేట్టు మహిళా సంఘాలకు కొంత ట్రెయినింగ్ ఇవ్వాలి. పరిశ్రమల వైపు వారి దృష్టిని మళ్లించడానికి కృషి చేయాలి. గొర్రెలు, బర్రెలు కొనుగోలు చేయడానికి రుణాలు కల్పించాలి. గఫూర్‌గారు చెప్పినట్లు పరిమితమైన సంఘాలు మాత్రమే మార్కెటింగ్ చేస్తున్నాయి. అన్ని సంఘాలకు, కుటీర పరిశ్రమలకు మార్కెటింగ్ చేయడంలో అవకాశాలు కలిగించాలి.

అన్ని సంఘాలకు గ్యాసు సిలిండర్సు ఇచ్చి ప్రోత్సహించాలి. అందరికీ గ్యాసు సిలిండర్లు లేక గొడవలు జరుగుతున్నాయి. మహిళలందరికీ గ్యాసు సిలిండర్సు ఇప్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి. కమ్యూనిటీ నిర్వహణ భీమా పథకం ఇంకా అమలు జరగడం లేదు. అమలు జరుగుతున్నట్టుగా పొందుపరచబడింది. కమ్యూనిటీ భీమా పథకం ఈ మహిళలకు ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుంది. రివాల్వింగ్ ఫండ్ కొంతవరకు ఇస్తున్నారు. పావలా వడ్డీ, రివాల్వింగ్ ఫండ్ అన్ని సంఘాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

جناب محمد معظم خان۔ قواعد 304 کے تحت منسٹر صاحب نے اپنے جواب میں کہا کہ حکومت نے آندھرا پردیش کے خواتین کے لئے 100 کروڑ روپیے مختص کئے ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ آج سارے آندھرا پردیش میں مسلم خواتین کافی تکالیف اٹھا رہے ہیں۔ ڈوموا گروپ اور دیگر گروپ ہر جگہ رکھے جارہے ہیں۔ مسلم عورتوں کے لئے کوئی گروپ نہیں ہے۔ مسلم خواتین کے لئے کوئی علحدہ فنڈ مختص نہیں کیا گیا۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ مسلم خواتین کے لئے خاص طور پر کچھ پرسنٹیج رکھا جائے۔ ہماری خواتین کافی پریشان ہیں۔ ہماری مائیں اور بہنیں قرضوں کی حصولیابی کے لئے ادھر اُدھر پھر رہے ہیں۔ مینارٹی فینانس کارپوریشن سے رجوع ہوتے ہیں تو انہیں یہ کہا جاتا ہے کہ دوسرے آفس کو جائیں اور وہاں دوسرے آفس میں کہا جاتا ہیکہ دوسرے ڈپارٹمنٹ کو جائیں۔ اس طریقہ سے ان لوگوں کو کافی پریشان کیا جارہا ہے۔ نلگنڈہ میں کافی مسلمان رہتے ہیں۔ وہاں کے مسلم خواتین کا ایک گروپ لون کے لئے درخواست داخل کرنے پر لون نہیں دیا جارہا ہے۔ مجلس اتحادالمسلمین کی طرف سے میں حکومت سے گزارش کرتا ہوں کہ سارے آندھرا پردیش میں عادل آباد اور نظام آباد ڈسٹرکٹ میں ڈوموا کے تحت جو لون دیا گیا ہے اُس کے Figures بتلائیں۔ اور یہ بھی بتلائیں کے کتنے مسلم خواتین کو لون دیا گیا ہے۔ میری حکومت سے گزارش ہیکہ خاص طور پر مسلمان خواتین کے ساتھ آپ انصاف کیجئے تاکہ مسلم خواتین بھی آگے بڑھ سکیں۔

---

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, సుధీర్ఘమైన చర్చ జరిగింది. సోదరీమణి సునితా లక్ష్మారెడ్డిగారు ఇన్‌షియేట్ చేసి వాస్తవంగా పావలా వడ్డీ అనే అంశమని కాకుండా ఇందిరా క్రాంతి పథమునకు సంబంధించిన కార్యక్రమాల గురించి వివరంగా మాట్లాడడం జరిగింది. వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మొట్టమొదటి నుండి మహిళల యొక్క సాధికారిత పెంచేలా వారి కాళ్లపై వారు నిలబడి, అన్ని విధాల తోడ్పడాలనే ఉద్దేశ్యముతో కొన్ని సంవత్సరాల క్రితం నుండి కాంగ్రెసు పార్టీ మహిళలకు ప్రగతితో కూడిన కార్యక్రమాలు చేపట్టడంలో భాగంగా వారి పేర్ల మీద ఇండ్లు ఇవ్వడం, రేషన్ షాప్స్ ఇవ్వడం, డ్వాక్రా అనే పేరుతో 1992లో ఈ కార్యక్రమాలు చేపట్టడం మొదలైంది. తరువాత పికప్ అవుతూ వచ్చింది. దేశంలో మనం అగ్రస్థానంలో ఉన్నాము. ఆరున్నర లక్షలకు పైగా గ్రూప్సు ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షలకు పైన ఉన్న మహిళా సోదరీమణులు సభ్యులుగా ఉన్నారు. దీనిని ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు కాంగ్రెసు పార్టీ ఆనాడు ఒక ఆలోచన చేసి ప్రత్యేకంగా రాజశేఖర్ రెడ్డిగారు సిఎల్‌పి నాయకుడుగా మహిళలు సాధికారిత గురించి మాట్లాడడం జరిగింది. మహిళలకు రుణ సౌకర్యం కల్పించే కార్యక్రమం జరుగుతుంది. మనం దానిని సులంభంగా చేసి వారిపైన భారం పడకుండా ఉండాలంటే, దానికి రాయితీలు ఇస్తే బాగుంటుందని ఆలోచనతో ఆనాడు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగింది. తరువాత ప్రజల దయతో ప్రభుత్వంలోనికి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు పావలా

వడ్డీకి రుణాలు ఇచ్చే కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. 2000-1లో ఎస్‌హెచ్‌జి బ్యాంకు లింకేజ్ క్రింద రు.173.38కోట్లు ఇవ్వడం జరిగింది. 2001-2లో రు.197కోట్లు, 2002-3లో రు.454కోట్లు, 2003-4లో రు.752కోట్లు, 2004-5లో కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలో రు.1017కోట్లు జూలై 1, 2004 వ తేదీ నుండి ఏ గ్రూపులు రుణాలు తీసుకున్నారో వారికి పావలా వడ్డీ వర్తించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2005-6లో రు.2001.42 కోట్లు ఎస్‌హెచ్‌జీ లింకేజ్ ఇవ్వడం జరిగింది.
మ.1-00

ఈ సంవత్సరంలో 3500 వరకు టార్గెట్‌కు గాను ఇప్పటికే మూడు వేలకు పైగా సాధించాం . మార్చి చివరి నాటికి మూడు వేల ఐదువందలు చేరతామనే విశ్వాసముంది. బ్యాంకర్స్ పరుగెత్తుకవచ్చి ఇంత పెద్దఎత్తున ఎందుకు రుణాలు ఎందుకు ఇస్తున్నారు? ఈ డబ్బు రియలైజేషన్ సక్రమంగా జరిగి వారు బ్యాంకుకు చెల్లించవలసిన రుణ వాయిదాలను సవ్యంగా చెల్లిస్తున్నారు కనుకనే ఈరోజు బ్యాంకులవారు రుణాలిస్తున్నారు. అదే విధంగా ఒకరొకరి పేర్లు చెప్పను గానీ సభ్యులు రెయిజ్ చేసిన ప్రశ్నలకు సమాధానాలు చెపుతాను. మొట్టమొదట్లో వాస్తవంగా ప్రభుత్వం సబ్సిడీ ఫోర్స్‌ను, ఇంటరెస్ట్‌తో ఆరు శాతానికి మించకుండా ఇవ్వాలనే ఆలోచనలో ఉండేది. ఎప్పుడైతే ఎనిమిది శాతంగానీ, తొమ్మిది శాతం ఉందో అప్పుడు మేం 5 లేదా 6 శాతానికి మేం ఇస్తే ప్రభుత్వపరంగా గ్రూప్స్‌కు మూడు శాతానికి ఇంటరెస్ట్ పడేది. తరువాత రియలైజ్ అయి రూరల్ బ్యాంక్స్‌లో కోఆపరేటివ్ బ్యాంక్స్‌లో ఇంటరెస్ట్ రేట్లు ఎక్కువగా ఉండడంవలన వెంటనే ఆ నిర్ణయాన్ని మార్చి మహిళలకు కేవలం మూడు శాతం వడ్డీ మాత్రమే విధించేలా, దానికి మించి ఎంత ఎక్కువైనా గానీ ప్రభుత్వమే భరించాలనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఆ విధంగా నిర్ణయం తీసుకొని డబ్బు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం . దీనిలో ఎన్నో టెక్నికాలిటీస్, బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్స్ ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. నేను ఈ రోజు ఆ విషయాన్ని ఘంటాపథంగా చెబుతున్నాను. ఈ కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రిగారు ఏమంటూ మొదలుపెట్టారో గానీ, మైక్రో ఫైనాన్స్ కంపెనీలు ఏవైతే ఉన్నాయో అవి భయపడిపోయాయి. ఎప్పుడైతే మేం స్వయంగా బ్యాంకర్స్‌తో , రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో మేం సంప్రదించి ఈ ట్రాన్సాక్షన్స్‌ను ఏవిధంగా నియంత్రిద్దామని మాట్లాడినపుడు ఈ మైక్రో ఫైనాన్స్ కంపెనీలు ఎంత పవర్‌ఫుల్‌గా ఉన్నాయంటే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాను కూడా ప్రభావితం చేయగలిగే శక్తి వారిలో ఉంది. అయినా మేం భయపడకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గారికి ముఖ్యమంత్రిగారు లేఖ రాసి, కేంద్ర ఆర్థికశాఖా మంత్రిగారికి లేఖ రాసి ఈ సబ్సిడీని తీసివేయాలి, ఇది మంచి పద్ధతి కాదని ఇన్‌ఫ్లుయెన్స్ చేసే ప్రయత్నం చేశాం. దానిని ఎదుర్కొని ఆ తరువాత మండల సమాఖ్యలతో, జిల్లా సమాఖ్యలతో చర్చ జరిపిన పిమ్మట ఈ పేమెంట్‌లు ఎలా చేయాలన్నప్పుడు వాస్తవంగా మేం డైరక్టుగా బ్యాంకులకు పే చేయడానికి సిద్ధమైతే వారు ఏమన్నారంటే మీరు బ్యాంకులకు డైరక్టుగా పే చేస్తే ఆ విషయం మాకు తెలియడంలేదు కనుక మా పోర్షన్ ఆఫ్ ఇంటరెస్ట్‌ను మా సంఘాలకు డైరక్టుగా చెక్కుల ద్వారా ఇస్తే బాగుంటుందని చెప్పిన సమయంలో సంవత్సరానికి రెండు సార్లు సెప్టెంబర్ 30 తరువాత అర్థ సంవత్సరం ఒకసారి, మార్చి చివర రెండవసారి ఈ రెండు ఫిగర్స్ తెప్పించుకొని వెంటనే మేం మండల సమాఖ్యలద్వారా ప్రతి సంఘానికి చెక్కు రూపంలో పంపిణీ చేయడం జరుగుతున్నది. 2006 సెప్టెంబర్ చివరవరకు ఎవరైతే పే చేశారో వారికి రిటర్న్‌గా టోటల్‌గా డబ్బు చెల్లించడం జరిగింది. ఏ ఒక్కటి కూడా పెండింగ్‌లో లేదని ఈ రోజు ఛాలెంజ్ చేస్తున్నాను. మార్చి చివరవి రిపోర్ట్స్ మాకు ఏప్రిల్‌లో వస్తాయి. ఆ తరువాత కూడా వారికి చెల్లింపులు చేయడం జరుగుతుంది.

అయితే కొంతమంది సభ్యులు ఒకటి రెండు ఇష్యూలు లేవనెత్తారు. మీరు కేవలం తక్కువ వడ్డీతో ఇచ్చి, వారు ఎక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చుకుని బాగుపడుతున్నారు తప్ప ఇది ప్రయోగాత్మకంగా జరగడంలేదని, వారికి శిక్షణ ఇవ్వాలని కొంతమంది సూచించారు. నేను దానితో టోటల్‌గా ఏకీభవించను గానీ కొన్ని చోట్ల కొన్ని సార్లు జరుగుతూ ఉంది. ప్రతి జిల్లాలో శిక్షణా సంస్థలున్నాయి. ఈ రోజు డ్వాక్రా సరస్ ఎగ్జిబిషన్స్ చూస్తున్నారు. డ్వాక్రా మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి, వారు ఉత్పత్తి చేసిన ఉత్పత్తులతో ఈరోజు అంతర్జాతీయ ప్రదర్శనలలో డ్వాక్రా మహిళలు పాల్గొంటున్నారు. ఇదే కాకుండా అగ్రికల్చరల్ మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్‌లోకూడా వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి కావలసిన సదుపాయాలు ఇచ్చి ఇంటర్వీన్‌కావడం చేస్తున్నాం . ఈ రకంగా కేవలం డబ్బులు ఇవ్వడమే కాదు వారు అన్ని విధాలా ప్రభుత్వ ఆలోచన వారికి పని కలిగి ఉండాలి. వారికి యాక్టివిటీ ఉండాలి. కే వలం వారు డబ్బులు తీసుకొని ఏదో చేయడమే కాకుండా వ్యవసాయం, మార్కెటింగ్‌తోబాటు వివిధ ఆర్టిసాన్ యాక్టివిటీస్‌లో వారు నిమగ్నమై ఉన్నారనే మాట వాస్తవమని నేను మనవి చేస్తున్నాను.

అదే విధంగా రివాల్వింగ్ ఫండ్ గురించి మాట్లాడుతూ రివాల్వింగ్ ఫండ్ ఇవ్వడంలేదని కొందరు సభ్యులు అంటున్నారు. రివాల్వింగ్ ఫండ్ ఇవ్వలేదని వారికి ఎందుకు అనుమానం వస్తున్నదో నాకు అర్థం కావడంలేదు కానీ రివాల్వింగ్ ఫండ్ మేం ఇస్తున్నాం . అయితే సంఘాలు ఏవిధంగా పెరుగుతున్నాయంటే మనకు 2004-05లో ఇరవై కోట్ల యాభై తొమ్మిది లక్షలు రివాల్వింగ్ ఫండ్ కేటాయించగా, 2005-06లో 27.59 కోట్లు, 2006-07లో 27.59 కోట్ల మరలా కేటాయించాము. ఇలా ప్రతి సంవత్సరం కేటాయిస్తూనే ఉన్నాం . అదే విధంగా గ్రూప్స్‌ను కూడా పెద్దఎత్తున పెంచుతున్నాం . అదే రకంగా సీఐఎఫ్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 500 కోట్ల రూపాయలకుపైగా ఈ సంఘాలకు ఇవ్వబడిందని మనవి చేస్తున్నాను.

మ.1-10

నేను ఈ రోజు థ్రిఫ్ట్ గురించి ఎంతో గర్వంగా చెబుతున్నాను. మీరు ఈరోజు మహిళా సంఘాలు పొదుపుచేసిన మొత్తాలు గమనించినట్లయితే 1500 కోట్ల రూపాయలకు పైగా ఉంటుదని తెలియజేస్తున్నాను. ఈ రోజు వారు ఛానలైజ్ అయ్యారు. ఇటీవల ముఖ్యమంత్రిగారు ఒక రెవ్యూ మీటింగ్ పెట్టి ఆరున్నర లక్షల గ్రూప్స్ ఉన్నాయంటున్నారు, 85 లక్షల మహిళలు ఆ గ్రూప్‌లలో ఉన్నారంటున్నారు దీనిని డబుల్ చేయడానికి ఏమి చేస్తారని నన్ను ప్రశ్నించి, అధికారులతో మాట్లాడి చేయమన్నారు. అప్పుడు నేను ఒక మహిళ కూడా గ్రూప్‌లో లేకుండా ఉండరని అందరూ సభ్యులవుతారని చెప్పాను. ఎందుకంటే పాపులేషన్‌లో సగమైనా ఫర్వాలేదన్నారు. దానికోసం పావలా వడ్డీకోసం వంద కోట్లు కేటాయించాం, ఆ మొత్తం చాలకపోతే ఇరవై, ముప్పై కోట్లు తక్కువైతే ఇస్తాం . అదే విధంగా సంఖ్య పెరిగితే దానికి ఎంతైనా ఇద్దాం కానీ మహిళల జీవితాలలో వెలుగు ఉండాలి, వారి జీవితాలు కూడా ఛానలైజ్ అయి సరైన మార్గంలో నడవాలనే భావనతో వారు సహృ దయంతో చెబితే మేం తరువాత సమీక్షా సమావేశం కూడా పెట్టడం జరిగింది. కనీసం రానున్న రెండు సంవత్సరాల లోపల మూడు లక్షల గ్రూపులను తయారుచేయాలని నిర్ణయించుకున్నాం . ఎనభై లక్షలున్న ఈ గ్రూపులను రెండు సంవత్సరాల లోపల కనీసం కోటీ ఇరవై ఐదు లక్షలకు మొబిలైజ్ చేస్తామనే ఆలోచనతో ధైర్యంగా ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను. అంతే కాకుండా సభ్యులు ఇంకా కొన్ని సూచనలు చేశారు. బేసిక్‌గా ఒకటి అర్థం చేసుకోవలసినదేమంటే దీనిలో ఏ మహిళలైతే పాపం ఏ పనీ లేకుండా ఎక్కువ హౌస్ వైఫ్స్‌గా ఉంటూ, లేదా ఏమీ పని లేక సోది చెప్పుకోవడం, ముచ్చట్లు చెప్పుకొనేలాంటి వారినందరినీ ఈ

రోజు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా చాలా బిజీ అయి ప్రయోగాత్మకమైన జీవితం గడుపుతూ వారికి ఒక ప్రాధాన్యత సంతరించుకొని ఆనాడు రాజీవ్ గాంధీగారు కన్న కలలద్వారా ముప్పై మూడు శాతం మహిళలకు స్థానిక సంస్థలలో పదవులు కేటాయించడం ద్వారా సాధికారిత తోబాటు వారు నాయకత్వాన్ని పొందుతూ ఈరోజు మహిళలకు ఒక గొప్ప స్థానాన్ని ఈ దేశంలో పెట్టాలనే భావనతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మీద్వారా తెలియజేస్తున్నాను.

ఈ రోజు మిత్రులు గఫూర్‌గారు బంగ్లాదేశ్ గురించి చెప్పారు. బంగ్లాదేశ్‌లో బాగా జరుగుతోంది. చాలా కాలంగా అక్కడ అభివృద్ధి జరుగుతున్నది. బంగ్లాదేశ్ అధికారులు వచ్చి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఇక్కడి కార్యక్రమాలు చూసి ఆంధ్ర రాష్ట్రంలో ఇంత పెద్ద నెట్‌వర్క్ ఉందా అని ఆశ్చర్యపోయారు. అదే విధంగా మా శాఖాధికారులు అనగా ముఖ్య కార్యదర్శి, ప్రధాన కార్యనిర్వహణాధికారి కూడా అధికారుల గ్యాలరీలో కూర్చుని ఉన్నారు. నేను వారితో పనిచేయలేకపోతున్నాను. ఎందుకంటే ప్రతి రోజూ దేశంలోని ఏదో ఒక రాష్ట్రం నుంచి పిలుపు వస్తుంది. ముఖ్యమంత్రిగారి పేషి నుంచి కూడా నోట్ వస్తుంది పంచాయతీరాజ్ అధికారులను నాలుగు రోజులు అక్కడికి, ఇక్కడికి పంపించమని అనగా తమిళనాడుకు లేదా ఇతర రాష్ట్రాలకు. ఆ విషయాన్ని నేను గర్వంగా చెబుతున్నాను. ఈ అంశంపైన మీరందరూ ఇచ్చే మంచి సలహాలు స్వీకరిస్తాము.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ఒక్క సలహా ఇస్తాను.

శ్రీ డి.శ్రీనివాస్ః అందరి సలహాలు తీసుకుంటాం. ఇది ఒక చక్కని ఉద్దేశంతో, సాంక్టిటీతో, ఒక పద్ధతిలో ఒక నిజమైన రాజకీయం లేకుండా కార్యక్రమాలు అమలుపరుస్తున్నాం. ఈ రోజు ఈ దేశంలో ప్రతి రాజకీయనాయకుడు రాజకీయ ఆలోచనలు చేస్తాడు. ప్రతి రాజకీయవేత్త నావారు, నా వర్గానికి సంబంధించినవారు, నా పార్టీకి సంబంధించినవారని ఆలోచన చేస్తారు. Here is one man above all, he has been always thinking of saturation. సాట్యురేషన్ అన్నప్పుడు పార్టీ అనేది లేకుండా పోతుంది. దానిలో భాగంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు ఇప్పుడు బ్యాంకర్లు ముందుకు వచ్చి ఒక్కొక్క మండలంలో ఒక్కో గ్రామాన్ని వారి వారి సర్వీస్ ఏరియాను బట్టి సాట్యురేషన్ చేయడానికి సిద్ధమయ్యారు. అలా ప్రతి మండలంలో కనీసం ఒక గ్రామం అనగా సర్వీస్ ఏరియాల్ ఏవైతే ఉన్నాయో వాటిని టేకప్ చేయడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను. శ్రీమతి ఇందిరాగాంధీగారు, రాజీవ్‌గాంధీ గారు ఇచ్చిన స్ఫూర్తితో శ్రీ పీవీ నరసింహారావుగారు 1992లో ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర రాష్ట్రంలో పుంజుకొని ముందుకు పోతున్నది. దీనిలో అన్ని వర్గాలవారు ఉన్నారు. ఇంతకు ముందు ఎంఐఎం సభ్యులు మాట్లాడుతూ మహిళలకు ఎంత మందికి ఇచ్చారని అడిగారు. చాలా మందికి ఇచ్చాం . వేల సంఖ్యలో ఇచ్చాం. దానికి ప్రత్యేకమైన లిస్ట్ అనేది లేదు కానీ నేను జిల్లాలకు వెళ్లినప్పుడు జిల్లాల్లో చూస్తుంటాను. దీనిలో ఒక్కటి మాత్రం అంగీకరించాలి. అర్బన్ ఏరియాలో ఈ పథకం కొంచెం బలహీనంగా ఉంది. బేసిగ్గా ఈ కార్యక్రమం గ్రామాలకు సంబంధించినది కావున అర్బన్ ఏరియాలలో వీక్‌గా ఉంది. ఇటీవల ఒకటి, రెండు సంవత్సరాలనుంచి పట్టణ ప్రాంతాలలో కూడా దృష్టి కేంద్రీకరించడం జరుగుతుంది. మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ డెవలప్‌మెంట్ ద్వారా రూరల్ ఏరియాస్‌తో సమానంగా చేయాలనే భావనతో ముందుకు వెళుతున్నాం. ఏదేమైనప్పటికీ ప్రభుత్వం డబ్బు ఖర్చు పెట్టడమనేది ఒకటే ఉద్దేశం కాదు. ఆ డబ్బు ఉపయోగపడాలి. ఆ డబ్బు ద్వారా ఏ ఉద్దేశంతో కార్యక్రమాలు చేపడుతున్నామో ఆ ఉద్దేశం నెరవేరాలి. ప్రజలు పైకి రావాలి. వారి సాధికారిత పెరగాలి. వారికంటూ ఒక స్థానాన్ని ఈ దేశంలో కల్పించాలి. మన నాయకులు ఇందిరా గాంధీ గారు, సోనియా గాంధీగారు కన్న కలలు వారి ఆదేశాలు ఈ

ప్రభుత్వానికి ఉన్నాయో, వాటికొరకు మహిళలు సాధికారిత సాధించడానికి ఖచ్చితంగా ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నదని తెలియజేస్తూ ఇంకా ఏమైనా వివరణలు కావాలంటే అంటే అడగమని గౌరవసభ్యులకు కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, 1976లో కేంద్రంలో శ్రీమతి ఇందిరా గాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఒక మాట అన్నారు. వారు పన్నెండు అంశాల కార్యక్రమం తీసుకున్నారు. ఈ విషయాన్ని మీరందరూ వినవలసిందిగా కోరుతున్నాను. మద్యపానానికి సంబంధించిన దురాచారాలను మన సమాజం నుంచి రూపుమాపేవరకు మహిళలకు సాధికారిత రాబోదని శ్రీమతి ఇందిరా గాంధీగారు ఆ రోజు అన్న అంశాన్ని మీరు అనేక రకాలుగా చెప్పారు. పావలా వడ్డీ విషయం చెప్పారు. అదే విధంగా మీ ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా చెప్పారు. మద్యపానానికి బానిసలైనందువల్ల ముఖ్యంగా మహిళలు ఇబ్బందిపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ గుర్తించింది. మద్యపానానికి బానిసలు కావడం వల్ల కలిగే ఇబ్బందులను ప్రజలకు తెలియజేయడానికి బెల్ట్ షాపుల మూసివేతకు, పబ్బులు, బార్లు అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోవడానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఉద్యమం చేపడుతుంది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మహిళల సంక్షేమం గురించి మంత్రిగారు చెప్పారు. మహిళల సాధికారిత గురించి చెప్పారు. మహిళలను పైకి తీసుకొస్తామని చెప్పారు. మీరు అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాల కాలంలో మద్యపానం వినియోగం ముప్పై మూడు శాతం పెరుగుతుంటే, దీనివలన మహిళలకు నష్టం జరుగుతుంటే ఏ విధంగా మీరు మహిళలకు సాధికారిత ఇస్తున్నారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. మీరు అనేక విషయాలు ఇంతకు ముందు చెప్పారు.....

(మైక్ కట్ చేయబడింది)

(శ్రీ జి.కిషన్‌రెడ్డి నుంచి అంతరాయం)

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డిః అధ్యక్షా, వారు చెప్పదలచుకున్నది డిమాండ్స్‌లో మాట్లాడవచ్చు. ఈ సభకు కొన్ని సాంప్రదాయాలున్నాయి. మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం కాదు. కిషన్‌రెడ్డిగారు మొట్టమొదటిసారిగా శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. ఇది మంచి పద్ధతి కాదు.

మ. 1.20

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ముందు మన కిషన్ రెడ్డి గారి విషయం మాట్లాడుతాను. ఇందిరా గాంధి గారు గాని సమాజంలో స్పృహ ఉన్న ఏ ఒక్కరు గాని మద్యపానం బీద వాళ్ల యొక్క ఆర్థిక స్థితిగతులను క్రుంగదీస్తుంది అనే వషయం ఒప్పుకుంటారు. ఇది ఒక పెద్ద సాంఘిక దురాచారంగా దీనిని పరిగణించవలసిన అవసరం ఉంటుందని అనుకోవాలి. మద్యపానాన్ని నిషేధించడానికి ఎటువంటి చర్యలు వీలవుతాయో అటువంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో ఏ విధమైన తేడా ఉండదు. మా ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా పొందుపరచడం జరిగింది. నేను పాత విషయాలలోకి పోదలచుకోలేదు. ఇంతకుముందున్న ప్రభుత్వాలు అధికారంలోకి రావడానికి మద్యపానాన్ని వాడుకున్నారు. అధికారంలోకి వచ్చినతరువాత మద్యపాన నిషేధాన్ని పూర్తిగా గండికొట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అంటే 1994వ సంవత్సరం కంటే ముందు ఒక వార్తాపత్రిక, ప్రధానంగా మద్యపానాన్ని నిషేధించాలని ఆరోజు ఒక పెద్ద ఉద్యమాన్ని జరిపారు. ఎన్.టి.

రామారావు గారు తరువాత, చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చినతరువాత మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసినప్పుడు మంచి సమయంలో మంచి నిర్ణయం తీసుకున్నారని ఆ పత్రిక రాసింది. వాటి జోలికి నేను పోదలచుకోలేదు. మద్యపానం బీద వాళ్ల ఆర్థిక స్థితిగతులను క్రుంగదీస్తుందనే విషయాన్ని తప్పనిసరిగా ఒప్పుకుంటున్నాము. ఇందిరా గాంధి గారు ఆ విషయంలో చాలా గట్టిగా అభిప్రాయపడేవారు. మేము ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన మేరకు తప్పనిసరిగా మద్యపానాన్ని దశల వారీగా తగ్గించే ప్రయత్నం చేస్తాము. నా దగ్గర అన్ని డీటెయిల్స్ ఇప్పుడు లేవు. గడచిన మూడు సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో షాపులు, బారులు తగ్గాయి. ఆదాయం చూసుకుంటే షాప్స్, బార్స్ పెంచేవాళ్లం. షాప్స్, బారులు తగ్గించడమే కాకుండా బెల్ట్ షాప్స్ విషయంలో ఎక్కడెక్కడైతే మా దృష్టికి వచ్చాయో అక్కడ బెల్ట్ షాపులు తీసే విషయంలో ఏ మాత్రం వెనుకాడడం లేదు. ఫలానా చోట ఉన్నాయని చెబితే I will organize the special raids and see that the belt shops wherever they are operating illegally would be removed with immediate effect. అందులో ఏమాత్రం తేడా ఉండదు. Please send it in writing to me. I will organize the special raids on them and see that they are removed.

అధ్యక్షా, షాపులు గాని బారులు గాని ఈ మూడు సంవత్సరాలలో వాటి నంబర్ ఈ రాష్ట్రంలో తగ్గింది. I am going on record. ఇంకా తగ్గించే ఏర్పాటు చేస్తున్నాము. పాత ఫిగర్స్‌లోకి వెళ్లే ప్రయత్నం మేము చెయ్యడం లేదు. ఇవ్వాళ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో మహిళా లోకాన్ని అభినందిస్తూ they are to grow from strength to strength. అన్ని విధాలుగా సాధికారత సాధించాలని, కేవలం మాటల్లో కాక చేతల్లో ఉండాలని చెబుతున్నాను. నిజమైన సాధికారత వారికి సంబంధించిన ప్రతి ప్రయోజనం వచ్చినప్పుడే వస్తుంది. నా ఇంట్లో ఆడపిల్ల పుడితే లక్ష్మి పుట్టింది అని తల్లిదండ్రులు భావించినప్పుడు పూర్తి సాధికారత వస్తుంది. ఆడపిల్ల పుట్టడం అంటే అదేదో బరువు అని ఏ తల్లిదండ్రులు భావించకూడదు. అటువంటి పరిస్థితి తీసుకురావడానికి చాలా గట్టిగా కృషిచేస్తున్నాము. ఇందులో తేడా లేదు. ఎంత వ్యయప్రయాసకైనా ఓర్చి మహిళ ,నా అక్క చెల్లి ఏ ఒక్కరి కళ్లల్లో కన్నీళ్లు రాకుండా చూడండి, వారి భర్తల ఆదాయానికి ఏ మాత్రం తక్కువ లేకుండా వారి ఆదాయం పెరగాలి అని మా అధ్యక్షురాలు సోనియాగాంధి గారు అంటారు. దీని గురించి రాష్ట్రప్రభుత్వం ఎంత వ్యయప్రయాసకైనా వెనుకాడొద్దని సోనియాగాంధి గారు ఒకటికి పది సార్లు చెపారు. ఆ స్ఫూర్తితో పనిచేస్తున్నాము. ఇంతకు ముందు డి. శ్రీనివాస్ గారు చెప్పారు. రివాల్వింగ్ ఫండ్ విషయం గురించి గౌరవనీయ పద్మా దేవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ మేము ఇవ్వడం లేదని అంటున్నారు. అది తప్పు అధ్యక్షా. 2004-05 వ సంవత్సరంలో 20 కోట్ల 60 లక్షలు, 2005-06 వ సంవత్సరంలో 27 కోట్ల 60 లక్షలు, 2006-07 వ సంవత్సరంలో 27 కోట్ల 60 లక్షలిచ్చాము. వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో కూడా మళ్లీ అంత పెట్టాము. ఈ రివాల్వింగ్ ఫండ్ ఒకటే కాదు. గడచిన మూడు సంవత్సరాలలో, ఈ సంవత్సరంతో కలిపి కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ 2004-05 సంవత్సరంలో 210 కోట్ల రూపాయలు ఇచ్చాము. 2005-06 సంవత్సరంలో 179 కోట్ల రూపాయలు ఇచ్చాము. ఈ సంవత్సరం కూడా 110 కోట్ల రూపాయల వరకు ఖర్చు పెడుతున్నాము. అన్నిటికంటే ప్రధానంగా గవర్నమెంట్‌కు సంబంధించిన మోస్ట్ ఇన్నోవేటీవ్ ఐడియాస్ ఎట్లా బయటకి వస్తాయనే విషయాన్ని గమనించాలి. ఏదో విధంగా గవర్నమెంట్, తమ దగ్గర ఉన్న డబ్బులను ఖర్చు పెట్టి చేతులు దులుపుకోవడం కాదు. Government should act in a very innovative way. ఒక పాలసి లాంటి ఛేంజ్ ...

అధ్యక్షా, Banks are flushed with money. బ్యాంకుల దగ్గర నుండి ఎంత ఎక్కువగా పెట్టుబడులు తీసుకొచ్చి పేద మహిళలకు ఇప్పించగలిగితే అంత ఎక్కువ మేలు జరుగుతుంది. కేవలం మాటల

వల్ల సాధికారత రాదు. ఒక గొర్రె కొనాలన్నా, ఒక బర్రె కొనాలన్నా లేక చిన్న వ్యాపారం చెయ్యాలన్నా పెట్టుబడి కావాలి. పెట్టుబడి సరసమైన వడ్డీకి మనకు దొరకాలి. బ్యాంకుల దగ్గర ఎంత డబ్బు ఉన్నా అప్పు ఇవ్వడానికి వెనుకా ముందాడుతుంటారు. ఇచ్చిన అప్పు తప్పనిసరిగా వెనక్కి వస్తుందంటే ఎంతైనా ఇస్తారు. The whole crux of the problem is this. బ్యాంకర్స్‌కి కాన్ఫిడెన్స్ రావాలి. మన మహిళల్లో డిసిప్లెన్ పెరగాలి. పావలా వడ్డీ అనే కాన్సెప్ట్ ఆషామాషిగా వచ్చింది కాదు. Some research work is being done in this regard. వీళ్లకు సంబంధించిన డిసిప్లెన్ పెరగాలంటే అందుకే this pavala vaddi (Rs. 0.25) is straight away connected to their prompt repayment. ఎప్పుడైతే మహిళా గ్రూప్ ప్రాంప్ట్‌గా రీపేమెంట్ చేస్తారో, ఇవ్వవలసిన రోజుకు తప్పనిసరిగా వెనక్కి కట్టే కార్యక్రమం చేస్తారో అప్పుడు బ్యాంకర్స్ డబ్బు ఇవ్వడానికి ముందుకు వస్తారు. మా డబ్బు క్షేమంగా వెనక్కి వస్తుందా అని బ్యాంకర్స్ ఆలోచిస్తుంటారు. మేము వాళ్ల చుట్టూ తిరగవలసి వస్తుందా లేక వాళ్లంతట వాళ్లు వచ్చి సమయానికి కడుతున్నారని వారు చూస్తుంటారు. నేను చాలా జిల్లాలలో అడిగాను. ఈ మధ్య కాలంలో శ్రీకాకుళంలో జిల్లా రెవ్యూ జరిగినప్పుడు బ్యాంకర్స్‌ని అడిగాను. What is our experience about 3% interest అని అడిగాను. ఇంతకు ముందు డ్వాక్రా మహిళలకు రుణాలిచ్చినప్పుడు, ఆ రీపేమెంట్ కోసం మేము వాళ్ల చుట్టూ తిరగవలసి వచ్చేది, ఇప్పుడు వాళ్లంతట వాళ్లు వారం రోజుల ముందు వచ్చి వాళ్లు కట్టవలసిన డబ్బు ప్రాంప్ట్‌గా పే చేస్తున్నారు, క్రమశిక్షణ చాలా పెరిగిందని చెప్పారు. శ్రీనివాస్ గారు చెప్పారు. అంతకు ముందు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో 753 కోట్ల రూపాయలు ఇచ్చింది, మేము వచ్చిన మొదటి సంవత్సరంలో బ్యాంకులు, డ్వాక్రా మహిళలకిచ్చిన రుణాలు 1115 కోట్లు మట్టుకే. తరువాత సంవత్సరానికి 2001 కోటికి పెరిగింది అంటే almost 100% growth in bank financing అంటే this is something phenomenon. 100% గ్రోత్ పెరగడానికి కారణం ఈ డ్వాక్రా మహిళలలో డిసిప్లెన్ పెరిగింది. బ్యాంకర్స్‌లో నమ్మకం వచ్చింది కాబట్టే ఒకే సంవత్సరం 100% పెరిగింది. పోయిన సంవత్సరం బ్యాంకుల నుండి రెండు వేల కోట్ల రూపాయలు రుణం ఇప్పించే కార్యక్రమం చేస్తే, ఈ సంవత్సరం 3500కోట్ల రూపాయలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. వచ్చే సంవత్సరం 5 వేల కోట్లరూపాయలకు పైగా పెరుగుతుంది. 5 వేల కోట్ల రూపాయల పైచిలుకు ఉంటుందని మొన్ననే బ్యాంకర్స్ మాట్లాడారు. వాళ్లంతట వాళ్లే మాట్లాడారు. పావలా వడ్డీకి మేమిచ్చే సబ్సిడి ఎంత? 2004-05 సంవత్సరంలో పది కోట్ల రూపాయల మట్టుకు ఇచ్చాము. 2005-06 సంవత్సరంలో 52 కోట్ల రూపాయలు ఇచ్చాము. ఈ సంవత్సరంలో ఇప్పటికీ 36 కోట్ల రూపాయలు ఇచ్చాము. మరో ముప్పై ఆరు కోట్ల రూపాయలు ఇవ్వబోతున్నాము. వచ్చే సంవత్సరానికి బడ్జెట్‌లో వంద కోట్ల రూపాయలు పెట్టుకున్నాము. మా వాళ్ల లెక్క ప్రకారం, ఇంకా మరో 77 కోట్ల రూపాయలు అదనంగా కావాలని అంటున్నారు. వంద కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ఉన్నా 177 కోట్లు ఖర్చు పెట్టడానికి వెనుకాడము. 2008-09 సంవత్సరంలో మూడు వందల కోట్లరూపాయలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాము. మూడు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా బ్యాంకర్ల దగ్గర నుండి 3500 కోట్లు, 5000 కోట్లు ఆ విధంగా తీసుకొచ్చి ఒకొక్క గ్రూపుకు ఎంత ఎక్కువగా వీలుంటే అంత ఎక్కువగా వాళ్లు అబ్జార్బ్ చేసుకునే కెపాసిటీని పెంచుతున్నాము. ఒక బర్రె కావాలంటే 20 వేల రూపాయలు కావాలి, ఒక ఆవు కొనాలంటే 30 వేల రూపాయలు అవుతుంది. ఒక గ్రూప్‌కు సంబంధించిన అబ్జార్ప్షన్ కెపాసిటీ ఏ మేరకు పెరిగిందంటే 80 వేల నుండి లక్షా ఇరవై వేల రూపాయల వరకు డిఫరెంట్ జిల్లాలలో ఒకొక్క గ్రూప్ అబ్జార్బ్ చేసుకుంటున్నాయి. ఆ మేరకు రుణాలు తీసుకుంటున్నాయి. ఒకొక్క గ్రూపు రెండు లక్షల రూపాయల నుండి నాలుగు లక్షల రూపాయలు తీసుకునే పరిస్థితి రావాలి. ఎంత త్వరగా వీలుంటే అంత త్వరగా తీసుకురావాలి. ఆ విధంగా చేస్తే వారి యొక్క ఆర్థిక స్థితిగతులు బాగుపడతాయని మేము సంపూర్ణంగా విశ్వసిస్తున్నాము.

మ 1.30

ఆ విధమైన పరిస్థితి చేయబోతున్నాము. అధ్యక్షా, ఒక విషయం గమనించండి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు చూస్తే వారు అధికారంలో ఉన్నప్పుడు డ్వాక్రా మహిళలకు సగటున బ్యాంకులు ఇచ్చిన రుణం సంవత్సరానికి రు.335 కోట్లు అయితే మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 5 సంవత్సరాలలో ఇస్తున్న, ఇవ్వబోతున్న వీళ్లకు ఈ లెక్క ప్రకారం చూసుకుంటే వచ్చే సంవత్సరం రు.5000 కోట్లు, పై వచ్చే సంవత్సరం రు.7500 కోట్లు ఆ విధంగా లెక్క వేసి చూసుకుంటే కనీసం రు.3,700 కోట్లు అయినా ఇవ్వగలుగుతాము అనే నమ్మకం మాకు ఉంది. వారు ఇచ్చింది రు.335 కోట్లు అయితే మేము రు.3700 కోట్లు. ఇంత ఎక్కువగా బ్యాంకు రుణాలు ఇప్పించే కార్యక్రమం చేయగలుగుతున్నాము ఛ్ఛిఛ్చిత్ఛ ాజ జీషౌర్భిజీర్భ్ఛ జిజీషజూజీషజ వీరికి సంబంధించిన పెరుగుదల కేవలం బ్యాంకు రుణాల మటుకే పరిమితం చేయడం లేదు. ప్రతి విషయంలోనూ – మొక్కజొన్న కొనుగోలు విషయంలో ఎమ్.ఎస్.పి విషయంలో they really stood as models for everyone of us. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఇక్కడకు వచ్చారు. ప్రపంచ బ్యాంకు అంటేనే కమ్యూనిస్టు సోదరులకు కొంత ఎలర్జీ ఏదో ఉంది.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– మీకూ ఉండేది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తీసుకునే విషయంలో మాకు ఏ విధమైన ఇబ్బంది లేదు. తప్పకుండా తీసుకుంటాము. నేను అక్కడ ఉన్నప్పుడు కూడా చెప్పాను. కానీ ప్రజలకు అయ్యే మేళ్లను గురించి వారు ఏమైనా అభ్యంతర పెడితే మనకు ఉన్న ఆలోచనా విధానంలో ఈ విధంగా ప్రజలకు మేలు అవుతుందీ అంటే దానికి ఏమైనా అభ్యంతరం పెడితే ఆ అభ్యంతరాలను లెక్క పెట్టము అని చెప్పి అన్నాము. మేము ఇస్తున్న ఉచిత విద్యుత్తే అత్యంత పెద్ద ఉదాహరణ.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– ఇచ్చారు కదా సర్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :– వాళ్లు వద్దు అన్నా మేము ఇచ్చామా, లేదా అంటున్నా.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– వారు చెప్పినవన్నీ మీరు చేస్తున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– నో. నో.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– కిరోసిన్ కోత విధించారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– వారు వద్దు అన్నా ఇచ్చామా, లేదా? మేము లెక్క పెట్టం. It is not that we are sub-servants to them. Definitely not.

ఇంకా డ్వాక్రా మహిళలకు సంబంధించిన నిజమైన సాధికారత ఇవ్వాలి మంచి మూవ్‌మెంట్ వచ్చింది. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఇక్కడకు వచ్చినప్పుడు ఈ మూవ్‌మెంట్ యొక్క మంచి చెడ్డలను బాగా గమనించి ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో this should be a model అనుకుని almost ఇతర రాష్ట్రాల నుంచీ,

ఇతర దేశాల నుంచీ 70, 80 మంది ప్రతినిధులను ఇక్కడకు పంపించి ఇక్కడ జరుగుతున్న విప్లవాత్మకమైన మార్పులను గమనించి ఇటువంటి మార్పులే అక్కడ కూడా చేసే పద్ధతిలో చేయమని చెప్పి కోరారు. నిజంగా this is something revolution అని ఈ కార్యక్రమాన్ని ఎంత ఎక్కువగా వీలు ఉంటే అంత ఎక్కువగా చేయాలనే కార్యక్రమం చేస్తున్నాము. డ్వాక్రా మూవ్‌మెంట్ అన్నది మొదలు పెట్టిన పి.వి. నరసింహారావు గారిని ఈ రోజున మనం తలచుకోకపోతే న్యాయం చేసిన వారం కాదు.

*(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచీ చప్పట్లు)*

1991 సంవత్సరంలో ఈ డ్వాక్రా మూవ్‌మెంట్‌ను పూజ్యులు పి.వి. నరసింహారావు గారు నెల్లూరు జిల్లాలో ఒక చిన్న *మోడల్ చూసి ఆ రోజు నెల్లూరు కలెక్టర్ ఇటువంటి మోడల్‌మొదలు పెడితే అంటే ప్రభుత్వం ఏ విధంగా ఈ మూవ్‌మెంట్‌కు సహాయపడగలదు అన్న విషయాన్ని గమనిం* చి థ్రిఫ్ట్ గ్రూప్స్ ఏర్పాటు చేసి ఒక జిల్లా కలెక్టర్ అక్కడ మొదలు పెట్టారు. ఆయన మన జిల్లాకు సంబంధించిన ఐ.ఎ.ఎస్ ఆఫీసర్. ఆ కార్యక్రమం ఇంతింతై అన్నట్లుగా బాగా పెరిగింది. ఆ కలెక్టరు ఇప్పుడు ఇక్కడ నా పక్కన ఆఫీసర్స్ గ్యాలరీలో ఉన్నారు. మన రాష్ట్రానికి సంబంధించిన అధికారులు మొత్తం ఇవ్వాళ భారత దేశానికి కానీ, ప్రపంచానికి కానీ మోడల్‌గా తయారైపో యారు. ఒక కొత్త విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టారు. దీనిని బాగా ముందుకు తీసుకువెళ్లే కార్య క్రమం చేయగలగాలి మనం. నిజంగా కూడా అవకాశం ఇస్తే మహిళలు సాధించలేనిది ఏమీ లేదు అన్నది ప్రతి చోట ఇవ్వాళ వారు రుజువు చేసుకుంటున్నారు. మహిళలకు సంబంధించి ప్రతి రంగంలో కూడా మగవారి కంటే ఏ మాత్రం తీసిపోము అని రుజువు చేసుకుంటున్నారు. ఇవ్వాళ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ వీలుంటే అక్కడ మహి ళలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమం చేస్తున్నది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత గడచిన రెండు సంవత్స రాల తొమ్మిది మాసాలలో నాలుగు లక్షల కుటుంబాలకు పైగా అయిదు లక్షల ఎకరాల భూమి ఇస్తే మొత్తానికి మొత్తం మహిళల పేర్లతో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చాము. సాధికారత అన్నది వారి ద్వారానే రావాలన్నది మా ఉద్దేశ్యం. మగవారి చేతులలో ఈ పట్టాలు పెడితే ఎక్కడైనా అన్యాక్రాంతం అయ్యే అవకాశాలు ఉంటాయి, ఆడ వారి చేతులలో ఉంటే అంత తొందరగా కావని ఒక నమ్మకం. అలాగే అధ్యక్షా, గడచిన రెండు సంవత్సరాలలో 12 లక్షలకు పైగా ఇళ్లు కట్టాము. ఈ సంవత్సరం మళ్లీ 20 లక్షల ఇళ్లు కట్టించే కార్యక్రమంలో ఉన్నాము. మేము కట్టించే ప్రతి ఇల్లు కూడా మహిళ పేరుతో ఓనర్‌షిప్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ఆ ఇంటికి సంబంధించిన భూమిని కూడా మహిళ పేరుతో ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ప్రతి చోట కూడా ఎక్కడ వీలుంటే అక్కడ మహిళా సాధికారత అన్నది కేవలం మాటలలో కాదు చేతలలో మేము చేసే ప్రయత్నం చేస్తున్నాము. మా సభ్యు రాలు సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ప్రతి గ్రామంలోనూ బిల్డింగ్ కట్టించే ఏర్పాటు చేయ మని అడిగారు. ఇందిర క్రాంతి పథం పేరుతో జరుగుతున్న ప్రతి కార్యక్రమం మాకు ప్రత్యేకమైన స్ఫూర్తిఉంది. ప్రత్యేకమైన అంకిత భావం ఉంది. ఇందిర క్రాంతి పథం పేరుతో జరుగుతున్న ఈ కార్యక్రమం బాగా ముందుకు పోవాలని ఆశిస్తున్నాము. విశ్వసిస్తున్నాము. మేమైతే ఆలోచిస్తున్నాము కానీ దానికి కావలసిన ఫైనాన్షి యల్ రిక్వైర్‌మెంట్ ఇంకా ప్రొవైడ్ చేసుకోలేకుండా ఉన్నాము. కనీసం ఇందిరమ్మ గ్రామాలలో అన్నా గ్రామ పంచాయతీ బిల్డింగులు లేని ప్రతి గ్రామంలో పంచాయతీ బిల్డింగ్ కట్టాలని, ఆ కట్టే ప్రతి బిల్డింగ్‌లో కూడా ఇందిరా క్రాంతి పథం కొరకు ఒక ప్రత్యేకమైన రూము ఇచ్చి, పంచాయతీ ఆఫీసులో ఒక రూము సపరేట్‌గా ఉండడమే కాకుండా ఒక మీటింగ్ హాల్ కూడా ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు వాడుకునే దానికి ప్రత్యేక మైన పర్మిషన్ ఇప్పించి they should become part of overall development of the village.

(చప్పట్లు)

అది ఒక ఆలోచన. దానికి సంబంధించి మళ్లీ ఇవ్వాళ as of now ఫైనాన్షియల్ రిక్వైర్‌మెంట్ పూర్తిగా చేసుకోలేకపోతున్నాము. అది వచ్చేసింది అని చెప్పి అనుకోవద్దండి. We are trying for it.ప్రతి విషయంలోనూ మా పార్టీకి సంబధించిన నాయకురాలు సోనియా గాంధీ కానీ లేక ఇంతకు ముందు కిషన్ రెడ్డి గారు చెప్పినట్లుగా ఇందిరాగాంధీ గారు ఇచ్చిన స్ఫూర్తికి ఏమాత్రం తగ్గని విధంగా మహిళా సాధికారిత విషయంలో ఇవ్వాళ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన మేము పునరంకితం అవుతామని చెప్పి గట్టిగా ప్రమాణం చేస్తున్నాము.

(చప్పట్లు)

డా. మర్రి శశిధర్ రెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు ప్రత్యేకంగా self help groups గురించి ఉన్నటువంటి రూలు 304 సందర్భంగా ఒక విషయాన్ని ప్రస్తావన చేయాలని చెప్పి భావిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం Micro Finance Sector Development and Regulation Bill అన్నటువంటిది ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలన్నటువంటి ఆలోచన చేసి ఇటీవల కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదం తెలిపింది అనేటువంటి విషయం దీని పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించడం జరిగిందా? ఎందుకంటే దీని వల్ల self help groups కి కొన్ని ఇబ్బందులు వస్తాయి అనేటువంటి మాట వుమన్ ఆర్గనైజేషన్స్ దేశంలో ఉండే చాలా మంది ఇవ్వాళ కేంద్రం ఫైనాన్స్ మినిస్టర్‌కు ఇచ్చినటువంటి మెమోరండమ్‌లో కూడా చెప్పిన మాట పత్రికలలో వచ్చింది.

మ. 140

ప్రత్యేకంగా ఈ బిల్లు వలన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు ఏవిధమైన నష్టం జరగకుండా వుండే విధంగా పొందుపరిచే విధంగా రాష్ట్రం చొరవ తీసుకుంటే బాగుంటుందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మతి యం . పద్మ దేవేందర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చివరిలో మాట్లాడుతూ డ్వాక్రా బిల్డింగ్‌కు సంబంధించి ఆర్థికంగా యిబ్బంది వుందని అన్నారు. మహిళా దినోత్సవ ం సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర మహిళలందరికీ గిఫ్ట్‌గా ఆదర్శ గ్రామాలలో డ్వాక్రా బిల్డింగ్స్ మంజూరు చేయాలని ఒక మహిళగా, మహిళలందరి తరఫున కానుకగా యివ్వాలని అడుగుతున్నాను. అంతే కాకుండా రివాల్వింగ్ ఫండ్‌ను పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాను.

చైర్మన్: అమ్మా మీరు ఆల్‌రెడీ చెప్పారు.

శ్రీమతి యం . పద్మ దేవేందర్ రెడ్డి: రివాల్వింగ్ ఫండ్ పూర్తి స్థాయిలో రావడం లేదు. ముఖ్యమంత్రిగారిని అధికారులనుఅడిగి తెలుసుకోమనండి. బర్రె, గొర్రెల కోసం లోన్స్ యిస్తామంటున్నారు. మిల్క్ కలెక్షన్ సెంటర్స్, మిల్క్ ఛిల్లింగ్ సెంటర్స్ నెలకొల్పకపోతే ప్రయోజనం లేదు. మార్కెటింగ్ వసతులు లేవు. తెలంగాణా జిల్లాలలో ముఖ్యంగా మార్కెటింగ్ వసతులు కల్పించవలసిందిగా కోరుతున్నాను. కమ్యూనిటీ యిన్వెస్ట్‌మెంట్ ఫండ్ గ్రామ గ్రామానికి రావడం లేదు. రావలసిన అవసరం వుంది. అధ్యక్షా, యిప్పుడు బడుగు , బలహీన వర్గాల వారు గ్రూప్స్ చేసుకుంటున్నారు. వీరు గ్రూప్స్ చేసుకున్న తరుణంలో రివాల్వింగ్ ఫండ్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. గిరిజన మహిళలు, ముస్లిం మైనారిటీ మహిళలు గ్రూప్స్‌లో వుండడం లేదు. వారికి తగిన అవగాహన కల్పించి వారిని కూడా గ్రూప్స్‌లో తీసుకోవలసిందిగా కోరుతున్నాను. గిరిజన

మహిళలు కూలి నాలి చేసుకొని  రు. 30, రు.40 దాకా కూలీ డబ్బులు పెట్టుకునే స్థోమత వున్నా, త్రాగుడు విధానానికి లోనవుతున్నారు.

( మైక్ తొలగించడం జరిగింది )

చైర్మన్: దయచేసి కూర్చోండి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఒక ప్రధానాంశాన్ని శశిధర్ రెడ్డిగారు లేవనెత్తడం జరిగింది.  దీన్ని వాస్తవంగా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం గాని, కన్సల్ట్ చేయడం గాని జరగలేదు.  ఈ విషయం ఈరోజే మా దృష్టికి వచ్చింది.  దీన్ని ముఖ్యమంత్రి గారితో డిస్కస్ చేయడం జరుగుతుంది.  ఈ బిల్లు ఏరకంగా వుందో డిటెయిల్స్ మాకు తెలియవు.  నేను జవాబు చెప్పే సందర్భంగా ఒక మాట అన్నాను.  రిజర్వ్  బ్యాంక్ ఆఫ్ ఇండియాను యిన్ఫ్లూయెన్స్ చేసే శక్తి మైక్రో ఫైనాన్స్‌లో వుందని, వారు దాని కోసం ప్రయత్నం కూడా చేశారని చెప్పాను. దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం యిమీడియేట్‌గా స్పందించి  సంబంధిత అధికారులతో మాట్లాడి, అవసరమైతే ముఖ్యమంత్రి స్థాయిలో దీని విషయంలో చర్యలు తీసుకోవలసిన అవసరం వుంటుంది.  తప్పకుండా అది చేసి తీరతాము అని మనవిచేస్తున్నాను.  పద్మాదేవేందర్ రెడ్డి గారు, ఆమెను నేను ఏమీ అనను.  నా కాన్‌స్టిట్యుయెన్సీకి వెళ్లే నడి దారిలో  ఆమె కాన్‌స్టిట్యుయెన్సీ వుంటుంది.  నన్ను పట్టుకోగలరు.  రివాల్వింగ్ ఫండ్‌కి సంబంధించి ఒక ఎమవుంట్ ప్రతి సంవత్సరం కేటాయిస్తూ, యిస్తూ వున్నాము.  దానికి తోడు సిఐయఫ్, పావలావడ్డీకి రుణాలు, ఇలా ఎన్నో రకాలుగా చేస్తున్నాము.  మార్కెటింగ్ డెవలప్‌మెంట్ కొరకు మార్కెటింగ్ కమిషన్ వేశాము.  డయరీ, అన్నీ మనం చేస్తూ వున్నాము.  దయచేసి మీ జిల్లాలో యింటరెస్ట్ తీసుకోండి.  నాకు చాలా ఆనందంగా వుంది ఈ సబ్జెక్ట్ పై ఇంత యింటరెస్టు వున్నందుకు.  మా పిడికి నేను యిన్‌స్ట్రక్షన్స్ యిస్తాను.  గవర్నింగ్ కౌన్సిల్ కూడా వుంది.  ఎంఎల్‌ఏలు అందరూ సభ్యులుగా  వున్నారు.  మీ జిల్లాలో, మీ నియోజకవర్గంలో ఆ మేరకు మీ ఆలోచనలు ఉపయోగించండి.  మీకు ప్రభుత్వ సహకారం పూర్తిగా వుంటుంది .  అదే రకంగా మైనారిటీస్‌లో కూడా ప్రధానంగా కొన్ని ఏరియాస్‌లో ఎక్కువగా వుంటారు.  రూరల్ ఏరియాస్‌లో మైనారిటీస్ బాగానే కవర్ అవుతున్నారు.  అర్బన్ ఏరియాస్‌లో మైనారిటీస్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, సంబంధిత డిపార్ట్‌మెంట్ ద్వారా మైనారిటీ లేడీస్‌ను ఆ ఏరియాస్‌కు పంపించి వారిని యిన్ఫ్లూయెన్స్ చేయడానికి  తగు చర్యలు తీసుకునే విధంగా  ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

## 2007-2008 సం.పు  వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై - చర్చ (కొనసాగింపు)

చైర్మన్: స్త్రీ , శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు డిమాండ్స్‌కు రిప్లయ్ యిస్తారు.

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున రాష్ట్రంలో స్త్రీ అభివృద్ధి, సంక్షేమం, వికలాంగుల సంక్షేమానికి చెందిన బడ్జెట్ పద్దును ఆమోదించుకోవడం  యాదృచ్ఛికమే అయినా దీన్ని ఒక చారిత్రక సందర్భంగా  గుర్తుంచుకోవలసిందిగా గౌరవసభ్యులను కోరుతూ  ఈ అవకాశాన్ని ఈరోజు నాకు యిచ్చినందుకు ముందుగా తమకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 2007-2008 ఆర్థిక సంవత్సరానికి మహిళాభ్యుదయ, శిశు మరియు వికలాంగుల సంక్షేమ శాఖకు రు. 1043 కోట్ల మొత్తానికి బడ్జెట్‌ను కేటాయించవలసిందిగా శాసనసభలో నేను ప్రతిపాదించిన పద్దుపై గౌరవసభ్యులు ఎంతోమంది స్పందించారు, చర్చించారు. చక్కటి సలహాలు యిచ్చారు, సూచనలు చేశారు. కొంతమంది మెచ్చుకున్నారు. మరికొంతమంది నొచ్చుకున్నారు. మెచ్చుకున్న వారికి, నొచ్చుకున్న వారికి అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం, బాల నేరస్థుల సంక్షేమం, వీధి బాలల సంక్షేమం వంటి అత్యంత ప్రాధాన్యత కలిగిన సామాజిక సంబంధమైన శాఖ ఇది అధ్యక్షా. అనాధ మహిళల, పిల్లల పిల్లల సంక్షేమంతోబాటు సమగ్ర శిశు అభ్యున్నతి సేవల్ని అందించవలసిన బాధ్యత ఈ శాఖపై వుందన్న సంగతి గౌరవ సభ్యులందరికి తెలుసు. ఈ బాధ్యతను ప్రభుత్వం అత్యంత నిష్టతో, చిత్తశుద్ధితో, నిబద్ధతతో, అంకితభావంతో నిర్వహిస్తుందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, గౌరవసభ్యులు డాక్టర్ నగేష్ గారు మాట్లాడుతూ స్త్రీ, శిశు సంక్షేమ పధకాల పట్ల గ్రామీణ స్థాయిలో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఈ శాఖకు సంబంధించిన పథకాలను గ్రామ స్థాయిలో ప్రచారం చేయడం జరుగుతోందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అంగన్‌వాడీల ద్వారా అనుబంధ పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతోంది. 6 నెలల నుండి 6 సంవత్సరాల లోపు బాలబాలికలతోపాటు, గర్భవతులకు, పాలిచ్చే తల్లులకు కూడా పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతోందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, గౌరవసభ్యులు దేముడు గారు మాట్లాడుతూ గృహహింస చట్టాన్ని అమలుచేయడానికి జిల్లాకు ఒక్కరే ప్రొటెక్షన్ ఆఫీసర్ని నియమించడం వల్ల నియంత్రణ కష్టమౌతోందని చెప్పారు.

అధ్యక్షా, ఈ విషయాన్ని ప్రభుత్వం కూడా గుర్తించింది. జిల్లాలో మరికొంతమంది ప్రొటెక్షన్ ఆఫీసర్లను నియమిచాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనితోబాటు సర్వీస్ ప్రొవైడర్స్‌కు, పౌరులకు గృ హహింస చట్టం ప్రకారం సమాచారాన్ని చేరవేసే అధికారం కల్పించడం జరిగింది. ఈ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలుచేయడానికి వీలుగా ఈ ఏడాది ప్రత్యేకంగా కోటి రూపాయలు కేటాయించడం జరిగిందని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, అంగన్‌వాడీలను దూరాన్ని బట్టి మంజూరు చేయాలని, మంచి పౌష్టికాహారాన్ని అందించాలని దేముడు గారు కోరారు. అలాగే అధ్యక్షా.

అన్ని ప్రాంతాలకు విస్తరించేలా అంగన్‌వాడీలను ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఈ విషయంలో గౌరవసభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవసభ్యులు గుమ్మడి నర్సయ్య గారు, రాజారావు గారు, పీతల సుజాత గారు మాట్లాడుతూ మహిళల ద్వారానే ఓట్లు గడించి మహిళా సంక్షేమాన్ని విస్మరించారని ఆరోపించారు అధ్యక్షా.

అధ్యక్షా, ఈ ఆరోపణలో కొంత వాస్తవం, కొంత అవాస్తవం వుంది అధ్యక్షా. వాస్తవం ఏమంటే మహిళల ద్వారా ఓట్లు గడించి అధికారంలోకి వచ్చిన విషయం . ఇక అవాస్తవం ఏమంటే ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని విస్మరించారన్నది అధ్యక్షా.

మ.1.50

వాస్తవం ఏమిటంటే, మహిళల ద్వారా ఓట్లు గడిచించి అధికారంలోకి వచ్చామన్న విషయం వాస్తవం . అవాస్తవం ఏమిటంటే, ఈ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని విస్మరించిందని చెప్పడం.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఈ శాఖ బడ్జెట్ రూ.560.36 కోట్లు అయితే, ప్రస్తుతం ప్రతిపాదించింది రూ. 1043 కోట్లు అధ్యక్షా. అంటే గత మూడేళ్లలో ఈ శాఖ బడ్జెట్‌ను మా ప్రభుత్వం రూ. 482.64 కోట్లకు పెంచింది. అంతేకాదు అధ్యక్షా, క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొంటున్న మహిళలకు పునరావాసం కల్పించడానికి జిల్లాల్లో స్వధార్ హోమ్‌ల్ని ప్రారంభించడం జరిగింది. ఈ ఏడాది పాఠశాల సంసిద్ధతా కార్యక్రమం కింద 2,67,413 మంది పిల్లలు అంగన్‌వాడి కేంద్రాల నుండి ప్రాథమిక విద్యా కేంద్రాల్లో చేర్పించబడ్డారు అధ్యక్షా.

అలాగే, అంగన్‌వాడీ కార్యకర్త బీమా యోజన పథకాన్ని ప్రవేశపెట్టాం అధ్యక్షా. రాష్ట్రంలో 35,388 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 31,897 మంది అంగన్‌వాడీ సహాయకులకు ఈ బీమా పథకాన్ని వర్తింపచేస్తున్నాము.

అధ్యక్షా, ఇలా చెప్పుకుంటూపోతే , ఎన్నో పథకాలు, మరెన్నో కార్యక్రమాలు స్త్రీ, శిశు సంక్షేమానికి అమలుచేస్తున్నాం.

గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ వికలాంగులకు 3 శాతం ఉద్యోగాలు కల్పించడానికి ఒక కమీషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. వికలాంగుల పట్ల గౌరవ సభ్యులకు ఉన్న ఆవేదనతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను అధ్యక్షా. అయితే వికలాంగులకు ఉద్యోగాల్లో ఇప్పటికే 3 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నామని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో 3 శాతం రిజర్వేషన్ల ప్రకారం చూస్తే, వికలాంగులకు రావలసిన 2 వేల బ్యాక్‌లాగ్ ఖాళీల్లో 1978 పోస్టుల్ని భర్తీ చేయడం జరిగింది అధ్యక్షా. అలాగే ప్రభుత్వ విద్యా సంస్థల్లో, ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందుతున్న విద్యా సంస్థల్లో కూడా, వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్లను కల్పించడం జరుగుతోంది అధ్యక్షా.

అంతేకాదు అధ్యక్షా, వికలాంగుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంతో నిబద్ధత ఉంది. అందుకే ప్రతి శాఖలోని బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా 3 శాతాన్ని కేటాయించడం జరుగుతోంది. అలాగే అధ్యక్షా, వికలాంగుల సంక్షేమం కోసం వివిధ శాఖల అధికారులతో, ఎన్జీఓలతో, ప్రజా ప్రతినిధులతో నా అధ్యక్షతన ఒక సమన్వయ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షా. ఇటీవలనే ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహించి రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమానికి అమలుజరుగుతున్న వివిధ కార్యక్రమాల్ని సమీక్షించి తగు

నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అధ్యక్షా, రాష్ట్రంలో వికలాంగుల పరికరాలు, కృత్రిమ అవయవాల కోసం గతంలో ఉన్న 85 లక్షల రూ.ల బడ్జెట్‌ను ఈ ఏడాది రూ. 327 లక్షలకు పెంచడం జరిగింది.

అధ్యక్షా, ఇలా చెప్పుకుంటూ పోతే సభా సమయం మొత్తం నాకే కేటాయించవలసి ఉంటుంది. అయినా గౌ.సభ్యులు కిషన్‌రెడ్డిగారు అడిగిన మరో రెండు సమస్యలకు కూడా సమాధానం చెపుతాను.

వికలాంగుల సంక్షేమ కార్యాలయం ఆరవ అంతస్థులో ఉందని, లిఫ్టు నాలుగో అంతస్థు వరకు మాత్రమే ఉందని, దీని వల్ల వికలాంగులకు అసౌకర్యం కలుగుతోందని కిషన్‌రెడ్డిగారు చెప్పారు.

అధ్యక్షా, ఈ విషయం వాస్తవమే. వికలాంగులకు కల్గుతున్న ఈ అసౌకర్యాన్ని గమనించి, కింది అంతస్థులోకి కార్యాలయాన్ని మార్చడానికి చర్యలు తీసుకుంటున్నాము.

అలాగే సకలాంగులు వికలాంగుల్ని పెళ్లి చేసుకుంటే ఇచ్చే పారితోషికాన్ని రూ. 3 వేలకు పైగా పెంచాలని గౌ.సభ్యులు కోరారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని తెలియచేస్తున్నాను.

మరో ముఖ్య విషయాన్ని కిషన్‌రెడ్డిగారు ప్రస్థావించారు. ఆంధ్ర రాష్ట్రం నుంచి మైనర్ బాలికలు ఇతర రాష్ట్రాల్లోని వ్యభిచార గృహాలకు తరలించబడుతున్నారని తెలియచేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి చర్యలు చేపట్టడం జరిగిందని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను అధ్యక్షా.

రాష్ట్రంలోని 1591 పోలీసు స్టేషన్లు ప్రత్యేకంగా ఈ అక్రమ రవాణను నిరోధించడానికి కృషి చేస్తున్నాయి. 2005 సంవత్సరంలో 988 వ్యభిచార గృహాలపై దాడులు జరిపి, 366 కేసుల్ని నమోదు చేసి, 2358 మందిని అరెస్టు చేయడం జరిగింది అధ్యక్షా.

అధ్యక్షా, గౌ.సభ్యులు ఆవేదనతో ఒక మాట అన్నారు. వ్యభిచారంలోకి దింపుతున్న వారికి ఉరిశిక్ష విధించాలని కోరారు. చట్ట రీత్యా ఇంత కంటే పెద్ద శిక్ష ఏమైనా ఉన్నా, విధించడానికి ప్రభుత్వం వెనుకాడదని గౌ.సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, మా శాఖాపరంగా ఇంత అభివృద్ధి చేస్తున్నా, గౌ.సభ్యులు కొన్ని కట్‌మోషన్లు ఇచ్చారు. నిజానికి ఈ కట్‌మోషన్లు ఇవ్వటం భావ్యం కాదన్న సంగతి గౌ.సభ్యులకు కూడా తెలుసు. అయితే సంప్రదాయం ప్రకారం కట్‌మోషన్లు ఇచ్చి ఉంటారని నేను భావిస్తున్నాను. అందుకే దయచేసి ఈ కట్‌మోషన్లను ఉపసంహరించుకుని మా శాఖ బడ్జెట్ డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

తమరు అనుమతిస్తే, కట్‌మోషన్ అభ్యంతరాలకు కూడా నేను సమాధానం చెప్తాను అధ్యక్షా.

గౌ.సభ్యులు సునీతగారు డ్వాక్రా మహిళలకు రివాల్వింగ్ ఫండ్ విడుదల చేయనందుకు నిరసనగా కట్‌మోషన్ ఇచ్చారు. ఈ విషయం మా శాఖకు సంబంధించింది కాదని తెలియచేస్తున్నాను.

అలాగే టి. హరీశ్వర్‌రావుగారు కట్‌మోషన్ ఇస్తూ, ఇందిరమ్మ పథకంలో అంగన్‌వాడీ భవనాలకు నిధులు కేటాయించలేదని, పనులు చేపట్టడం లేదని అన్నారు.

ఛైర్మన్ : కట్‌మోషన్లకు సమాధానాల్ని డిమాండ్ పాస్ చేసేటప్పుడు చెప్పండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : వాళ్లు అడుగుతున్నారు కాబట్టి నేను చెపుతున్నాను అధ్యక్షా. వారు ఇచ్చిన కట్‌మోషన్స్ అన్నింటికి నేను సమాధానం ఇవ్వగలను. వారి సందేహాల్ని నేను నివృత్తి చేయగలను.

ఛైర్మన్ : వద్దులేండి. రేపు చెప్పండి.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అయితే సరే, కట్‌మోషన్స్ అన్నింటిని ఉపసంహరించుకుని ఈ డిపార్టుమెంట్ చేసేటటువంటి, ఈ ప్రభుత్వం చేసేటటువంటి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, ఈ డిమాండ్ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Chairman : All clarifications are tomorrow. Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, i.e. on 9-3-2007.

(Then the House adjourned at 1.58 p.m. to meet again at 8.30 a.m. on 9-3-2007)